ఆదివారం వార్త ఈ వారం పేజీలు పై విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
4-11-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 273 పేజీలు: 12 వెల: 6.50

**పరిశోధనలే దేశ భవిష్యత్తు: ప్రధాని మోడీ** 9లో

**పాకిస్తాన్ అణ్వాయుధాలను పరీక్షిస్తోంది!: ట్రంప్**

# 20 వేల కోట్ల పెట్టుబడులు


సోమవారం లండన్‌లో హిందుజా కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంటున్న దృశ్యం

## ముందుకొచ్చిన హిందుజా గ్రూప్

### సిఎం చంద్రబాబు సమక్షంలో ఎపి ప్రభుత్వంతో ఎంవోయు

### విశాఖలో పవర్ ప్లాంట్ సామర్థ్యం మరో 1600 మెగావాట్ల ఉత్పత్తికి పెంపు

### రాయలసీమలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి యూనిట్ల ఏర్పాట్లు


### కృష్ణాజిల్లా మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ప్లాంట్ ఏర్పాటు

**విజయవాడ, నవంబరు 3, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో వివిధ రంగాల్లో పెట్టుబడులకు హిందుజా గ్రూప్ పెట్టుబడులకు ముందుకు వచ్చింది. లండన్‌లో వ్యక్తిగత పర్యటన నిమిత్తం వెళ్లిన సిఎం చంద్రబాబు మరో వైపు ఎపికి పెట్టుబడులను ఆకర్షించే దిశలో అక్కడి పారిశ్రామిక వేత్తలతో విస్తృతంగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో ఆయన హిందుజా గ్రూప్ భారత చైర్మన్ అశోక్ హిందుజా, యూరప్‌లోని హిందుజా గ్రూప్ చైర్మన్ ప్రకాశ్ హిందుజా, హిందుజా రెన్యువబుల్స్ ఫౌండర్ శోమ్ హిందుజాలతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. రాష్ట్రంలో బలీయంగా ఉన్న ఉపరితల, రోడ్డు రవాణా, సముద్రయాన వ్యవస్థలను గురించి వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో ఎపిలో అందు బాటులోకి వస్తున్న విమానాశ్రయాలు, ప్రస్తుతం ఉన్న ఎయిర్‌పోర్టులు గురించి తెలిపారు. రహదారి రవాణా వ్యవస్థల గురించి వివరించారు. పోర్టుల అభివృద్ధిని గురించి వివరించారు. రాజధాని అమరావతి నగర నిర్మాణం ఇతరంశాలపై వారికి వివరించారు. ఈ నేపథ్యంలో ఎపిలో >>2

## లండన్ ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో సిఎం భేటీ

### రాష్ట్రంలో రెండు భారీ పరిశ్రమలకు ఈ నెలలో శంకుస్థాపన 2లో

## నెత్తురోడిన రోడ్లు



### బాపట్ల జిల్లా కర్లపాలెం వద్ద కారు, లారీ ఢీ

### నలుగురు దుర్మరణం, ఇద్దరికి గాయాలు

### మృతులంతా ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు బంధువులే

**కర్లపాలెం,నవంబరు 3,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం సత్యవతి పేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు ఇరువురి తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. నరసాపూర్ నుంచి బాపట్ల వైపు వస్తున్న లారీని బాపట్ల నుంచి కర్లపాలెం వస్తున్న కార్ ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మొత్తం నలుగురు వ్యక్తులు చనిపోగా ఇద్దరు తీవ్ర గాయాల పాలయ్యారు. కర్లపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శాసన సభ్యుని కుమార్తె పెళ్ళి సందర్భంగా నిర్వహించిన వేడుకల కార్యక్రమానికి హాజరై తిరిగి వెళుతూ ఉండగా సత్యవతి పేట వద్ద కారు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో కర్లపాలెంకు చెందిన బేతాళం బలరామరాజు(65), ఆయన భార్య బేతాళం లక్ష్మీ(60), బలరామరాజు వీపరాలు గాదిరాజు పుష్పవతి (60). ముదుచారి శ్రీనివాసరాజు (54) అక్కడికక్కడే మృతి చెందారు వీరితో పాటు >>2

### చేవెళ్లవద్ద బస్సును ఢీకొన్న టిప్పర్





**19 మంది మృతి, 20 మందికి పైగా గాయాలు**

**మృతుల్లో శిశువుతో సహా 10 మంది మహిళలు**

**రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం**

**ఎక్స్‌గ్రేషియా ప్రకటన**

*అమ్మా వెళ్లొస్తా... నాన్న వెళ్తున్నా... ఇవే ఆ చిన్నారుల చివరి మాటలు... భేటీ... పాప జాగ్రత్త... ఇవే వాళ్ల ఆఖరి పలుకులు... చివరి చూపులు... అమ్మా చదువుకోవాలి... ఎగ్జామ్స్ దగ్గర పడుతున్నాయి... వెళ్లొస్తానంటూ చెప్పిన ఆ కూతుళ్ల మాటలు ఆగిపోయాయి. ప్రేమానురాగాలతో భర్తను చూస్తాననే ఆశతో బయలుదేరిన మహిళ... మెట్టినింటికి చేరకుండానే ప్రాణాలు కోల్పోయింది. భార్యను ఆస్పత్రికి తీసుకెళ్తూ దంపతులు కన్నుమూశారు. ఇలా ఎన్నో ఆశలతో బయలుదేరి ప్రయాణికులు గమ్యం చేరకుండానే అనంత లోకాలకు వెళ్లిపోయారు. సోమవారం ఉదయం చేవెళ్ల రహదారిపై ఆర్‌టిసిబస్సు, టిప్పర్ ఢీకొన్న ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మృతులది ఒక్కొక్కరిది ఒక్కో గాథ. అంతా క్షేమం అనుకున్న సమయంలో బస్సు ప్రమాద సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు, కుటుంబీకులు కన్నీరుమున్నీరయ్యారు.*

వివరాలు '8'లో



### జైపూర్‌లో టిప్పర్ బీభత్సం 2లో

**పార్క్ చేసిన వాహనాలపై దూసుకెళ్లిన వైనం**

**14 మంది దుర్మరణం**

**50 మందికి పైగా గాయాలు**



## ఎస్టీ కమీషన్ చైర్మన్‌గా బొజ్జిరెడ్డి

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ (ఎస్‌టి)ఛైర్మన్, మెంబర్లను నియమించింది. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం జిఒఆర్‌టి నెంబరు 155ను విడుదల చేసింది. కమిషన్ ఛైర్మన్‌గా రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన సొల్ల బొజ్జిరెడ్డిని నియమించారు. మెంబర్లుగా గొర్లె సునీత(రంపచోడవరం ఎస్‌టి), కద్రకమల్లేశ్వరరావు (కురుపాం), కాకిలక్ష్మి (రంపచోడవరం), సాయిరాంకిల్లో (అరకువ్యాలీ) పి.వెంకటప్ప (గుంతకల్లు) నియమించారు. వీరందరూ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రెండేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు.

## జోగి బ్రదర్స్‌కు 13 వరకు రిమాండ్

### నెల్లూరు జైలుకు తరలింపు

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో అరెస్ట్ అయిన మాజీ మంత్రి జోగి రమేష్‌కు న్యాయస్థానం ఈ నెల 13 వరకు రిమాండును విధించింది. రమేష్‌తో పాటు ఆయన సోదరుడు జోగి రాముకు కూడా న్యాయమూర్తి రిమాండు విధించారు. జోగి రమేష్,రామును పోలీసులు విజయవాడ జైలుకు తరలించారు. ఆదివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జోగి రమేష్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. తూర్పు ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో జోగి రమేష్‌ను సుమారు 12 గంటల పాటు సిట్ అధికారులు విచారిం >>2



## అనిల్ అంబానీకి ఇడి షాక్

### ఇల్లుతోపాటు రూ. 3,084 కోట్ల ఆస్తులు జప్తు

### మనీ లాండరింగ్ కేసులో చర్య

**న్యూఢిల్లీ, నవంబరు 3:** ప్రముఖ పారిశ్రామిక వేత్త అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) గట్టిషాక్ ఇచ్చింది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్), రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌సిఎఫ్‌ఎల్) సంస్థల్లో ప్రజాధనాన్ని పక్కదారి పట్టించారన్న ఆరోపణలతో ముడి >>2

## విశాఖ సమ్మిట్‌పై గంపెడాశలు

**● రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలకు అవకాశాలు ● 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు వస్తున్నారు ● డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్ వల్లే భారీ పరిశ్రమల రాక ● విద్వేషాలు రెచ్చగొడుతున్న వైసిపి... అన్నీ ప్రజల ముందు ఉంచుతున్నాం ● సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ సన్నాహక చర్యలపై మంత్రి లోకేష్**



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేష్

**అమరావతి, నవంబరు 3 ప్రభాతవార్త:** విశాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతోన్నాం. ఈ సదస్సులో పెద్దఎత్తున పెట్టుబడి చర్చలు జరుగుతాయి. పారిశ్రామికవేత్తలతో పాటు పాలసీ మేకర్లు హాజరై రాబోయే పదేళ్లలో పారిశ్రామిక రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయి, అందులో భారత్, ఆంధ్రప్రదేశ్ పాత్ర ఏమిటి అనే అంశాలపై విస్తృతమైన చర్చలు జరుగుతాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ -2025 సన్నాహక ఏర్పాట్లపై మంత్రి లోకేష్ ఉన్నతస్థాయి సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎక్సైజ్, గనుల శాఖల మంత్రి కొల్లు రవీంద్ర, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ... పార్టనర్ షిప్ సమ్మిట్‌కు నిర్మలా సీతారామన్, పీయుష్ గోయల్, అశ్వనీ వైష్ణవ్ లాంటి కేంద్ర మంత్రులు హాజరు కానున్నారు. ఇప్పటివరకు 45దేశాల నుంచి 300 మంది వివిధ రంగాల ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు వస్తున్నట్లు మాకు సమాచారంఉంది. సమ్మిట్‌లో 12 మల్టీ లాటరల్ ఆర్గనైజేషన్స్, 72 మంది ఇంటర్నేషనల్ స్పీకర్స్ పాల్గొంటారు. 48 స్పీకింగ్ సెషన్స్‌లో సెక్టార్లవారీగా వివిధ అంశాలపై విస్తృతంగా చర్చలు జరుపుతాం. ఈసారి పార్టనర్ షిప్ సమ్మిట్‌లో 410 ఎంవోయూలపై సంతకం చేయబోతున్నాం. వీటిద్వారా రూ.9.8లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5లక్షల ఉద్యోగావకాశాలు రాబోతున్నాయి.

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాల వల్లే పరిశ్రమల రాక**

ఆంధ్రప్రదేశ్‌లో అవలంభిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్లే కంపెనీలు తమ పెట్టుబడులకు ఏపీని ఎంచుకుంటున్నాయి. పక్క రాష్ట్రాలు కూడా పోటీపడి ఇన్సెంటివ్స్ ఇస్తున్నా ఏపీ వైపు మొగ్గుచూపడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలే కారణం. టిసిఎస్, ప్రీమియర్ ఎనర్జీ, రెన్యూపవర్ వంటి భారీ కంపెనీలు అందువల్లే క్యూ కట్టాయి. ఏపీలో అద్భుతమైన సీ కోస్ట్ లైన్ ఉంది. గ్రాండ్ కానియన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన గండికోట ఉంది. సమర్థవంతమైన టాలెంట్ పూల్, పోర్టు లాజిస్టిక్ లింకేజి ఉంది. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తున్నాం. పర్యాటక రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి.

**అభివృద్ధి వికేంద్రీకరణే మా లక్ష్యం**

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వ లక్ష్యం అభివృద్ధి వికేంద్రీకరణ. క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై దృష్టిసారించాం. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే మా ధ్యేయం. అందుకు అనుగుణంగానే >>2


సోమవారం తాడేపల్లిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

## ధాన్యం కొనుగోలు షురూ!

### తాడేపల్లిగూడెంలో ప్రారంభం

### 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

### కౌలు రైతులకు నూరు శాతం సబ్సిడీపై 50వేల తార్పాలిన్లు ఉచితంగా అందజేస్తాం

### అభివృద్ధి, సంక్షేమం రెండు జరగాల్సిందే: మంత్రి నాదెండ్ల

**తాడేపల్లిగూడెం, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 51లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాందేడ్ల మనోహర్ వెల్లడించారు. సోమవారం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలనులో రాష్ట్రంలోనే మొట్ట మొదటి ఖరీఫ్‌ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతులను నూటికి నూరు శాతం ఆదుకుంటామని ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. కౌలు రైతులకు నూరు శాతం సబ్సిడీపై 50 వేల తార్పాలిన్లను ఉచితంగా అందచేయనున్నట్లు తెలిపారు.

ఇప్పటికే అవసరమైన గన్ని బ్యాగులను సిద్ధం చేయడం జరిగిందని, ఎక్కడ గన్ని బ్యాగులు కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించేందుకు 34 వేల వాహనాలను ఏర్పాటు >>2

## ఏనుగుల బెడద నివారణకు ఎఐ ఆధారిత వ్యవస్థ

### చిత్తూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు

### పంటల నష్టం నివారించడం లో కీలక పాత్ర

### డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వెల్లడి


చిత్తూరు జిల్లాలో సౌర శక్తి సాయంతోఏర్పాటుచేసిన ఎఐ ఆధారిత వ్యవస్థ

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** సౌరశక్తి సాయంతో పనిచేస్తూ ఏనుగుల సంచారాన్ని గుర్తించడంతోపాటు ఏనుగులని స్వల్పంగా భయపెట్టి సహజ సిద్ధమైన నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. పంటలను ధ్వంసచేస్తున్న ఏనుగుల తాకిడిని తట్టుకునేందుకు చిత్తూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ ఎఐ ఆధారితమై ఉంటుందని వివరించారు. ఇప్పటికే అడవి ఏనుగుల సమస్య పరిష్కారానికి కర్ణాటక ప్రభుత్వ సహకారంతో నాలుగు కుంకీ ఏనుగులను ఎపికి తీసుకువచ్చామని గుర్తుచేశారు. ఇప్పటికే పలు సందర్భాల్లో గ్రామాల్లోకి చొరబడిన అడవి ఏనుగులను కుంకీలు విజయవంతంగా, సురక్షితంగా అడవిలోకి మళ్లించాయని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్. ఏనుగుల బెడద నుంచి సరిహద్దు గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించే చర్యలను మరింత ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమంలో భాగంగా అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), మిషన్ లెర్నింగ్ విధానంతో పని చేసే సరికొత్త వ్యవస్థను ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈవ్యవస్థ ఏనుగుల సంచా >>2



## 20న తిరుమలకు రాష్ట్రపతి ముర్ము

**తిరుమల, నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి దర్శనార్థం ఈనెల 20న విచ్చేస్తున్నారు. రెండురోజుల పర్యటనలో భాగంగా ఆమె తోలుత 20వతేదీ సాయంత్రం తిరుచానూరు పద్మావతిఅమ్మవారిని దర్శించుకుంటారు. 21న ఉదయం తిరుమలేశుని సేవలో పాల్గొంటారు. రాష్ట్రపతి పర్యటనతో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపడుతోంది.



సోమవారం లండన్ ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో సిఎం చంద్రబాబు భేటీ దృశ్యం

# లండన్ ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో సిఎం భేటీ

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:**పెట్టుబడులకు ఏపీ అత్యంత అనుకూల ప్రాంతమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.విస్తారమైన కోస్తా తీరం,వివిధ వాణిజ్య అంశాల్లో ప్రభుత్వ పరమైన సహకారం అందిస్తామని తెలిపారు.రాష్ట్రంలో ఏఐ, క్వాంటం కంప్యూటర్ రంగంతో పాటు,పర్యాటక రంగాల్లోను, విద్యుత్తు రంగంలోను అభివృద్ధికి ప్రణాళికయుతంగా ముందుకు వెళ్తుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు లండన్ పర్యటనలో పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతున్నారు.

ఈ పర్యటనలో భాగంగా, ఆయన లండన్‌లోని అతిపెద్ద విద్యుత్ సరఫరా సంస్థ అయిన ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో భేటీఅయ్యారు. రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధనరంగంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జ్‌గెరాల్డ్ తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ఈ సంస్థను సీఎం ఆహ్వానించారు. ముఖ్యంగా అమరావతి, విశాఖపట్నం వంటి నగరాల్లో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా, నియంత్రణ రంగంలో కలిసి పనిచేసేందుకు అపార అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు.

క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులకు అనువైన వాతావరణం ఉందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునరుత్పాదక ఇంధనానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి వారికి తెలిపారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు, లక్ష్యాలను ఆయన వారికి వివరించారు. రాష్ట్రానికి వచ్చి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, పెట్టుబడులు పెట్టాలని చంద్రబాబు ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులను కోరారు.

లండన్ లోని వివిధ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరుస సమావేశాలు..

లండన్ లోని వివిధ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో ఆయన ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ రోల్స్ రాయస్ గ్రూప్ ప్రతినిధులతో సమావేశమైయ్యారు.

రోల్స్ రాయస్ సంస్థ సీటీఓ నిక్కి గ్రేడి స్మిత్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఏరో ఇంజిన్స్, డీజిల్ ప్రొపెల్షన్ సిస్టమ్స్ తయారీలో అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ బ్రాండ్ గా రోల్స్ రాయస్‌కు ఏపీలో ఉన్న అవకాశాలను, వనరుల గురించి రోల్స్ రాయస్ ప్రతినిధులకు సీఎం వివరించారు. ఓర్వకల్లులో మిలటరీ ఎయిర్ స్ట్రిప్, విమానాల మెయింటెనెన్స్ రిపెయిర్స్ ఓవర్ హాలింగ్ (ఎంఆర్ఓ) యూనిట్ ఏర్పాటుకు అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎపిలో ఏరోస్పేస్ కాంపోనెంట్స్ ఉత్పత్తికి మెరుగైన అవకాశాలు ఉన్నాయని రోల్స్ రాయిస్ సీటీఓ గ్రేడీ స్మిత్ కు సీఎం చంద్రబాబు తెలిపారు. విశాఖ, తిరుపతిలలో జిసిసి ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు భోగాపురం విమానాశ్రయం సమీపంలోనూ ఏవియేషన్ ఎకోసిస్టం, ఎమ్మార్వో ఫెసిలిటీ ఏర్పాటుకు అవకాశముందని సిఎం చంద్రబాబు వెల్లడించారు.. ఎస్ఆర్ఎఎం ,ఎంఆర్ఎఎం, గ్రూప్ చైర్మన్ శైలేష్ హిరనందానీతోను ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు.

# 13 వరకు రిమాండ్

>> చారు. ఆయనతో పాటు ఆయన సోదరుడు రాముని వేర్వేరుగా కలిపి ప్రశ్నించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జనార్ధనరావుతో సంబంధాలపై ఆరా తీశారు. వైద్య పరీక్షల అనంతరం ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసులు ఆయన్ను న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు. అర్థరాత్రి దాటిన తర్వాత వాదనలు ప్రారంభమయ్యాయి. న్యాయమూర్తి సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు రిమాండు విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ క్రమంలో కల్తీ మద్యం కేసు లో అరెస్ట్ అయిన మాజీ మంత్రి జోగి రమేశ్, ఆయన బ్రదర్ రామును నెల్లూరు సెంట్రల్ జైలుకు పోలీసులు ఇవాళ (సోమవారం) తరలించారు. ఈ రోజు తెల్లవారుజామున న్యాయాధికారి రిమాండ్ విధించిన అనంతరం జోగి రమేష్ ఆయన సోదరుడు రాముని విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. అయితే, కోర్టు ఆదేశాల మేరకు జోగి సోదరులని ఈ రోజు మధ్యాహ్నం నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ప్రత్యేక ఎస్కార్ట్‌తో జోగి బ్రదర్స్‌ను నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు పోలీసులు.


# 20 వేల కోట్ల పెట్టుబడులు

>> ఉన్న పెట్టుబడుల అవకాశాలను వారికి ముఖ్యమంత్రి వివరించిన అనంతరం హిందూజా గ్రూప్‌తో ఎపి ప్రభుత్వ ఒప్పందం చేసుకుంది. హిందుజా గ్రూప్ పెట్టుబడులు కీలకం అవుతాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎపిలో పారిశ్రామిక ప్రగతి కోసం అత్యుత్తమ వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. హిందుజా గ్రూప్ ప్రతిపాదనలు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా ప్రత్యేకంగా ఫాస్ట్‌ట్రాక్ విండో ఏర్పాటు ద్వారా ట్రాక్ చేస్తామని హిందుజా ప్రతినిధులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. దశలవారీగా ఏపీలో రూ.20 వేల కోట్ల పెట్టుబడి పెట్టాలని హిందూజా గ్రూప్ నిర్ణయం తీసుకుంది. విశాఖలో ఉన్న హిందుజా పవర్ ప్లాంట్ సామర్థ్యాన్ని మరో 1,600 మెగావాట్ల ఉత్పత్తి పెంచేందుకు ఒప్పందం, రాయలసీమలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి యూనిట్ లను ఏర్పాటు చేసే అంశంపై ఒప్పందం చేసుకుంది. కృష్ణా జిల్లా మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ప్లాంట్ ఏర్పాటుకు అంగీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్వర్క్ ఏర్పాటు అంశంపై కుదిరిన అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఎపిలో గ్రీన్ ట్రాన్స్ పోర్ట్ ఎకో సిస్టంను అభివృద్ధి చేసేలా సహకరించనున్నట్లు హిందూజా గ్రూప్ వెల్లడించింది. హిందుజా గ్రూప్ ప్రాతినిధ్యాన్ని విశాఖలో జరిగే అంతర్జాతీయ సదస్సుకు సిఎం చంద్రబాబు ఆహ్వానించారు.

## రాష్ట్రంలో రెండు భారీ పరిశ్రమలకు
# ఈ నెలలో శంకుస్థాపన

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెండు భారీ పరిశ్రమలకు ఈ నెలలో భూమిపూజ నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. సీఎంవో వర్గాల సమాచారాన్ని అనుసరించి రెండు దశల్లో కలిపి రూ.1,37,400 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు.అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ ఉక్కు కర్మాగారం, శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో రక్షణ రంగానికి చెందిన కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్‌ల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. రెండు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల నిర్మాణ పనులు ఒకే నెలలో ప్రారంభించడం ద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఈ కార్యక్రమాలకు ఆయా శాఖల కేంద్ర మంత్రులు రానున్నారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో భారత్ ఫోర్జ్ అనుబంధ సంస్థ కేఎస్ఎస్ఎల్‌కు ఈ నెల 6న శంకుస్థాపన చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరుకానున్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. బ్రిటన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 5న రాష్ట్రానికి తిరిగి రానున్నారు. అందుకు అనుగుణంగా కార్యక్రమాన్ని రూపొందించారు. సైన్యానికి అవసరమైన రక్షణ పరికరాలను తయారు చేసే డిఫెన్స్ ఎనర్జిటిక్స్ యూనిట్‌ను సంస్థ ఏర్పాటు చేయనుంది. ఇక్కడ ఆయుధాల్లో మందుగుండు సామగ్రిని నింపడం, తుపాకీ తూటాలను కేఎస్ఎస్ఎల్ తయారు చేస్తుంది. దీనికి 1,000 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. మొదటి దశలో రూ. 1,000 కోట్లు, రెండో దశలో రూ. 1,400 కోట్లు పెట్టుబడిగా పెట్టనుంది. రక్షణ రంగానికి అవసరమైన ఆయుధ సామగ్రి తయారీ, పరీక్షి ంచే యూనిట్‌నూ ఏర్పాటు చేయనుంది. ఇందుకు మరో 500 ఎకరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిత్తల్ నిప్పాన్ స్టీల్ (ఏఎంఎన్ఎస్) రూ. 1.35 లక్షల కోట్ల పెట్టుబడితో భారీ ఉక్కు కర్మాగారానికి ఈ నెల 14న శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయెల్ హాజరవుతారని అధికారులు తెలిపారు. ఈ నెల 14, 15న విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు కేంద్రం తరఫున ఆయన రానున్నారు. ఇదే సమయంలో ఉక్కు కర్మాగారానికి భూమిపూజ కూడా చేస్తారని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు మొదటి దశ 2029 నాటికి పూర్తి కానుంది. ఇక్కడ ఏటా 8.2 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో యూనిట్ అందుబాటులోకి వస్తుంది. రెండో దశను 2033 నాటికి పూర్తి చేయాలన్నది సంస్థ లక్ష్ యం. ఉత్పత్తులను ఎగుమతి చేసేందుకు సొంతంగా పోర్టును సంస్థ నిర్మించనుంది. ఈ ప్రాజెక్టులకు 2,020 ఎకరాలను బుచ్చిరాజుపేట, చందనాడ, డీఎల్ పురం, రాజయ్యపేట, వేంపాడు గ్రామాల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.

# నెత్తురోడిన రోడ్లు



>> కారులో ఉన్న గాదిరాజు వైష్ణవి (11) చీరాల ఐకాన్ హాస్పిటల్‌లో, గాదిరాజు జయంత్ వర్మ, (13) గుంటూరు రమేష్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు. . వీరు ప్రాణాపాయం నుంచి బయటపడి ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన వెంటనే కర్లపాలెం ఎస్సై రవీంద్ర సిఐ శ్రీహరి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరి క్షతగాత్రులను వెంటనే వైద్యశాలకు తరలించారు .అనంతరం నాలుగు మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. రెండు వాహనాలు కూడా అతివేగంగా రావటంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

# సమ్మిట్‌పై గంపెడాశలు

>> అనంతపురం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, ప్రకాశం జిల్లాలో సీబీజీ, నెల్లూరులో డైవర్సిఫైడ్ ఇండస్ట్రీస్, అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్, ఉభయగోదావరి జిల్లాల్లో ఆక్వా, రిఫైనరీ, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైస్, స్టీల్ సిటీ, డేటా సిటీలు ఏర్పాటవుతున్నాయి. ఇందుకు తగ్గట్లుగా ఆయా ప్రాంతాల్లో ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం. గూగుల్ 1 గిగావాట్ డేటా సెంటర్, సిఫీ సంస్థ 500 మెగావాట్ల డాటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చాయి. మా టార్గెట్ రాష్ట్రంలో 6 గిగావాట్ల డాటా సెంటర్లు ఏర్పాటు చేయడం. అందుకు అవసర మైన గ్రీన్ ఎనర్జీ, ఎకో సిస్టమ్ తీసుకురావాల్సి ఉంది. వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ కు ప్రాధాన్యత నిస్తున్నాం. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ డేటా సంస్థలు ఏపీకి వస్తున్నాయి, స్టీల్, అల్యూమినియం, ఏఐ, ఆగ్రిటెక్, డ్రోన్ తదితర అన్నిరంగాల్లో ఏపీని అగ్రగామిగా నిలపాలన్నదే మాధ్యేయం. విశాఖ పట్నంలో నిర్వహించే కార్యక్రమాన్ని మేం త్రీవే పార్టనర్ షిప్‌గా భావిస్తున్నాం. ప్రభుత్వం, ప్రజలు, పారిశ్రామిక సంస్థలు కలిసికట్టుగా ముందుకు సాగితేనే ఆంధ్రప్రదేశ్ అగ్రపథాన పయనిస్తుంది. నిన్న కూడా ముంబయిలో అనేకమంది పారిశ్రామికవేత్తలను కలిశాను. ఇప్పుడు ప్రతిఒక్కరూ ఏపీ వైపు చూస్తున్నారు. అయినా మేం సంతృప్తి చెందడం లేదు. అన్నిరంగాల్లో ఏపీని నెం.1 చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**విద్వేషాలు రెచ్చగొడుతున్న వైసీపీ**

విలేకరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఇప్పటి వరకు 1.8లక్షల ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. త్వరలో నైపుణ్యం పోర్టల్ ప్రారంభించబోతున్నాం. సప్లయ్‌డిమాండ్ ఆధారంగా ఏఐ ద్వారా ఇంటర్వ్యూ విధానాన్ని ప్రవేశపెడుతున్నాం. మంత్రులంతా ఎకో సిస్టమ్ పై దృష్టిపెట్టాం, మా అందరి లక్ష్యం ఒక్కటే...20 లక్షల ఉద్యోగాల సాధన. అందరం ఫీల్డ్ కు వెళ్తున్నాం, నవంబర్‌లో చాలా కంపెనీల ఫౌండేషన్ స్టోన్స్, రిబ్బన్ కటింగ్స్ ఉంటాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే వస్తున్నాయి. ఆర్సెలర్ మిట్టల్ సంస్థ 14నెలల్లో, గూగుల్ 13నెలల్లో, ప్రీమియర్ ఎనర్జీ 45రోజుల్లో రాష్ట్రానికి రప్పించాం. జీసీసీ క్వాలిటీ ఆఫీస్ స్పేసేస్ విశాఖకు వస్తున్నాయి. పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ప్రభుత్వం, పెట్టుబడిదారులు, ప్రజలు కలిసి వస్తేనే అనుకున్నది సాధించగలం. కులం, మతం, ప్రాంతంముసుగులో కొందరు విద్వేషాలు రెచ్చ గొడుతున్నారు. ఎవరేంచేస్తున్నారో మొత్తం ప్రజల ముందు ఉంచుతున్నాం.

**పరిశ్రమలకు అనుగుణంగా కరిక్యులమ్**

పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కరిక్యులమ్ బలోపేతం చేస్తున్నాం. టూవీలర్ మెకానిక్ నుంచి క్వాంటమ్ ఇంజనీర్ వరకు ఏఐ సాంకేతికతతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తాం. ఏఐ బేస్డ్ ప్లాట్ ఫాం ఏర్పాటుచేస్తున్నాం. అన్నీ అందులో ఇంటిగ్రేట్ చేస్తున్నాం. రాబోయే మూడేళ్లలో గూగుల్, 2028నాటికి ఆర్సెలర్ మిట్టల్, 2026 నాటికి ప్రీమియర్ ఎనర్జీ, ఏఎన్ఎస్ఆర్, ఇతర జీసీసీ సంస్థలు కార్యకలాపాలు ప్రారంభిస్తాయి. ప్రభుత్వాలు కొనసాగిన చోట రాష్ట్రాలు అభివృద్ధి చెందాయి. అందుకు తెలంగాణా, ఒడిశా రాష్ట్రాలు ఉదాహరణ. ప్రజలు కూడా ఆలోచించాలి. ఓవర్ నైట్ అద్భుతాలు జరగవు. మాకు అన్ని జిల్లాలు సమానం. విశాఖపట్నం ఎకనమిక్ కారిడార్ ఉత్తరాంధ్ర అంతటినీ కవర్ చేస్తుంది. అనంతపురంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుచేశాం.

**క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపైనే మా దృష్టి**

మేము ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపైన, ముఖ్యంగా క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై దృష్టిపెట్టాం. ప్రతి క్లస్టర్ మాకు ముఖ్యమైనదే. సౌత్ ఆసియా ఫస్ట్ 158 క్యూబిక్ బిట్ కంప్యూటర్ జనవరిలో అమరావతి రాబోతోంది. తొలుత తాత్కాలికంగా విట్ లో ఏర్పాటు చేస్తున్నాం. క్వాంటమ్ కంప్యూటర్ ద్వారా విద్య, వైద్యరంగాల్లో చాలా మార్పులు వస్తాయి. పారిశ్రామిక ప్రగతిపై మాకు క్లియర్ రోడ్ మ్యాప్ ఉంది. విజనరీ లీడర్ చంద్రబాబుగారు 20 ఏళ్ల ముందుగా ఆలోచిస్తారు. గత ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను సమీక్ష చేస్తున్నాం. మంచి నిర్ణయాలను కొనసాగిస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటివి రద్దుచేశాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడాలని మేం అడగడం వల్లే కేంద్రం రూ.13వేల కోట్ల రాయితీలు ఇచ్చింది. అయితే స్టీల్ ప్లాంట్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంది. ఏపీ గవర్నమెంట్ కూడా స్టీల్ ప్లాంట్‌లో షేర్ హోల్డర్ అన్న విషయాన్ని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

# ధాన్యం కొనుగోలు షురూ!

>> చేయడం జరిగిందని తెలిపారు. ఈరోజున 12 వేల సిబ్బందితో 34 వేల ట్రాక్టర్లు లారీలు తో దాదాపు నాలుగు వేల రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. భారతదేశంలోనే మొట్ట మొదటిసారి వాట్సాప్ ద్వారానే మీరు కోరుకొన్న మిల్లుకు, నచ్చిన తేదీల్లో దాన్ని అమ్ముకునేందుకు సాంకేతికతను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని అందరూ సహకరించాలని ఇంత భారీగా జరుగుతున్న ఈ ప్రక్రియలో చిన్న చిన్న ఉంటాయి దయచేసి క్షేత్రస్థాయిలోని అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ధాన్యం అమ్మిన రైతులకు ఏ విధమైన జాప్యం లేకుండానే 24 గంటల్లోనే వారికి డబ్బు జమ కావడం జరుగుతుందని అన్నారు.. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు వెంటనే ధాన్యం జమ చేయడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైంది అన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ విసి అండ్ ఎండి ఢిల్లీ రావు, డైరెక్టర్ ఆర్.గోవిందరావు, చైర్మన్ తోట మెహర్ సీతారామ సుధీర్, శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, సిరి బాలరాజు, సొంగ రోషన్ కుమార్, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జెఎస్పి జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, బిల్డింగ్ అసోసియేషన్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, ఆరుగొలను సర్పంచ్ పి బుచ్చిబాబు, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ ఎండి ఇబ్రహీం, అగ్రికల్చర్ జెడి జెడ్ వెంకటేశ్వరరావు, డీఎస్ఓ సరోజ, డి సి ఓ ఎస్ మురళీకృష్ణ, ఏడిఏ ఆర్ గంగాధర్ రావు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

04-11-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి రా.10.33
రేవతి మ.12.31, స్వాతి కార్తె
వర్జ్యం : ఉ.6.08-7.32
దు.ఉ.8.25- 9.11
2) రా.10.14-10.59
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** శ్రమించి పనులు పూర్తి చేసు కుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వివాదాలు తీరి ప్రశాంతత లభిస్తుంది.

**వృషభం:** ఇతరుల విషయాలలో అతి జోక్యం వల్ల అబాసుపాలవుతారు. ఉద్యోగులకు అను కోకుండా బదిలీలు ఉంటాయి.

**మిథునం:** బంధువుల నుండి వచ్చిన సమాచారం కొంత ఊరట కలిగిస్తుంది. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**కర్కాటకం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు చోటు చేసుకుంటాయి.

**సింహం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ఆభరణాలు కొనుగోలుచేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**కన్య :** వాహనాల విషయంలో కాస్త మెలుకువ అవసరం. కోపతాపాలకు దూరంగా వుండండి. ముఖ్యమైన పనులలో తొందరపాటు వద్దు.

**తుల :** అందివచ్చే అవకాశములను నేర్పుతో మీకు అనుకూలంగా మార్చుకొండి. ఉద్యోగు లకు అనుకోకుండా బదిలీలు ఉంటాయి.

**వృశ్చికం:** వైరి వర్గం వలన ప్రయోజనాలు చేజారిపోవచ్చు. వాహనయోగం కలదు. జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి.

**ధనుస్సు:** సంతాన విద్యాభివృద్ధి బాగుంటుంది. స్థిరాస్థి వృద్ధి చెందుతుంది.నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది.

**మకరం:** జీవితభాగస్వామి నుండి సలహాలు స్వీకరిస్తారు. విందు, వినోదాలు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**కుంభం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందతారు. బంధువుల కలయిక. దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు.

**మీనం:** కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ముందుకు సాగుతారు. కొత్త కార్య క్రమాలకు శ్రీకారం చుడతారు.క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్




ఉత్తరాఖండ్ సిల్వర్‌జూబ్లీ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# జైపూర్‌లో టిప్పర్ బీభత్సం

**జైపూర్, నవంబరు 3:** దేశంలో మరో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రాజస్థాన్ జైపూర్‌లో ఓ టిప్పర్ బీభత్సం సృష్టించింది. హర్మద ప్రాంతంలోనిరద్దీగా ఉండే సికార్ రోడులో వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. లోహమండీ ప్రాంతంలో మధ్యాహ్నం 1 గంట సమయంలో ఈ ఘటన జరిగింది. అతి వేగంతో వచ్చిన టిప్పర్ నియంత్రణ కోల్పోయి ఎదురుగా వస్తున్న పలు వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో ఆ వాహనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. సుమారు14మంది ప్రాణాలు కోల్పోయారు. 50 మందికి గాయాల య్యాయి. అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. లోహమండిపెట్రోలు పంపునుంచి హైవేపైకి వసునతన్న డంపర్‌కు ఒక్కసారిగా బ్రేకులు విఫలం కావడంతో అదుపు తప్పి పార్కింగ్‌చేసి ఉన్న వాహనాలను ఢీకొట్టింది. ఈ వాహనాలను ధ్వంసంచేస్తూ సుమారు 300 మీటర్లవరకూ వాటిని ఈడ్చుకుని వెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. బైకులు, ఆటో రిక్షాలు ఇతర చిన్నవాహనాలన్నింటినీ కూడా చిత్తుచేస్తూ ముందుకు పోయింది. లోపల చిక్కుకున్న వారిని ప్రత్యక్ష సాక్షులు బయటకు తీసుకువచ్చారు. ముగ్గురి పరిస్థితి మరింత విషమంగా ఉందని పోలీసులు తెలిపారు.

# యువతి కిడ్నాప్, గ్యాంగ్ రేప్!

**చెన్నై, నవంబరు 3:** తమిళనాడులోని కోయంబత్తూరులో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ కళాశాల విద్యార్థినిని ముగ్గురు దుండగులు అపహరించి, సామూహిక అత్యాచారానికి పాల్పడిన అమానుష ఘటన ఆదివారం రాత్రి వెలుగులోకి వచ్చింది. నగరంలోని విమానాశ్రయం సమీపంలో ఈ ఘాతుకం జరిగింది. పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. బాధితురాలు తన స్నేహితుడితో కలిసి ఉన్న సమయంలో ముగ్గురు వ్యక్తులు వారిపై దాడి చేశారు. ముందుగా ఆమె స్నేహితుడిని తీవ్రంగా గాయపరిచి, అనంతరం యువతిని బలవంతంగా అపహరించుకుపోయారు. ఈ ఘటనతో షాక్‌కు గురైన బాధితురాలి స్నేహితుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు, ఘటనా స్థలానికి సమీపంలో అపస్మారక స్థితిలో ఉన్న యువతిని గుర్తించారు. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈకేసును అత్యంత తీవ్రంగా పరిగణించిన పోలీసులు, నిందితులను పట్టుకోవడానికి ఏడు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. నిందితులను గుర్తించడానికి పోలీసులకు కీలకమైన ఆధారం లభించినట్లు తెలుస్తోంది. ఈ దారుణానికి పాల్పడటానికి ముందు నిందితులు ఒక బైక్‌ను దొంగిలించినట్లు కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కోణంలో కూడా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం బాధితురాలు ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతోంది. పరారీలో ఉన్న ముగ్గురు నిందితుల కోసం పోలీసులు నగరం మొత్తం జల్లెడ పడుతున్నారు.

# నాపై ఆరోపణలన్నీ రాజకీయ కుట్రలే!
## విమర్శలు కొట్టిపారేసిన ఎఫ్‌బిఐ డైరెక్టర్ క్యాష్ పటేల్

**న్యూయార్కు, నవంబరు 3:** ఎఫ్‌బిఐ డైరెక్టర్ కాష్ పటేల్ తన గర్ల్‌ఫ్రెండ్ ప్రదర్శనకు హాజరయ్యేందుకు ప్రభుత్వ విమానాన్ని ఉపయోగించారంటూ వచ్చిన ఆరోపణలపై స్పందించారు. ఇవి అసహ్యాకరమైన, నిరాధారమైన ఆరోపణలని, రాజకీయంగా తనను లక్ష్యంగా చేసుకున్నారని మండిపడ్డారు. గతనెల 25న పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీలో జరిగిన ఓ రెజ్లింగ్ ఈవెంట్‌లో కంట్రీ సింగర్ అలెక్సిస్ విల్కిన్స్ ప్రదర్శన ఇచ్చారు. ఇందుకోసం ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ ఏకంగా 60 మిలియన్ డాలర్ల విలువైన ప్రభుత్వ జెట్‌లో వెళ్లారని ఎఫ్‌బీఐ మాజీ ఏజెంట్ కైల్ సెరాఫిన్ తన పాడ్‌కాస్ట్‌లో ఆరోపించారు. ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొంటే, ఈయన మాత్రం మన డబ్బుతో గర్ల్‌ఫ్రెండ్‌తో గడిపేందుకు విమానంలో వెళతారా అంటూ సెరాఫిన్ ప్రశ్నించడంతో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ వివాదంపై ఎఫ్‌బీఐ స్పందించి వివరణ ఇచ్చింది. భద్రతా కారణాల దృష్ట్యా డైరెక్టర్ వ్యక్తిగత పర్యటనలకు కూడా బ్యూరో విమానాన్ని ఉపయోగించడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. అయితే, అధికారికేతర ప్రయాణాలకు అయ్యే ఖర్చును కాష్ పటేల్ ముందుగానే ప్రభుత్వానికి చెల్లిస్తారని, ఆయన ప్రయాణాలు నిబంధనలకు అనుగుణంగానే ఉంటాయని అధికారులు తెలిపారు. నన్ను ఎంతైనా విమర్శించండి, కానీ నా వ్యక్తిగత జీవితంపై, నా చుట్టూ ఉన్నవారిపై దాడి చేయడం సిగ్గుచేటు" అని ఆయన పేర్కొన్నారు.

# ఎఐ ఆధారిత వ్యవస్థ

>> రాన్ని గుర్తించడంతోపాటు వాటిని స్వల్పంగా భయపెడతాయని తెలిపారు. ఏనుగులను గుర్తించిన వెంటనే అటవీ శాఖ అధికారులకి హెచ్చరిక సంకేతాలు పంపుతాయని తెలిపారు. తద్వారా అటు మనుషులు, ఇటు వన్యప్రాణులకు రక్షణ వ్యవస్థలా ఉపయోగపడతాయని వివరించారు పవన్ కల్యాణ్. 120 మీటర్ల పరిధి నుంచి 60 మీటర్ల దూరం వరకు సున్నిత ప్రాంతాలను ఈ వ్యవస్థ నిరంతరం పర్యవేక్షి స్తుందని చెప్పుకొచ్చారు. పంటల నష్టాన్ని నివారించడంతోపాటు మనుషులు - ఏనుగుల మధ్య సంఘర్షణను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నొక్కిచెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల దార్శనిక నాయకత్వంలో ఒక స్థిరమైన లక్ష్యసాధన దిశగా ముందుకు వెళ్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఎఐ ఆధారిత వ్యవస్థ, సౌరశక్తి సాయంతో పనిచేస్తూ ఏనుగుల సంచారాన్ని గుర్తించడంతోపాటు ఏనుగులని స్వల్పంగా భయపెట్టి సహజ సిద్ధమైన నిరోధక వ్యవస్థను కలిగి ఉంటుందని వివరించారు. ఇప్పటికే అడవి ఏనుగుల సమస్య పరిష్కారానికి కర్ణాటక ప్రభుత్వ సహకారంతో నాలుగు కుంకీ ఏనుగులను ఎపికి తీసుకువచ్చామని గుర్తుచేశారు. ఏనుగుల బెడద నుంచి సరిహద్దు గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించే చర్యలను మరింత ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమంలో భాగంగా అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్ విధానంతో పని చేసే సరికొత్త వ్యవస్థను ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

# అనిల్ అంబానీకి ఇడి షాక్

>> పడి ఉన్న మనీలాండరింగ్ కేసులో ఆయనకు చెందిన రూ.3,084 కోట్ల విలువైన 40కి పైగా ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు గతనెల31న ఉత్తర్వులు జారీ చేసినట్లు ఇడి అధికారులు తెలిపారు. జప్తు చేసిన ఆస్తుల్లో ముంబైలోని పాలి హిల్‌లో ఉన్న అనిల్ అంబానీ కుటుంబ నివాసం, న్యూఢిల్లీలోని రిలయన్స్ సెంటర్‌తో పాటు పలు నివాస, వాణిజ్య భవనాలు, భూములు ఉన్నాయి. ఈ ఆస్తులు ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, ముంబై, పుణె, థానే, హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లో విస్తరించి ఉన్నాయి. 2017-19 మధ్యకాలంలో యెస్ బ్యాంక్ ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌లో రూ.2,965 కోట్లు, ఆర్‌సిఎఫ్‌ఎల్‌లో రూ.2,045 కోట్లు పెట్టుబడిగా పెట్టింది. అయితే 2019 డిసెంబరు నాటికి ఈ పెట్టుబడులు నిరర్థక ఆస్తులుగా (ఎన్‌పిఎ) మారాయి. ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నుంచి రూ.1,353 కోట్లు, ఆర్‌సిఎఫ్‌ఎల్ నుంచి రూ.1,984 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. సెబీ నిబంధనల ప్రకారం రిలయన్స్ నిప్పాన్ మ్యూచువల్ ఫండ్ నేరుగా అనిల్ అంబానీ గ్రూప్ ఆర్థిక సంస్థల్లో పెట్టుబడులు పెట్టడంపై ఆంక్షలు ఉన్నాయి. ఈ నిబంధనలను అధిగమించేందుకు, మ్యూచువల్ ఫండ్లలోని ప్రజాధనాన్ని పరోక్షంగా యెస్ బ్యాంక్ ద్వారా ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్, ఆర్‌సిఎఫ్‌ఎల్ సంస్థలకు మళ్లించినట్లు ఇడి దర్యాప్తులో తేలింది. ఆ తర్వాత ఈ ఆర్థిక సంస్థలు, అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్‌కు చెందిన ఇతర కంపెనీలకు రుణాలుగా అందించాయి. చాలా సందర్భాల్లో ఎలాంటి తనిఖీలు లేకుండానే రుణాలను స్పీడ్‌ప్రాసెస్ చేశారని ఇడి గుర్తించింది. దరఖాస్తు, మంజూరు, ఒప్పందం అన్నీ ఒకే రోజు జరిగిపోయాయని, కొన్నిసార్లు దరఖాస్తు చేయడానికి ముందే నిధులు విడుదలయ్యాయని దర్యాప్తులో వెల్లడైంది. దీనిని ఉద్దేశపూర్వకమైన, స్థిరమైన నియంత్రణ వైఫల్యాలుగా ఈడీ వివరించింది. ఇడి తన దర్యాప్తును రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్)కు కూడా విస్తరించింది. ఇందులో రూ.13,600 కోట్లకు పైగా వ్యవస్థీకృత రుణ మోసాలు జరిగినట్లు గుర్తించింది. ఈ మొత్తంలో రూ.12,600 కోట్లను అనుబంధ సంస్థలకు మళ్లించగా, మరో రూ.1,800 కోట్లను ఫిక్స్‌డ్ డిపాజిట్లు, మ్యూచువల్ ఫండ్ల ద్వారా గ్రూప్ కంపెనీలకు తరలించారు. ఈ నేరంలో భాగమైన మరిన్ని ఆస్తులను గుర్తించే పని కొనసాగుతోందని, జప్తు చేసిన ఆస్తుల ద్వారా రికవరీ చేసిన మొత్తం చివరికి ప్రజలకే చెందుతుందని దర్యాప్తు సంస్థ స్పష్టం చేసింది.

4-11Pg3exHMNWJQETPK 3_4-11Pg3exHMNWJQETPK.qxd 04/Nov/25 12:07 AM Page 1



# నీలకంఠాపురంలో ఎల్‌వి.ప్రసాద్ నేత్ర సంరక్షణా కేంద్రం

## ఆసుపత్రి ప్రారంభోత్సవానికి రాజకీయ ప్రముఖులు హాజరు

**మడకశిర, నవంబరు 3 ప్రభాతవార్త:** మారుమూల ప్రాంతమైన మడకశిర నియోజకవర్గంలోని నీలకంఠాపురంలో సిడబ్ల్యూసి మెంబర్ నీలకంఠాపురం డాక్టర్ రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎల్‌వి.ప్రసాద్ నేత్ర సంరక్షణా కేంద్రం అతిరథుల మధ్య ఘనంగా ప్రారంభమైంది. సిడబ్ల్యూసి మెంబర్ మాజీ మంత్రి మాజీ పిసిసి అధ్యక్షుడు డాక్టర్ రఘువీరారెడ్డి ఒక్క ఆలోచనతో కంటి చూపుతో సతమతమవుతున్న ఐదు లక్షల మందికి ఆశ్రయం కల్పించేందుకు ఎల్‌వి.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఆసుపత్రి సహకారాన్ని కోరి పట్టుదలతో వారి కటుంబ సభ్యుల సహకారంతో ఎల్‌వి.ప్రసాద్ వైద్య విజ్ఞాన సంస్థ నీలకంఠాపురం డాక్టర్ శాంత మరియు డాక్టర్ జయరాంల నేత్ర వైద్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఛైర్మన్ జి.ఎన్ రావ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎల్‌వి.ప్రసాద్ ఆధ్వర్యంలో 24 ఆసుపత్రులను ప్రారంభించి వైద్య సేవలు అందిస్తూ 25వ కంటి ఆసుపత్రిని నీలకంఠాపురంలో నేడు ప్రారంభించామని అన్నారు. మాజీ ఎంపి కేవిపి. రామచంద్ర రావ్ మాట్లాడుతూ రఘువీరారెడ్డి గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను ప్రక్కన పెట్టి దేవాలయాల నిర్మాణాలలో ఉండిపోయారని అన్నారు. ఇప్పుడు ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఏర్పాటు విషయంలో రఘువీరారెడ్డి కృషి పట్టుదల



నీలకంఠాపురంలో ఎల్‌విప్రసాద్ నేత్ర సంరక్షణాకేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కార్యదీక్షతో వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఈ కంటి ఆసుపత్రి ఏర్పాటు చేశారని ఇది ప్రపంచ ఖ్యాతి గాంచిన ఆసుపత్రి అని అన్నారు. రఘువీరారెడ్డి మాట్లాడుతూ నీలకంఠాపురంలో ఓ దేవాలయం వెలసిందని, మనము ఏదేవాలయానికైనా వెళ్ళితే కళ్లు మూసుకొని దేవున్ని ప్రార్థిస్తాము దేవాలయంలో కళ్లు మూసుకొంటాము కానీ ఈ దేవాలయం మూసుకొన్న కళ్లను తెరిపించే దేవాలయం ఇది అన్నారు. దేవాలయం నిర్మాణ సంమయంలో దేవాలయం ఒక్కటే కాదు వైద్యం మరియు విద్య కూడా అవసరమని కుటుంబ సభ్యులు తెలియజేయడంతో అప్పటితో ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో మొదలు చేసి ఈవిషయాన్ని కేవిపి.రామచంద్రరావుకు తెలియజేసి అతని ద్వారా ఎల్‌వి.ప్రసాద్ వారి సహకారంతో అత్యాధునిక వైద్య పరికరాలతో ప్రపంచ స్థాయి సమగ్ర కంటి ఆరోగ్య వైద్య సేవల కోసం నీలకంఠాపురంలో నేడు ప్రారంభించామని అన్నారు. మాజీ ఎంపి అనంతవెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపి తలారి రంగయ్య, మాజీ ఎంపి. మాజీ ఎంపి అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ పిసిసి గిడుగు రుద్రరాజు, సిడబ్ల్యూసి మెంబర్ కొప్పులరాజు, మాజీ కేంద్ర మంత్రి జేడి.శీలం, మాజీ ఎమ్మెల్యేలు నరసేగౌడు, వైటి.ప్రభాకర్‌రెడ్డి, కె.సుధాకర్, డాక్టర్ జి.తిప్పేస్వామి, కె.ఈరణ్ణలు మాట్లాడుతూ నీలకంఠాపురం లో ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ప్రజలందరికి ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు. ఇది పేద ప్రజల పాలిట ఒక గొప్ప వరంగా అభివర్ణించారు. రఘువీరారెడ్డి ఎంతో ముందు చూపుతో కంటి ఆసుపత్రి నిర్మాణం చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌విపిఈఐ ఛైర్మన్ జిఎన్.రావు, వైస్ ఛైర్మన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, డాక్టర్ తార ప్రసాద్‌దాస్. డాక్టర్ రోహిత్‌ఖన్నా, హోట్టేబెట్ట శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు గోవిందరాజు, పావగడ జపానంద స్వామి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దమయంతి, తుంకూర్ రాజన్న, మహేష్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గౌతమ్, దాదాగాంధీ, అనంతపురం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, హిందూపురం కాంగ్రెస్ నాయకుడు కేటీ శ్రీధర్, మాజీమంత్రి రఘువీరారెడ్డి సతీమణి సునీత రఘువీర్, కుమార్తె అమృత రఘువీర్, ఇతర కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మారికవలసలోని ట్రైబల్ హాస్టల్ శిక్షణా కేంద్రాన్ని పునః ప్రారంభించండి: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** వెనుకబడిన గిరిజన ప్రాంతాల విద్యార్థుల ఉన్నత విద్యావకాశాల అభివృద్ధి కోసం మారికవలసలోని ట్రైబల్ హాస్టల్ శిక్షణా కేంద్రాన్ని పున:ప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించేందుకు నిధులు కేటాయించాలన్నారు. ఈమేరకు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబనాయుడికి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ ఆధ్వర్యంలో 2017లో స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ పేరుతో విశాఖ ఏజెన్సీలో ఉన్న ఐదు రెసిడెన్షియల్ జూనియల్ కాలేజీలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఉత్తమంగా రాణించిన వారిని ఎంపిక చేసి ఉత్తమ శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. దీనికి ప్రత్యేకంగా ఉమ్మడి విశాఖపట్నం మధురవాడ ప్రాంతంలోని మారికవలస రెసిడెన్షియల్ కాలేజీలో శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం సుమారు 80 నుండి 100 మంది విద్యార్థులకు ప్రత్యేక సిబ్బంది ద్వారా శిక్షణ ఇస్తున్నారని వివరించారు. 2017 నుండి ఇప్పటి వరకూ 356 మంది విద్యార్థులు శిక్షణ పొందారని, వీరంతా ఐఐటి, ఎన్ఐటి, నీట్, లాసెట్ వంటి ఉన్నత స్థాయి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి వాటిల్లో ప్రవేశాలు పొందారని పేర్కొన్నారు.

# జీరో యాక్సిడెంట్‌జోన్‌గా రాష్ట్రం

## కఠిన చర్యలతోనే ప్రమాదాల నివారణ

## తిరుపతిలో రాష్ట్ర మంత్రి మండిపల్లి



**తిరుపతి రవాణ,నవంబరు 3ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌ను జీరో యాక్సిడెంట్ జోన్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్రరవాణాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. నిబంధనలు పాటించని, సామర్థ్యం లేని బస్సులను సీజ్ చేస్తున్నామని, ప్రతి విషయంలో చొరవచూపి కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మానవతప్పిదాలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. స్లీపర్ బస్సులు, దూరప్రాంతాలకు ప్రయాణించే బస్సులకు కొత్త నిబంధనలు,అలారం సిస్టమ్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో రోడ్డుప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. తిరుపతి జిల్లాలో అలిపిరి డిపో ప్రాంతంలో నూతనంగా నిర్మించిన ఆర్టీసి డిస్పెన్సరీని రాష్ట్రమంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఆర్టీసి ఎండి ద్వారకతిరుమలరావు, తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాసులు, ఆర్టీసి జోనల్ ఛైర్మన్ కొనకళ్ల సత్యనారాయణతో కలసి సోమవారం డిస్పెన్సరీని ప్రారంభించారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అందుకు డ్రైవర్ల నైనుణ్యం, మెలకువలు అవసరమన్నారు. వైసిపి నేత జోగిరమేశ్ అరెస్ట్ కక్షపూరితం కాదన్నారు. మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి చట్టం తనపనితాను చేసుకుంటూ పోతుందన్నారు. ఆర్టీసి ఉద్యోగుల కోసం తిరుపతిలో 1.92కోట్ల రూపాయలతో అలిపిరి డిపో సమీపంలో 0.12ఎకరాల విస్తీర్ణంలో డిస్పెన్సరీ, విశ్రాంతి గదులు ఏర్పాటుచేశామన్నారు. వృద్ధులు, రోగుల సౌకర్యార్థం మందులదుకాణం, ల్యాబ్, ఓపి ,వైద్యుల గదులుప్రత్యేకంగా లిఫ్ట్ సౌకర్యం కల్పించారన్నారు. తిరుపతి జిల్లాలోని 11 డిపోలు కలిపి ఉమ్మడిచిత్తూరుజిల్లాలోని 6వేల ఆర్టీసి కుటుంబాలు లబ్ధిపొందుతారన్నారు. రోజుకు సుమారు వందమందికి వైద్యసేవలు,30 రకాల వైద్యపరీక్షలు నెలకు 3లక్షల విలువైన ఉచిత మందులు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి జోనల్ ఇడిలు సురేశ్‌రెడ్డి, చంద్రశేఖర్, రవివర్మ, చెంగల్‌రెడ్డి, తిరుపతి జిల్లా రవాణాఅధికారి విశ్వనాథ్,అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మీర్జాగూడ దగ్గర బస్సు ప్రమాదంపై సిఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని మీర్జాగూడ దగ్గర బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రయాణికుల మృతి తనను తీవ్రంగా కలచివేసిందని, మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు సిఎం తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఎం చంద్రబాబు కోరారు. అయితే, చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య 24కి చేరుకుంది. ఈ ప్రమాదంలో 40 మంది గాయపడగా వారిలో సుమారు 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది.

## పవన్ ప్రగాఢసానుభూతి

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలోని చేవెళ్ల వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ఆర్టీసీ బస్సును కంకర లారీ ఢీకొనడంతో 17 మంది మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## కలిచివేసిందన్న మాజీ సిఎం జగన్

**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణలోని చేవెళ్ళ దగ్గర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు మృత్యువాత పడటంపై మాజీ సిఎంవైఎస్ జగన్ తీవ్రదిగ్రాంతిని వ్యక్తం చేశారు. ఆర్టీసి బస్సును కంకర లారీఢీకొట్టడంతో పలువురుమృతిచెందడం తీవ్రంగా కలిచివేసింది.

## ఇన్‌పుట్ సబ్సిడీ ఎకరాకు రూ.25వేలు చెల్లించాలి: వడ్డే శోభనాద్రీశ్వరరావు



**విజయవాడ,నవంబరు 3,ప్రభాత వార ప్రతినిధి:** మొంథా తుపాన్ రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచిందని, ప్రభుత్వం తక్షణమే రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ఎపి సంయుక్త కిసాన్‌మోర్చా (ఎపికెఎస్ఎం) కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. విజయవాడ లో పాత్రికేయ సమావేశ ప్రాంగణంలో రైతు, కార్మిక సంఘాల రాష్ట్ర నాయకుల సమావేశం జరిగింది. సమావేశా నంతరం ఆయన మాట్లాడుతూ పంటల నష్టాన్ని సక్రమంగా ఎన్యు మరేషన్ చేయించాలని, రైతులను ఆదుకునేందుకు ఇన్‌పుట్ సబ్సిడీ ఆహార పంటలకు ఎకరాకు రూ.25వేలు, వాణిజ్య పంటలకు రూ.50వేలు, ఉద్యానపంటలకు రూ.75వేలు చొప్పున రైతు, కౌలు రైతులకు పంటభీమా వచ్చేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు సుధీర్ మాట్లాడుతూ విశాఖపట్టణం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరించేందుకు కుట్రలుసాగుతున్నాయన్నారు. ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటు వ్యక్తులకు కారుచౌకగా, కేటాయిస్తున్నారని ఆయన విమర్శించారు. ఎపిరైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్‌మాట్లడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలు అమలుపరచడంలో ముందువైపు నిలబడుతుందన్నారు. కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు మాట్లాడుతూ నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని,13 గంటల పనివిధానం జీఓని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కౌలురైతులు, చేతివృత్తిదారుల రుణాలు మాఫీ చేయాలని కోరారు. కిసాన్‌సభ రాష్ట్రనాయకులు డి.హరినాధ్ మాట్లాడుతూ పనికి ఆహార పథకాన్ని 200రోజులకు వర్తింపజేయాలని రో.ఉ వారీ, వేతనంరూ.700లకు పెంచాలన్నారు. పత్తి,,ధాన్యం,శనగ.మొక్కజన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. సీనియర రైతుసంఘంనాయకులు చుండూరు రంగారావు మాట్లాడుతూ ఈనెల26 అన్నిజిల్లాకేంద్రాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, కార్మిక విధానాలను నిరశిస్తూ నిరసన, ప్రధర్శనలు చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందించాలని కోరారు. మీడియాసమావేశంలో నల్లమడరైతుసంఘంరాష్ట్ర నాయకులు డాక్టర్ రాజమోహన్, ఇప్టూ రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణ, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు మరీదు ప్రసాద్‌బాబు, రైతుకూలీ సంఘం రాష్ట్రకార్యదర్శి కెఎన్‌రాజు, పలుసంఘాల నేతలు పాల్గన్నారు.



గౌరవ వేతనాలు చెల్లించాలంటూ పంచాయతీరాజ్ భవన్ ఎదుట ధర్నా చేస్తున్న వైఎస్సార్‌సీపీ

# గౌరవ వేతనాలు చెల్లించాలి

## పంచాయతీరాజ్ భవన్ ఎదుట వైఎస్సార్‌సీపీ పంచాయిత్ రాజ్ విభాగం ధర్నా

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని స్థానిక ప్రజా ప్రతినిధులకు గౌరవ వేతనాలు ఇవ్వద్దని చట్టం ఏమైనా చెప్పిందా? అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుని, మంత్రి లోకేశ్‌లను, రాష్ట్ర ప్రభుత్వాన్ని వైఎస్సార్‌సీపీ పంచాయిత్ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రా రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సోమవారం తాడేపల్లిలోని పంచాయతీ రాజ్ భవన్ ఎదుట వైఎస్సార్‌సీపీ పంచాయిత్ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఎంపీపీలు, జెడ్‌పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పంచాయతీరాజ్ ఉప సంచాలకులు సత్యనారాయణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెన్నపూస రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులంతా వైస్సార్సీపీ పార్టీ ద్వారా ఎన్నికైనందుకేనా ఈ వివక్ష? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఈ డబ్బు మీ అబ్బా సొమ్మా?.. పవన్ కళ్యాణ్ మీ తాత సొమ్మా? ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ప్రతి నెల 3వ తేదీ జీతాలు తీసుకుంటున్నా కదా?. మీలాగానే ప్రజల్చే ఎన్నుకోబడిన జడ్పీ చైర్మన్లు, జడ్పీటీసీలు, ఎంపీపీ, ఎంపీటీసీలు వారు ప్రజాప్రతినిధులు కాదా?. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై దాడులపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ వైఖరి ఏమిటో తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తన ఎన్నికలు హామిలో స్థానిక ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనాలు పెంచుతామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిందని, వచ్చిన నాటి నుంచి నేటికీ కూడా ఒక్క నెల గౌరవవేతనం కూడా ఇవ్వలేదు. జడ్పీ చైర్మన్ లకు ఎం.పి.పి లకు, ఎం.పీ.టీ.సీ లకు వేతనాలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముళ్లపూడి గాంధీ, కృష్ణా, గుంటూరు జిల్లాల పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు దాసరి రాజు, వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు ఫిరోజ్, సహాయ కార్యదర్శి ఆదాం, సంఘం నాయకులు శ్రీనివాసరావు, రమేష్, సాంబశివరావు, ఆర్ కల్యాణి, జోజీ, శివప్రసాద్, బండారు ఆంజనేయులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం అనే పదానికే అర్థం మారిపోయింది

## వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం అనే పదానికే అర్థం మారిపోయిందని వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ప్రభుత్వమే వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతోందన్నారు. ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి కానీ, కూటమి ప్రభుత్వం మాత్రం వ్యవస్థలను గాలికి వదిలేసి ప్రత్యర్థులపై కక్ష సాధింపులకు దిగుతోందని ఆరోపించారు. మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టతో వీరి వికృత చేష్టలు పరాకాష్ఠకు చేరాయని ఆయన విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైసీపీ నేతలు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు పెరిగిపోయాయని సజ్జల ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో లోకేశ్ రెడ్ బుక్ పాలన నడుస్తోందని, ఆయన నేతృత్వంలో విధ్వంసకర పాలన సాగిస్తున్నారని సజ్జల విమర్శించారు.

## స్పెయిన్‌లో జరిగే స్మార్ట్ సిటీ ఎక్స్‌పో వరల్డ్ కాంగ్రెస్‌కు సురేష్ కుమార్



**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఈ నెల 4 నుంచి రెండు రోజుల పాటు జరగనున్న 14వ స్మార్ట్ సిటీ ఎక్స్‌పో వరల్డ్ కాంగ్రెస్‌లో రాష్ట్రానికి చెందిన 4 స్మార్ట్ సిటీల అభివృద్ధిలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను ప్రదర్శించనున్నట్లు పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది. ఈ ఎక్స్‌పోలో రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ సురేష్ కుమార్ దేశం తరపున విశిష్ట వక్తగా ప్రసంగించనున్నారని ఆదివారంఒక ప్రకటనలో పేర్కొంది. ఈ కార్యక్రమంలో పట్టణాభివృద్ధికి ఎఐ సాంకేతికత వినియోగంపై చర్చించనున్నట్లు తెలిపింది. గ్రేటర్ విశాఖ,తిరుపతి మున్సిపల్ కమిషనర్లతో కూడిన ముగ్గురు సభ్యుల అధికారిక బృందానికి సురేష్ కుమార్ నేతృత్వం వహిస్తారని వెల్లడించింది.స్మార్, సస్టైనబుల్ సిటీల అభివృద్ధికి దోహదపడే ఈఎక్స్‌పోకు 130 దేశాల నుంచి 850 మందికి పైగా ప్రతినిధులు హాజరుకానున్నట్లు పేర్కొంది.

## ఫేస్‌బుక్‌లో పరిచయంతో రూ.17.99లక్షలు దోపిడీ

**తిరుపతి,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** పేస్‌బుక్‌లో ప్రియ అనే పేరుతో పరిచయం అయిన వ్యక్తి నకిలీ ఉద్యోగ ఆఫర్‌లతో తిరుపతినగరంలోని ఓ వ్యక్తిని సైబర్‌మోసగాళ్ళుభారీ మోసం చేశారు. ఏకంగా 17.99లక్షలు రూపాయలు దోచుకున్నారు. ఈ సంఘటనపై బాధితుడు శ్రవణ్(47)సోమవారం అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగుచూసింది. కొన్ని సామాజిక మాధ్యమాల్లో ఎస్కార్ట్‌సర్వీస్, ప్లేబాయ్‌జాబ్ పేరుతో నకిలీ ఉద్యోగ ఆఫర్‌లతో శ్రవణ్‌ను నమ్మించాడు. దీంతో మొదట రిజిస్ట్రేషన్‌ఫీజు, సెక్యూరిటీ డిపాజిట్, రూమ్‌ఛార్జీలు,జిఎస్‌టి, ఎస్‌జిఎస్‌టి వంటివి చెబుతూ పలుసార్లు డబ్బులు తీసుకున్నారు. ఆ తరువాత ఫిర్యాదిదారుని ఫోటోలు, సంతకం తీసుకుని వాటిని ఎడిట్‌చేసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్‌చేసి బ్లాక్‌మెయిల్ చేయడంప్రారంభించారు. మోసగాళ్లబారిన 17,99,426 రూపాయలు వివిధ బ్యాంకు అకౌంటర్లు, యుపిఐ ఐడిలకు పంపారు. డబ్బులు తిరిగి అడిగినపుడు పంపుతాము అంటూ ఏమీ చెల్లించలేదు. దీంతో మోసగాళ్లబారిన పడిన అతను అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రజలు ఏ విధమైన డబ్బులు ఆన్‌లైన్‌ద్వారా తెలియని వ్యక్తులకు పంపవద్దని సిఐ రామకిశోర్ సూచించారు.

## పూర్తి ఆధారాలతోనే జోగి రమేశ్ అరెస్టు



**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** కల్తీ మద్యం కేసులో వైసీపీ నేత జోగి రమేశ్‌ను పూర్తి ఆధారాలతోనే పోలీసులు అరెస్టు చేశారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో భాగంగానే జోగి రమేశ్ నకిలీ మద్యం తయారు చేయించారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కేసులో అన్ని ఆధారాలూ సేకరించిన తర్వాతే చట్టపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు.సోమవారం మంత్రి కొల్లు రవీంద్ర సోమవారం మీడియాతో మాట్లాడుతూ... జోగి రమేశ్‌కు, మరో నిందితుడైన జనార్ధనరావుకు మధ్య ఉన్న సంబంధం అందరికీ తెలిసిందేనని అన్నారు. జనార్ధనరావు నేరుగా జోగి రమేశ్ ఇంటికి వెళ్లినట్లు నిర్ధారించే సీసీటీవీ ఫుటేజ్ కూడా తమ వద్ద ఉందని ఆయన వెల్లడించారు. బీసీల గురించి మాట్లాడే నైతిక అర్హత జోగి రమేశ్‌కు ఏమాత్రం లేదని విమర్శించారు. ఈ కేసు దర్యాప్తు విషయంలో ఎవరూ జోక్యం చేసుకోవద్దని మంత్రి హెచ్చరించారు. ఒకవేళ పోలీసు శాఖలో ఎవరైనా అధికారులు ఉద్దేశపూర్వకంగా జోగి రమేశ్‌కు అనుకూలంగా వ్యవహరించినా, కేసును తప్పుదోవ పట్టించాలని ప్రయత్నించినా వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ విషయాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుందని, దోషులు ఎవరైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు.

# తిరుమల సమాచారం



## రేపు కార్తీక పౌర్ణమిగరుడసేవ

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** కొండలరాయుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం పురస్కరించుకుని 5వతేదీ బుధవారం కార్తీక పౌర్ణమి గరుడసేవ జరగనుంది. ప్రతినెలా పౌర్ణమికి తిరుమలలోఅత్యంత వేడుకగా గరుడసేవ నిర్వహించడం ఆనవాయితీ. బుధవారం సాయంత్రం మలయప్పస్వామిని సర్వాలంకారభూషితుడ్నిచేసి అర్చకులు వాహనమండపం వద్దకు వేంచేపుచేస్తారు. అక్కడ గరుడవాహనంపై అధిరోహింపజేసి ఆలయ మాఢవీధుల్లో రాత్రి 7గంటలకు మలయప్పస్వామిని ఊరేగిస్తారు. బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు అత్యంత విశిష్టత ఉంది. 108 వైష్ణవ దివ్యదేశాల్లో గరుడసేవను వైఖానస ఆగమోక్తంగా నిర్వహింపజేస్తారు.



## శ్రీవారి ఆశీస్సులతో లోకం సుభిక్షం

### వనమామలి జీయర్‌స్వామి

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మానవాళి సుభిక్షంగా ఉండాలని,అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని శ్రీమద్ పరమహంసేథాయంతి మధురకవి వానమామలి జీయర్‌స్వామి ఆకాంక్షించారు. పవిత్రమైన కార్తీక సోమవారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా మహాద్వారం వద్ద స్వాగతం పలికారు. ఆలయంలోపలకు చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు.ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## శ్రీవారి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి

### పలువురు న్యాయమూర్తులు

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. కార్తీకమాసం రెండవ సోమవారం ఉదయంనైవేద్యాల విరామసమయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు కుటుంబసభ్యులతో కలసి వేర్వేరుగా ఉదయం ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి దర్శనంతో మనసు సంతోషం



**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉంటుందని, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ సిఎస్,మాజీ ఇఒ ఎల్‌వి సుబ్రమణ్యం ఆకాంక్షించారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఎల్‌వి సుబ్రమణ్యం దంపతులు ఆలయంలోనికి చేరుకున్నారు. వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకసోమవారం ఉదయం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం మనస్సు ఆనందంగా ఉందని పలువురు ప్రముఖులు తెలిపారు. ఉదయం విఐపి బ్రేక్‌లో బాలీఉడ్‌నటుడు ,దర్శకుడు తుషార్‌కపూర్, సినీ దర్శకుడు ఎం.ఎం రత్నం వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల బాలీఉడ్‌నటుడితో పలువురు పోటోలు దిగారు.

## వెంకన్న దర్శనంలో శ్రీలంక నెట్‌బాల్ క్రీడాకారిణి తర్జని



**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీలంక జాతీయ నెట్‌బాల్ జట్టు మాజీ కెప్టెన్ తర్జని శివలింగం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆమె ప్రపంచంలోనే అత్యంత పొడవైన నెట్‌బాల్ క్రీడాకారిణిగా పేరుంది.సోమవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన ఆమె శ్రీవారిని దర్శించు కున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

## బ్యాటరీ ద్విచక్రవాహనాలు విరాళం



**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో ఓ దాత భక్తుడు బ్యాటరీతో నడిచే మూడు ద్విచక్ర వాహనాలను విరాళంగా అందించారు. అనంతపురం జిల్లా ధర్మవరంకు చెందిన వేణుమోటార్స్ అధినేత డి.వేణుగోపాల్ 1.53 లక్షల రూపాయలు విలువ చేసే ఈ మూడు బ్యాటరీ వాహ నాలను సోమవారం సాయంత్రం టిటిడి ఆలయ ఎఇఒ మోహన్‌రాజు,రవాణా విభాగం ఇన్‌ఛార్జి హరిబాబుకు దాత అందజేశాడు.

వార్త

ఏ కాలంలోనైనా, ఏ జాతికైనా దాని భవిష్యత్తు ఇరవై ఐదేళ్లలోపు వయస్సున్న యువకుల భావాలపైనే ఆధారపడి ఉంటుంది.

-కార్లయిల్

# ఈ చావులను ఆపలేరా?

ఎవరి చావు ఎప్పుడొస్తుందో ఎవరికీ తెలియదు, ఎలా వస్తుందో అసలే తెలియదు. కానీ ఎందుకనో తెలుగు రాష్ట్రాల్లో ఈ మధ్యచావులు కట్టకట్టుకుని వస్తున్నాయి. అదేమిటో కానీ మొన్న రాయలసీమలో, నిన్న ఉత్తరాంధ్రలో, ఇవాళ్ల ఉదయం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడలో ఓటిప్పర్ ఢీకొని ఆర్టీసీ బస్సులోని 24 మంది మృతులైనారు. తెల్లవారు జామున 4.45కి తాండూరులో బయలుదేరిన పల్లెవెలుగు బస్సులో ప్రమాదం జరిగే సమయానికి 70 మంది ప్రయాణికులున్నారు. 50 టన్నుల కంకరతో వస్తున్న టిప్పర్ బస్సును ఢీకొనగా కుడిచేతి వైపు భాగాన్ని బలంగా ఢీకొని అటువైపు కూర్చున్న 21 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు చనిపోయారు. మరికొంత మంది పరిస్థితి విషమంగా ఉంది. ప్రయాణం జరిగిన తీరు బాగా విచిత్రంగా ఉంది. బస్‌ను టిప్పర్ ఢీకొని ముందు భాగాలు ధ్వంసం అవడం మామూలే. కానీ టిప్పర్ అతివేగంతో వస్తున్నట్లుంది. అదుపు తప్పి నేరుగా బస్సు కుడివైపు అర్థభాగంలో టిప్పర్ కుడివైపు భాగాన్ని చీల్చేసింది. ఆ సందర్భంలోనే టిప్పర్ బస్సు మీద వాలిపోగా కుడివైపు ప్రయాణికుల మీద కంకర రాళ్లు జారిపడ్డాయి. కంకర కింద చాలా మంది ప్రయాణికులు ఉండిపోయారు. ఇంతటి ఘోరం కనీవినీ ఎరుగని విషాదంగానే పరిగణించాలి. కొన్నాళ్ల క్రితం బోయింగ్ విమాన ప్రమాదంలో లెక్కకు మించి ప్రయాణికులు తనువు చాలించారు. ఆ తరువాత ఎన్నో విమాన ప్రమాదాలు వినవచ్చాయి. చిన్నవైనా, పెద్దవైనా ప్రమాదాలు, వాటి తాలూకు చేదు స్మృతులు చూసి చూసి జనం విసుగెత్తిపోయారు. చావులు లెక్కల నమోదు వారికీ చిరాకు వేసింది. ఆ తర్వాత కుంభకోణం నుంచి భక్తజన సందోహంతో తొక్కిసలాటలు మితిమీరిన వేగం, నిర్లక్ష్యం, నియమనిబంధనలు పాటింకపోవడంతో బస్సులు, వామనాల ప్రమాదం, అవాంఛనీయ సంఘటనలు. వాటి మీద వచ్చే కథనాలతో ఆత్మీయుల ఆక్రోశమేకాదు, మానవతావాదుల్లో అనుకోని అలజడి. ఇవన్నీ మామూలే అని సరిపెట్టుకోలేం. గత యేడాదిలో జరిగిన ప్రమాదాల జాబితా చూస్తే కొల్లేటి చాంతాడంత. నిర్లక్ష్యానికి నిర్లక్ష్యానికి మధ్య, ప్రమాదానికి ప్రమాదానికి మధ్య, విషాదానికి విషాదానికి మధ్య ఎలాంటి గ్యాప్ లేకుండా తరచు ప్రమాదాల బారిన పడి అమాయకులు బలౌవుతున్నారు. ఇండియాలో గతంలో జరిగిన పెద్ద ప్రమాదాలు, భారీ సంఖ్యలో ప్రాణనష్టం వంటి అంశాలు చూస్తే ఏ ప్రమాద ఘటన మరో ప్రమాద ఘటన నకలు కాదు. దేని ప్రత్యేకత దానిదే. ఈ కారణాలను విశ్లేషించుకుని అలాంటి మరో ప్రమాదం జరగకుండా చూడడం ప్రభుత్వాల బాధ్యత. ప్రమాదం జరిగిన వెంటనే బాధ్యతగల అధికార్లు చేస్తున్న ప్రకటనలతో జనంలో ఇంకా అనుమానాలు పెరిగిపోతున్నాయి. కేవలం పరిహారాలు ప్రకటించి సరిపెట్టుకోమంటే ఎవరూ ఊరుకోవడం లేదు. అయినా మళ్లీ మామూలే. ఇండియాలో గతంలో ఇలాంటి ప్రమాదాలు ఎందుకు ఎలా జరిగాయో తెలిసికూడా మరోసారి అలాంటి ప్రమాదం జరగకుండా ప్రభుత్వాలు తీసుకున్న చర్యలేవీ కనపడవు. ఎక్కడ ప్రమాదం జరిగినా ప్రమాద దృశ్యాలు మనసును కలిచివేస్తాయి. ప్రమాద సమయంలో టిప్పర్ డ్రైవర్ తాగిఉన్నాడని, మితిమీరిన వేగంతో బండి నడుపుతున్నాడని, ప్రమాదాన్ని గమనించినా టిప్పర్‌ను కంట్రోలు చేసుకోలేక బస్సును ఢీకొన్నాడని సమాచారం. అతను, బస్ డ్రైవర్ మరో 4 పురుష ప్రయాణికులు, 12 మంది మహిళా ప్రయాణికులు, ఒక పసిపాప చనిపోయిన వారిలోఉన్నారు. వారిని కబళించేందుకు ఓ మృత్యు శకటం అమిత వేగంతో వస్తున్నట్లు వారిలో ఎవరికీ తెలియదు. ప్రమాద ఘటనపై పాలకుల దిగ్భ్రాంతులు, సంతాపాలు, పరిహారాలు, ప్రకటనలు, ఘటనపై విచారణ వంటివన్నీ కంటితుడుపు చర్యలే! మృతుల్లో అధికులు తాండూరు వాసులే. ఓవర్‌లోడ్, ఓవర్ స్పీడ్‌లు ఇక్కడ వారిప్రాణాలు తీసాయి. కేవలం 33 టన్నుల మేరకే లోడ్ పరిమితి ఉండగా 50 నుంచి 60 టన్నుల సరుకు రవాణా చేస్తున్నారు. నిబంధనల ఉల్లంఘన స్పష్టంగా కనబడుతోంది. ఇలా అధిక లోడ్ చేయడం ఇదే మొదటిసారేమీ కాదు. అధికారులు పూర్తిస్థాయిలో చెక్ పెడితే తప్ప వాహనదారుల్ని నియంత్రించడం కష్టం. ప్రమాదం ఎంత తీవ్రత ఉన్నా దానికి కారణం అతివేగం. నిర్లక్ష్యమేనని వేరే చెప్పనవసరం లేదు. డ్రైవర్ల మద్యపాన ప్రభావానికి లోనయ్యాడా, లేదా! అనే విషయాలను పోలీసులు క్రమం తప్పకుండా చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ యేడాది ఇంతవరకు జరిగిన ప్రమాదాల్లో 353మంది మరణించారు. తెలంగాణ ప్రయాణికులు 104 మంది మృతి చెందినవారిలో ఉన్నారు. తాజా ప్రమాదానికి కారణం షాద్‌నగర్ నుంచి బయలుదేరిన టిప్పర్ అధికలోడ్‌తో వెళ్తూ స్టీరింగ్‌ను అదుపు చేయలేకపోవడం, ఎదురొచ్చే వాహనాల తాకిడికి తొందరపాటు నిర్ణయం, తీసుకోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగింది. ఈ బస్సులోనే తాండూరుకు చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు కూడా మృతిచెందారు. ఇటువంటి ఘోర విషాద సంఘటనలో ఒకే కుటుంబం వారు చనిపోవడం మరీ హృదయవిదారకం. రహదారుల్లో తిరిగే వాహనాలు వేగ నియంత్రణ ప్రభుత్వం కర్తవ్యం. చిత్తశుద్ధితో ముందుకు సాగాలి. అదేమిటో కానీ గతుకుల గుంతల రోడ్డుల్లో వెళ్లే వాహనాలకు మరిన్ని అవస్థలు తోడై చివరికి చావు అంచుకు తీసుకెళ్తుంది. అధిక లోడు, అమిత వేగంతో వెళ్లేవాహనాలను ప్రాథమిక దశలోనే కట్టడిచేయడం అవసరం.

యుద్ధానికి ఎవరూ కారణాలను అన్వేషించరు. ఫలితం ఏమిటనే అందరూ ప్రశ్నిస్తారు.



సెనెకా

మీరు తప్ప మీకు శాంతిని ఎవరూ ప్రసాదించలేరు. సిద్ధాంతాలు పాలనలో విజయాన్ని సాధించినప్పుడే మీకు మానసిక శాంతి లభిస్తుంది.



ఎమర్సన్

# ప్రజావాక్కు



## భక్తి ఉత్సాహం కాదు - జాగ్రత్తే జీవం

ఆంధ్రప్రదేశ్‌లోని కాశీబుగ్గ దేవాలయంలో జరిగినరద్దీ ఘటనలో ఎనిమిది మంది మహిళలు, ఒకచిన్నారి మృతి చెందడం ఎంతో విషాదకరమైనసంఘటన. భక్తి భావంతో దేవాలయానికి వచ్చిన వారుప్రాణాలు కోల్పోవడం మనం దరినీ కలచివేస్తోంది. ఇటువంటి ఘటనలు సాధారణంగా సరైన ప్రణాళికల లోపం, భద్రతా చర్యల తక్కువతనం, జనసందోహ నియంత్రణలో విఫలం వంటి కారణాలతో జరుగుతుంటాయి. ప్రభుత్వం, దేవాలయ నిర్వాహకులు ముందుగానే పెద్ద సంఖ్యలో భక్తులు చేరుతారని అంచనా వేసి, తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలి. బారికేడ్లు, ఎమర్జెన్సీ మార్గాలు, తగిన వైద్య సదుపాయాలు, పోలీసులు, వాలంటీర్ల సమన్వయం తప్పనిసరి. అంతేకాదు, భక్తులు కూడా క్రమశిక్షణ పాటిస్తూ, నెమ్మదిగా కదలాలి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## మితిమీరిపోతున్న వాగ్దానాలు

బీహార్ రాష్ట్రఅసెంబ్లీకి జరగనున్న ఎన్నికలలో పలు పార్టీలవాగ్దానాలుమితిమీరిపోతున్నాయి. ముఖ్యంగా ఇండియా కూటమిఅభ్యర్థి మహాగఠ్‌బంధన్‌పార్టీనాయకుడు, ముఖ్యమంత్రి పదవిని ఆశించే తేజస్వియాదవ్ ప్రతీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇస్తామని ప్రజలను మభ్యపెడుతూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు. అదీకాక మరెన్నో సంక్షేమపథకాలనుప్రకటిస్తూపోతున్నారు. దీనికయ్యే ఖర్చు రాష్ట్ర వార్షిక బడ్జెట్‌కు రెట్టింపుపైనే అని ఆర్థిక నిపుణులు లెక్కలు వేసి చెప్పారు. ఈ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారువస్తే ఆప్రభావం రాబోయే తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల మీద బి.జె.పి. ప్రభావం గట్టిగా ఉండవచ్చు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## సెలవులు మంజూరు చేయాలి

రాష్ట్రంలోని వివిధగురుకులలో పేదవిద్యార్థులకు విద్యతో పాటుగా రుచికరమైన వంటల కోసం ప్రభుత్వం ఆహార మేనును పెంచడం చాలా సంతోషకరం. డిప్యూటీ వార్డెన్ ఇచ్చిన సరుకులు పిల్లలసంఖ్యను బట్టివంట మనుషులకు ఇవ్వడం జరుగుతుంది. కానీ వంట సిబ్బంది ఆహార పదార్థాలుసంచులు, బ్యాగ్స్ లలోఇంటికితీసుకొనిపోవడం వలన కొన్నిఇబ్బందులు జరుగుతున్నాయి. డిప్యూటీ వార్డెన్ పర్యవేక్షణలోవంట వర్కర్స్ సెలవులు మంజూరు కావాలి.

- రాపాక రవీందర్, జనగాం

## భాషపై వ్యతిరేకత

తమిళనాడులో ఇతర రాష్ట్ర భాషఅమలుపై వ్యతిరేకత దేశవ్యాప్తంగా చర్చలకు కారణమైంది. ఈ వ్యతిరేకత కేవలం భాషా సమస్యకాదు, ఇది రాష్ట్రపు సాంస్కృతిక, భౌగోళిక, సామాజిక, చరిత్రాత్మక అస్తిత్వానికి సంబంధించినది. తమిళనాడు ప్రజలు తాము పుట్టిన భాష, సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడానికి పదేపదే పోరాటంచేస్తున్నారు. వారిపై హిందీ భాషను బలవంతంగా రుద్దడంపై వారు వ్యతిరేకిస్తున్నారు. భాషా పరిరక్షణకు చట్టాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, కేంద్రప్రభుత్వం ఒక భాషకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రాష్ట్రానికి అమలు పరచాలని ప్రయత్నించడం బాధాకరం. ఇది స్థానిక జీవనశైలిని, భిన్నత్వాన్ని, సామాజిక సమన్వయాన్ని దెబ్బతీస్తుంది. భాషకేవలం సంభాషణపద్ధతికాదు, అది గుర్తింపు. భావప్రవాహం, చరిత్ర, సాంప్రదాయాల ప్రతిబింబం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## అమెరికాను నమ్మకూడదు

ఆసియాన్ తూర్పు దేశాలకూటమి, మొత్తంగా ఆసియాన్ కూటమిలలో భారత్ ప్రముఖపాత్ర పోషించే అవకాశంఉంది. ఎందుకని ఇంతకు ముందు అవలంబించిన తూర్పు దేశాల వైపు చూపు. ఇప్పుడుఅవలంబిస్తున్న నీబర్‌దేశాలను బలంగ తయారు చేసుకోవడం వంటి అంశాలు ఇప్పుడు మనముందు ఉన్న అంశాలుగా ఉన్నాయి. అందుకే అమెరికా కూడా ఆసియా పసిఫిక్ కాకుండా ఇండోపసిఫిక్‌గా పెరు మార్చడంచూసాం. బలహీనమైన మూడో ప్రపంచ దేశాలను చెయ్యి చాచడం కూడా మనం గమనిచవచ్చు. జీ20 కూటమిలోకి ఆఫ్రికన్ దేశాల కూటమిని చేర్చడంలో భారత్ ముఖ్యపాత్ర పోషించింది. అయితే అమెరికాను నమ్మదగ్గ మిత్రునిగా ఎప్పుడు పరిగణించకూడదు.

- భారత అవినాష్, జనగామ

## శ్రీకాకుళం ఘటన బాధాకరం

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వెంకన్న ఆలయంలో ఏకాదశి సందర్భంగా భక్తులు విపరీతంగా వస్తారని ముందే సమాచారం ఉన్నా, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవడం వల్ల తొమ్మిది మంది భక్తుల ప్రాణాలు పోయాయి. ఇప్పుడు ఈ ఘటనను ప్రైవేట్ ఆలయం పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఘటన అందరినీ కలచి వేస్తుంది. మృతుల కుటుంబాలకు కనీసం రూ.25 లక్షల పరిహారంఇవ్వాలి. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాలి.

- కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# దేశాల మధ్య యుద్ధం కాదు.. శాంతి కావాలి

**ప్రస్తుతం కృత్రిమ మేధస్సు ఉద్భవించి భవిష్యత్తుతో పరిస్థితులు, పరిణామాలు ఏరూపు దిద్దుకుంటాయో అన్న ఆలోచనతో కూడిన భయాన్ని కలిగి స్తున్నాయి. సైన్యాలతో ఆయుధాలతో భౌతికంగా దేశాలను ఆక్రమించుకొనే స్థితి ఇప్పుడు లేదు. కాలు కదపకుండా, ఆయుధం బయటపెట్టకుండానే ఆక్రమణ సాగించే పరిస్థితులు వస్తాయా అన్న ఆందోళనలో దేశాలు ఉలిక్కి పడుతున్నాయి. అందుకనే ఏ దేశమైనా కాలానుగుణంగా, విపత్కర పరిస్థితుల నేపథ్యంలో సమదృష్టితో సమతుల్యత పాటించే నేర్పులో చాకచక్యంగా దేశాల మధ్యశత్రుత్వ భావాలను రూపుమాపి స్నేహభావాన్ని పటిష్టం చేసే నాయకుడు రావాలని కోరుకోవటంలో తప్పులేదు. శాంతి సందేశంతో, ప్రేమానురాగాలు స్నేహ, సుహృద్భావ వాతావరణం ఏర్పరిచే నాయకుడి కోసం ఎదురుచూస్తున్నాయా గ్లోబల్ వ్యవస్థకు ఎక్కడినుంచి ఎప్పుడు వస్తారో ఎదురు చూడక తప్పదేమో!**



రావులపాటి సీతారాంరావు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పెద్ద పజిల్‌గా మారారు. మాటలకూ, చేతలకూ పోలికే ఉండదు. చెప్పేదానికీ, చేసే దానికీ, ఎంత ప్రయత్నించినా లంకె అందటంలేదు. అగ్రదేశంగా భావిస్తున్న అమెరికా అధ్యక్షుడే ఈ విధంగా అంతర్జాతీయ అవగాహనకు అతీతంగా వివిధ దేశాలతోటి సంబంధాలు నెరుపుతుంటే ఎవరు ఏం చేయగలరు? ఒకప్రక్కన లెక్కకు మించిన సుంకాల బరువు భారత్‌నెత్తిన పెడ్తూనే మరోపక్క ప్రధాని మోడీని ప్రాణ మిత్రుడు, ఇంద్రుడు, చంద్రుడు అని ప్రకటనలు చేస్తుంటే దౌత్యసంబంధాలు చూసి భారతీయ విదేశాంగ శాఖ నిపుణులు తలలు పట్టుకుంటున్నారు. ఈ రకమైన విదేశాంగ విధానాన్ని అర్థం చేసుకోలేక, జవాబు ఇవ్వలేక సతమతమవుతున్నారు. ఆసియా, పసిఫిక్ ఎకనామిక్ కోపరేషన్ సమ్మిట్ సౌత్ కొరియాలోని జిమొంజోలో ఈ మధ్య జరిగిన సమావేశంలో మాట్లాడిన తీరు వింతగా ఉంది. మీడియా కథనాల ప్రకారం ప్రధాని మోడీ మంచివాడు, గట్టివాడు, ఆయనకు ఫోన్‌లో చెప్పాను, మీతో వాణిజ్య ఒప్పందం (ట్రేడ్ డీల్)కు దూర్చుకోలేను. కాదు, కాదు చేయలేం! పాకిస్థాన్‌తో యుద్ధం మొదలు పెట్టున్నారు. అందుకనే చేయలేం అన్నట్లు వచ్చాయి. ఈ సందర్భంలోనే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్‌ను గొప్ప పోరాట యోధుడిగా పొగిడారు. అంతేకాదు 'గ్రేట్ గై' అని కూడా కితాబ్‌ఇచ్చారు. పాకిస్థాన్‌కు కాల్ చేసి చెప్పాను. మీతో ట్రేడ్ చేయలేం! మీరు ఇండియాతో పోరాడుతున్నారుగా అందుకని. మీ రెండు దేశాలలోనూ అణ్యదేశాల వాళ్లేఉన్నారు. లేదు, లేదు. మమ్మల్ని పోట్లాడుకోనివ్వండి అని రెండు దేశాలు అన్నాయి అనికూడా చెప్పి ద్వంద్వనీతిని ప్రదర్శించారు. ఇన్ని అలవోకగా చెప్పిన ప్రెసిడెంట్ ట్రంప్ క్రితం రోజు టోక్యోలోరెండు దేశాల మధ్య యుద్ధాన్ని 24 గంటల్లోనే ఆపేసానని చెప్పటం ఎవర్నీ ఆశ్చర్యపర్చలేదు. ఆయన ఇప్పటికే చాలాసార్లు ఆ విషయాన్ని చెప్పారు కాబట్టి. భారత్, అమెరికాల మధ్య సంబంధాలు 50శాతం సుంకంతో ఇబ్బందుల్లో పడ్డాయి. రష్యా నుంచి క్రూడాయిల్ దిగుమతుల మీద 25 శాతం లేవీ కూడా విధించటంతో మరింత జటిలమయ్యాయి. ట్రేడ్ ఒప్పందాలు జరిగాయని అంటున్నా ఏ విధంగా ఇలాంటి ప్రకటనల మధ్య అవి అమలు కాబడతాయో ఎవరూ చెప్పలేకపోతున్నారు. పరిస్థితులు భారత్ అమెరికాల మధ్య ఈ విధంగా ఉన్న సమయంలోనే నిన్నగాక మొన్న రెండు దేశాలూ 10 సంవత్సరాల కాలపరిమితితో డిఫెన్స్ ఒప్పందం కౌలాలంపూర్‌లో చేసుకోవటం గమనార్హం. ముందస్తుగా డిఫెన్స్ ఇండస్ట్రీ అభివృద్ధి సాధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడటంలో సహకరించుకోవాలని ఒప్పందం ఇరు దేశాల రక్షణ శాఖ మంత్రులు చేసుకున్నారు. రెండు దేశాల మధ్య స్నేహసంబంధాలు మరింతగా పెంచుకోవాలని కూడా నిర్ణయించుకున్నారు. అటువైపు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తికమక సందేశాలు ప్రకటిస్తున్న తరుణంలోనే ఈరక్షణ ఒప్పందాలు జరగటం విశేషంగా చెప్పుకోవాలి. రక్షణ అనేది మన సంబంధాలకు మూలస్తంభం లాంటిది అని రాజ్‌నాథ్‌సింగ్ భారత్ రక్షణ శాఖమంత్రి అనటం కూడా విశేషంగానే చెప్పుకోవాలి. ఈ విధంగా పరస్పర విరుద్ధ ప్రకటనల మధ్య అమెరికా, భారత్ స్నేహసంబంధాలు కొనసాగుతున్నాయి.



ఏ దేశం అయినా స్నేహసంబంధాలు కొనసాగించడంలో తప్పుపట్టే అవకాశం ఉండదు. కానీ 'నమ్మకం' ఆ సంబంధం కలిగించే విధంగా ఉంటేనే ఇరు దేశాలనూ, ప్రపంచ దేశాలు నమ్ముతాయి. గ్లోబల్‌గా ఆలోచించటం ప్రతి దేశానికీ అలవాటయింది. కష్టదాటు వ్యవహారం తెలిగ్గానే కనుక్కొనే సమయం ఇది. సాంకేతిక పరిజ్ఞానంతో ముడిపడిఉన్న ఈ కాలంలో మాటల మూలాలు ఎవరికీ అక్కర్లేదు. అగ్రరాజ్యంగా భాసిల్లటానికి అనేక రంగాల్లో విజయాన్ని సాధించి చూపించక తప్పదు. హుంకరింపులతో ఏ దేశాన్ని ఎంత చిన్నదైనా, బలహీనదేశమైనా లొంగటానికి సిద్ధంగా లేదు. అంతర్జాతీయ రాజకీయాలు మారాయి. గతించిన కాలంలో అగ్ర దేశాలు పేరుపడిన యు.యస్.ఎ, యు.యస్.యస్.ఆర్ ఆర్థిక బలంతోపాటు అంగబలం, ఆయుధబలం సమకూర్చుకొని తాము చెప్పిందే వేదం అన్న రీతిలో ఇతర దేశాలను అదుపులో ఉంచుకున్నాయి. కుటమూలు కట్టి చెరికొన్నిరాజ్యాలను తమ గుప్పిట్లో ఉంచుకొనే ప్రయత్నం చేశాయి. భారత్ మరికొన్ని దేశాలు జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలో స్వతంత్ర ఆలోచనలతో ఈ కూటముల నాయకత్వాన్ని సవాలు చేసే రీతిలో కాకుండా సమన్యాయం, సమదృష్టి సమాన దూరం పేరుతో అలీన విధానానికి ప్రాణప్రతిష్ట చేసి బలహీనంగా కనపడిన దేశాలకు నైతికబలం చేకూర్చాయి. కాలక్రమేణా వైవిధ్య భరితమైన పరిస్థితుల్లో అనేకరంగాల్లోచిన్నా, పెద్దా తేడా లేకుండా సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యత సాధించి 'మేమూ ఉన్నాం' అన్నట్లుగా పెద్ద అని చెప్పుకొనే దేశాలను సవాలు చేస్తున్నాయి. ఇజ్రాయిల్ చిన్న దేశమే కానీ మతం పేరిట సమిష్టి బలాన్ని ఏర్పరుచుకుంటున్న దేశాలకు ముకుతాడు వేయగలిగింది. మెరుపు వేగంతో యుద్ధ పటిమను ప్రదర్శించి లొంగకుండా ప్రపంచ చిత్రపటంలో మెరుస్తున్నది. ఉక్రెయిన్ రష్యా నుంచి విడిపోయిన తర్వాత సవాల్‌కు ప్రతి సవాల్ విసిరే స్థాయికి ఎదిగింది. అమెరికా, రష్యాలు ఈ రెండు దేశాలను లొంగదీసే ప్రయత్నంలో సామ, దాన, భేద, దండోపాయాలు ప్రయోగించినా, ఎదురొడ్డి చాకచక్యంగా పోరాడి, ఇంకా బలపటిమకు ప్రతిరూపంగా నిలుస్తూనే ఉన్నాయి. చైనా, పాకిస్థాన్ దేశాలు భారత్‌కు అనేక రకాలుగా సరిహద్దు సమస్యలు సృష్టించి పైచేయి సాధించాలని ప్రయత్నించినా 'ఆపరేషన్ సిందూర్'తోభారత్ ఆటకట్టించింది. చైనా, భారత్‌తో 'భాయీ-భాయీ'అనటమే మేలు అని భావించిందో ఏమో స్నేహ హస్తాన్ని చాపుతున్నది. స్నేహ హస్తాన్ని శత్రువు చూపినా అందుకోవటం భావ్యమే అని యుద్ధనీతి చెప్తుందని విజ్ఞులు వల్లిస్తుంటారు. భారత్ అందుకనే చైనాతో, తాను అన్నిరంగాల్లో అగ్రస్థాయిని సాధించిన తర్వాతనే సమఉజ్జీగా స్నేహ హస్తాన్ని అంగీకరించింది. చైనా, ఇండియాల కలయిక ఇతర అగ్రదేశాలను కూడా కలవరపెడ్తున్నాయి. భారత్ సరిహద్దు దేశాలైన శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్థాన్, మయన్మార్‌లకు ఈ రెండు సరిహద్దు దేశాలు బలంగా ఉంటేనే, భవిష్యత్తు ఉంటుంది. రెండు దేశాల మధ్య శత్రుత్వం ఉంటే వాటికి లేగదూడల పరిస్థితి ఏర్పడుతుంది. కాల మాన పరిస్థితులానుసారం అనేక రంగాల్లో మార్పులు సంభవిస్తున్నాయి. సాంప్రదాయ యుద్ధరీతులు మారి అణుయుద్ధాలు కూడా ఒక సమయంలో చోటు చేసుకొనే ప్రమాదాన్ని సూచించాయి. అదీ మారి డిజిటలైజేషన్‌తో దేశాల మధ్య భౌతిక దూరాలు కనుమరుగయ్యాయి. ప్రస్తుతం కృత్రిమ మేధస్సు ఉద్భవించి భవిష్యత్తుతో పరిస్థితులు, పరిణామాలు ఏరూపు దిద్దుకుంటాయో అన్న ఆలోచనతో కూడిన భయాన్ని కలిగిస్తున్నాయి. సైన్యాలతో ఆయుధాలతో భౌతికంగా దేశాలను ఆక్రమించుకొనే స్థితి ఇప్పుడు లేదు. కాలు కదపకుండా, ఆయుధం బయటపెట్టకుండానే ఆక్రమణ సాగించే పరిస్థితులు వస్తాయా అన్న ఆందోళనలో దేశాలు ఉలిక్కిపడుతున్నాయి. అందుకనే ఏ దేశమైనా కాలానుగుణంగా, విపత్కర పరిస్థితుల నేపథ్యంలో సమదృష్టితో సమతుల్యత పాటించే నేర్పులోచాకచక్యంగా దేశాల మధ్యశత్రుత్వ భావాలనురూపుమాపి స్నేహభావాన్ని పటిష్టం చేసే నాయకుడు రావాలని కోరుకోవటంలో తప్పులేదు. శాంతి సందేశంతో, ప్రేమానురాగాలు స్నేహ, సుహృద్భావ వాతావరణం ఏర్పరిచే నాయకుడి కోసం ఎదురుచూస్తున్నాయా గ్లోబల్ వ్యవస్థకు ఎక్కడినుంచి ఎప్పుడు వస్తారో ఎదురు చూడక తప్పదేమో! ●

# మన రూపాయితో యూకె 'వర్సిటీ'ల సోకు

బి.మధుపాళి

దూరపు కొండలు నున్నగా కనిపిస్తాయి. పొరుగింటి పుల్ల కూర రుచిగానే ఉంటుంది. విదేశీ చదువులు ఆకర్షణీయంగా తోస్తాయి. సొమ్మొకడిది, సోకొకడిది లాగా ఉంది విదేశీ యూనివర్సిటీల తీరు. మన యూనివర్సిటీలు అంటే అంత ఇష్టం ఉండదు. మధ్య తరగతితో పాటు పేద విద్యార్థులు కూడా రుణాలు తీసుకొని విదేశీ చదువులకు క్యూ కడుతున్నారు. తీరా చదువులు పూర్తి అయ్యాక ఉద్యోగ ఉపాధులు దొరక్క, చేసేదేమీ లేక నిరాశానిస్పృహలతో మూట ముల్లె సర్దుకొని వెనుదిరుగుతున్నారు. యూకె (యునైటెడ్ కింగ్‌డమ్) లేదా గ్రేట్ బ్రిటన్ అంటే ధనిక దేశమని ఓ అపోహ మన తల్లితండ్రులు, యువతలో కనిపిస్తున్నది. మన బలహీనతను ఆసరాగా చేసుకొని విదేశీ యూనివర్సిటీలు, ముఖ్యంగా యూకె లాంటి దేశాల ఉన్నత విద్యా సంస్థలు మన యువత చెల్లించే అపరిమిత ఫీజులతో మనుగడ సాగించడం, నాణ్యత కొరవడిన విద్యను అందించడం, కోర్సు పూర్తి కాగానే మీ దేశం వెళ్లమని గెంటేయడం అనాదిగా కొనసాగుతున్నది. దాదాపు 33 శాతం బ్రిటన్ లేదా యూకె విశ్వవిద్యాలయాలు నిధుల కొరతతో లోటు బడ్జెట్ నడుమ నత్తనడకతో కొనసాగుతున్నాయని, ఈ యూనివర్సిటీల మనుగడ విదేశీ విద్యార్థులు, ముఖ్యంగా భారతీయ యువత అధిక మొత్తంలో చెల్లించే ఫీజులతో ఆధారపడుతున్నట్లు తాజా విశ్లేషణలు స్పష్టం చేస్తున్నాయి. యూకె పౌరుల నుంచి అతి తక్కువ ఫీజులు వసూలు చేస్తూ, విదేశీ విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో ముక్కుపిండి వసూలు చేస్తూ తమ పబ్బం గడుపుతుంటున్నాయి. భారతీయ విద్యార్థులు 49శాతం యూకెలోని తక్కువ ర్యాంకులు/నాణ్యత కొరవడిన కోర్సులు కలిగిన యూనివర్సిటీల్లో, మామూలు ర్యాంకులు పొందిన యూనివర్సిటీల్లో 41 శాతం మంది, 10శాతం మంది ఏ ర్యాంకు పొందని యూనివర్సిటీల్లో చేరుతున్నట్లు తెలుస్తున్నది. తొలి పది అత్యుత్తమ ర్యాంకులు పొందిన యూనివర్సిటీల్లో 4శాతం మంది భారతీయ యువత మాత్రమే అడ్మిషన్లు పొంది చదువులు కొనసాగిస్తున్నారు. ఏరు దాటాక తెప్ప తగలేసినట్లు, అధిక ఫీజులు చెల్లించి కోర్సులు పూర్తి చేసిన భారతీయ యువత వీసా గడువులు ముగియడంతో ఉద్యోగాలు దొరక్క బలవంతంగా వెనుదిరగడం జరుగుతున్నది. 2021-22 విద్యా సంవత్సరంలో 60 శాతం యూకె యూనివర్సిటీలు లోటు బడ్జెట్‌లో పడ్డాయని, 2022-23 నాటికి వీటి సంఖ్య 33 శాతానికి చేరిందని విశ్లేషించబడింది. రోజురోజుకు విదేశీ విద్యార్థుల సంఖ్య, వారు చెల్లించే ఫీజుల మొత్తం క్రమంగా పెరగడంతో యూకెలోని విఫలమైన యూనివర్సిటీల మనుగడకు వరంగా మారడం గమనించారు. 2022-23లో విదేశీ విద్యార్థులు 23.7 శాతం అడ్మిషన్లు పొందగా, వారు చెల్లించే ఫీజులు మాత్రం 53శాతం వాటాను పొందడంతో బ్రిటన్ యూనివర్సిటీలు విదేశీ విద్యార్థుల ఫీజులతోనే నడుస్తున్నట్లు తెలుస్తున్నది. 2023-24లో 1,11,329 మంది భారత యువత అడ్మిషన్లు పొందారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2022-23లో ప్రపంచ దేశాల్లోనే (చైనాను కూడా అధిగమించి) అత్యధికంగా 1.25 లక్షల భారతీయ యువత యూకె యూనివర్సిటీల్లో చేరారని, వీరు చెల్లించే ఫీజులు అధిక మొత్తంలో ఉంటున్నాయని తెలుస్తున్నది. భారతీయ యువతకు ఐదేళ్ల కాలపరిమితులతో యూకె వీసాలు ఇస్తున్నారని, గడువు పూర్తి కాగానే 70 -80 శాతం యువత తిరుగు ప్రయాణం చేస్తున్నారని, కేవలం 24 శాతం మంది మాత్రమే వర్క్‌వీసాలకు అర్హత పొందుతున్నారని తెలుసుకోవాలి. యూకెలో కాల పరిమితులు లేని వీసాలు పొందడం భారతీయ యువతకు అసాధ్యంగానే తోస్తున్నది. ఈ విషయాలన్నింటినీ క్షుణ్ణంగా విశ్లేషించుకొని నాణ్యతా ప్రమాణాలు కలిగిన యూకె యూనివర్సిటీల్లో మాత్రమే అడ్మిషన్లు పొంది తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తల్లితండ్రులకు, విద్యార్థులకు సూచిస్తున్నారు. ●



# రైతు గెలుపుతోనే దేశాభివృద్ధి సాధ్యం

డా. చిటికెన కిరణ్ కుమార్

మట్టి తడిగా ఉన్నంతవరకు మన జీవితం తడిగా ఉంటుంది. ఆ మట్టిని తడిపేది వాన కాదు, రైతు చెమట. రైతు పొలం మనిషి ఉనికికి మూలం, ఆ మూలం ఎండిపోతే ప్రపంచం నిర్జీవమవుతుంది. రైతు కేవలం పంట పండించే వ్యక్తి కాదు, భూమిని ఊపిరిగా మార్చే జీవశక్తి. మనం తినే అన్నంలో, మనం పీల్చే గాలిలో, మనం నడిచే నేలలో ఆయన కష్టానికి ముద్ర ఉంటుంది. రైతు చేతిలో మన భవిష్యత్తు ఉందని చెప్పడం కేవలం నినాదం కాదు. అది నిస్సందేహ సత్యం. రైతు చెమటతో పుట్టిన ధాన్యం మన జీవితంలోని ప్రతి వేళకు ఆధారం. ఆ చెమటలో సువాసన ఉంది, ఆ సువాసనలో జీవం ఉంది. రైతు ఉదయించే సూర్యుడికి ముందు లేస్తాడు, సాయంత్రం అస్తమించే సూర్యుడితో కలిసి ఆగుతాడు. ప్రతి విత్తనంలో ఆయన ఆశ ఉంటుంది, ప్రతి వానలో ఆయన ప్రార్థన ఉంటుంది. వానలు ఆలస్యమైనా, భూమిని వదిలిపెట్టడు. భూమి ఆయనకు అమ్మలా ఉంటుంది, పంట ఆయనకు పిల్లలా ఉంటుంది. ఆ బంధం మాటల్లో కాదు, హృదయంలో ఉంటుంది. రైతు చేతిలో భవిష్యత్తు అనగానే మనకు గుర్తొచ్చేది పంట కాదు, పరంపర. ఆ పరంపరలో సహనం, సత్యం, శ్రమ ఉంటాయి. రైతు కష్టపడితే దేశం నిలుస్తుంది, రైతు వెనుకబడితే జీవనం నిలవదు. మన పంటల వలెనే మన సమాజం కూడా రైతు భుజాల మీదే పెరుగుతుంది. ఆయన ఉనికి అంటే దేశపు ఆర్థిక ధమనిలో రక్తం ప్రవహించడం. రైతుపడే కష్టాలు బయటికి కనిపించకపోవచ్చు. కానీ ఆయన ప్రతి చెమట చుక్క మన జీవితానికి ఆక్సిజన్. వానలు ఎగతాళి చేసినా, మార్కెట్ ధరలు ఆడినాట్లు చేసినా, ఆయన ఆగడు. ఎందుకంటే ఆయన నమ్మకం మట్టి మీదే, ఆ మట్టి కృతజ్ఞతతో తిరిగి పంట ఇస్తుంది. రైతు ఆశలు బియ్యం గింజల్లా చిన్నవైనా, వాటి విలువ ప్రపంచానికీ పెద్దదే. రైతు సంతానం నగరాలకు వెళ్ళి ఉద్యోగాలు వెతికినా, ఆయన మనసు మాత్రం పొలంలోనే ఉంటుంది. మట్టి వాసన మానవ రక్తంలో కలిసిపోయినది. ఆ వాసనను మరచిపోవడం అంటే మన మూలాన్ని కోల్పోవడం. మనం ఎన్ని యంత్రాలు వాడినా, రైతు చేతిలోని మట్టి ముద్దే నిజమైన జీవం. భవిష్యత్తు రైతు చేతిలో ఉందనే మాటలో లోతైన అర్థం ఉంది. రైతు నిలబడితే దేశం నిలుస్తుంది. పంట పండితే మనం తింటాం, రైతు పడిపోతే మనం నిలువలేము. అందుకే రైతు ఉనికి అంటే మన ఉనికే. రైతు కేవలం ఆర్థిక వ్యవస్థకు కాదు, జీవన వ్యవస్థకూ హృదయం. ఆయన శ్రమను గౌరవించని సమాజం భవిష్యత్తును కోల్పోతుంది. రైతు తన పొలంలో విత్తనాలు వేస్తాడు, కాని ఆ విత్తనాలు భవిష్యత్తును పండిస్తాయి. ప్రతి విత్తనం జీవితం, ప్రతి మొలక ఆశ. ఆయన బలహీనంగా ఉన్నా, ఆయన ఆశ బలంగా ఉంటుంది. ఆ ఆశే మన భవిష్యత్తు. రైతు తినకపోయినా, ఇతరులు తినాలని కోరుకునే మనిషి. ఆ నిస్వార్థతే ఆయన గొప్పతనం. పొలంలో మడుసుకుంటున్న గడ్డి మధ్య ఆయన కాళ్లు నడుస్తున్నప్పుడు, ప్రపంచం ఆయన భుజాలపై ఉందని మనకు తెలియదు. కరువు, వరద, అప్పులు, తిప్పలు ఇవన్నీ ఆయన జీవనంలో భాగం. అయినా ఆయన నవ్వుతాడు. ఆ నవ్వులో గెలుపు లేదు, గెలుపుకు నమ్మకం ఉంది. రైతు గెలిస్తే, దేశం గెలుస్తుంది. రైతు పడిన చేతులు దేశానికి భద్రతా గోడలు. ఆ చేతులు మురికిగా కనిపించవచ్చు కానీ అవి మన భవిష్యత్తును మలుస్తాయి. నగరాల వెలుగులు ఆయన చెమట వెలుగుతోనే వెలుగుతాయి. ఒక రైతు తన భూమిలోపడే శ్రమను మనం గౌరవిస్తే, మనం భవిష్యత్తును కాపాడుతున్నట్టే. రైతు కేవలం పంట పండించడమే కాదు, సంస్కృతిని పండిస్తాడు. పంటతో పాటు ఆయన విలువలను కూడా పెంచుతాడు. సహనం, సమానత, త్యాగం, కృతజ్ఞత. ఆయన జీవితం కష్టాల నుంచి పుట్టిన కవితలా ఉంటుంది. ప్రతి గాలి, ప్రతి మబ్బు, ప్రతి విత్తనం ఆయనకు తోడు. ప్రకృతితో ఆయన స్నేహం వందల సంవత్సరాల పాతది. రైతు చెమట మట్టి తడిపితే, ఆమట్టి మన పాదాల కింద పసిడిగా మారుతుంది. ఆయన కష్టాన్ని గుర్తించని మనిషి మనుగడను మర్చిపోతాడు. రైతు జీవితం మనకే అద్దం. ఆయన ప్రతి శ్వాసలో భూమి రాగం ఉంటుంది. ఆ రాగాన్ని వినగలిగితేనే మనం నిజమైన భారతీయులం అవుతాం. పొలాల్లో పంటలు పెరిగేటప్పుడు, రైతు ముఖంలో ఆ వెలుగు పండుతుంది. ఆ వెలుగు ఎటువంటి దీపంతోనూ వెలగదు అది చెమటతో వెలిగే దీపం. ఆదీపం కాంతి మన ఇంటి అన్నపాత్రలో నిండిపోతుంది. రైతుఒక్క చుక్క చెమట విలువను మనం గుర్తించకపోతే, రేపటి భవిష్యత్తు మన చేతుల్లో ఉండదు. రైతు ఆశలు పెద్దవి కావు సరైన వానలు, సరైన ధరలు, సరైన గౌరవం ఇవే అతనికి కావలసిన భవిష్యత్తు. ఆయన మౌనం మన సమాజానికి అద్దం. ఆయన కష్టాన్ని గమనించి చూపే మనిషి మానవత్వానికి ప్రతీక. రైతు సంతోషంగా ఉంటే దేశం ప్రశాంతంగా ఉంటుంది. రైతు కష్టానికి ప్రతిఫలం విత్తనం పుట్టిన క్షణంలోనే మొదలవుతుంది. కానీ ఆవిత్తనం పంటగా మారేంతవరకు అతని హృదయంలో వంద ఆశలు మొలుస్తాయి. ఒక్కోమొలక ఎదుగుతుంటే ఆయన కళ్లలో వెలుగు పెరుగుతుంది. పంట పండకముందే ఆయన మనసులో భవిష్యత్తు పండుతుంది. ఇది కేవలం జీవన పోరాటంకాదు, అది ఆత్మతో మట్టికి మధ్య బంధం. మట్టిలో పుడుతూనే మనిషి రైతుగా మారడు. కానీ భూమిని మనసుతో చదివిన వాడే నిజమైన రైతు. ఆయన కాళ్లు పంటమధ్య నడుస్తున్నప్పుడు ఆ భూమి ఊపిరి పీలుస్తుంది. విత్తనాలు మొలకెత్తిన ప్రతిసారి భూమి నవ్వుతుంది. ఆ నవ్వు ఆయనకే వినిపిస్తుంది. ●



Main tab page 111_Main tab page 111.qxd 11/4/2025 12:19 AM Page 1



## శ్రీ హరిహర క్షేత్రంలో శిద్దా దంపతులు ప్రత్యేకపూజలు

**చీమకుర్తి, ప్రభాతవార్త**



కార్తీకమాసం సోమవారం సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు విశేష పూజలు నిర్వహించారు.శ్రీ నగరేశ్వరస్వామి వారికి ప్రత్యక పూజలు అనంతరం శ్రీ నందికేశ్వర స్వామి వారికి రెండవ కార్తీక సోమవారము ప్రదోషము శుక్ల ప్రదోషము పక్ష ప్రదోషము సోమ ప్రదోషము సాయంత్రం ప్రదోషకాలములో నందీశ్వరునికి అభిషేకములు అర్చనలు ఏకాదశ హారతులు ఉదయము అభిషేక పూజా కార్యక్రమములలో సాయంకాలము ప్రదోష అభిషేక పూజా కార్యక్రమం ఆలయ అర్చకులు హరి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విశేష పూజలు అనంతరం ఆలయ అర్చకులు శిద్దా రాఘవరావు దంపతులుకి వేద ఆశీస్సులు అందచేశారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు, ప్రభాతవార్త**



తిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని సోమవారం ఉదయం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ వారి కుటుంబ సభ్యులు, పార్టీనాయకులతో కలిసి దర్శించుకున్నారు.

## ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ మీటింగ్‌లో పాల్గొన్న ఎంపి మాగుంట

**ఒంగోలు, ప్రభాతవార్త**




ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లోని కమిటీ హాల్‌లో గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశం సందర్భంగా కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో 'ఆదాయపు పన్ను విభాగంలో శోధన, స్వాధీనం అసెస్మెంట్లపై పనితీరు ఆడిట్' విషయమై ఆడిట్, ఆర్థిక మంత్రిత్వ శాఖ (రెవెన్యూ విభాగం) ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా

**మార్కాపురం, నవంబరు 3,ప్రభాతవార్త**



ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ చేపట్టిన విషయం విదితమే. కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా వైఎస్సార్సీపీ సోషల్ మీడియా ఆధ్వర్యంలో మార్కాపురం గడియార స్తంబం సెంటర్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిలుగా రాష్ట్ర వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు దొడ్డ అంజి, ప్రకాశం జిల్లా అధ్యక్షులు శివకృష్ణ రెడ్డిలు పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేశారు.

## సర్వే అసోసియేషన్ ఉపాధ్యక్షురాలుగా సాహితి

**చీమకుర్తి, ప్రభాతవార్త**



సర్వే అసోసియేషన్ ఒంగోలు డివిజన్ ఉపాధ్యక్షురాలిగా వి. సాహితి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒంగోలులోని ఎన్టీఆర్ కళా ప్రాంగణంలో జరిగిన ఈ ఎన్నికలలో చీమకుర్తి మండలం రామచంద్రాపురం గ్రామ సర్వేయర్ గా చేస్తున్న సాహితి ఎన్నిక కావడంతో చీమకుర్తి రెవెన్యూ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. చీమకుర్తి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బ్రహ్మయ్య, మండల సర్వే మోజస్ ల అధ్యక్షతన సోమవారం సాహితీ ని సన్మానించారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ తన గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. సర్వే ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.

## తుఫాన్ ప్రభావిత పంట పొలాలను పరిశీలించిన కరణం వెంకటేష్

### - రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్

**చీరాల, నవంబర్ 3, ప్రభాతవార్త**





ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా చీరాల మండల పరిధిలో పలు గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగిపోయి రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. ఈ నేపథ్యంలో చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సోమవారం వరద నీటితో నష్టపోయిన పంట పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పంటలు పూర్తిగా మునిగిపోయిన దృశ్యాలను పరిశీలించిన ఆయన, బాధిత రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వర్షాలు వల్ల నష్టపోయిన రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని, ప్రభుత్వం తక్షణమే పంట నష్టం అంచనా వేయించి పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే తుఫాన్ వల్ల పాడైన రహదారులు, పాడైన సాగునీటి వనరులను తక్షణమే పునరుద్ధరించాలంటూ అధికారులను కోరారు. రైతు అన్నం పెడతాడు. ఆయన కష్టాన్ని ప్రభుత్వం గుర్తించి రోసా ఇవ్వాలి అని కరణం వెంకటేష్ అన్నారు. ఈ పరిశీలనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లకమ్మ జలాశయాన్ని సందర్శించిన తెన్నేటి

**నాగులుప్పలపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త**



లోక్‌సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ గుండ్లకమ్మ జలాశయాన్ని సందర్శించారు. ఇటీవల తుఫాన్ కారణంగా గుండ్లకమ్మ 14 గేట్లు ఎత్తి నీళ్లను సముద్రంలోకి విడుదల చేయగా ఆ సమయంలో పలు గ్రామాలలోని కాలనీలు మునిగాయి. ఈ నేపథ్యంలో ఎంపీ ముందుగా జలాశయం ప్రస్తుత పనితీరు, నీటి నిల్వ సామర్థ్యం, వరద గేట్ల నిర్వహణ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నిగేట్లు ద్వారా నీళ్లు వెళ్తున్నాయి.. ఇన్‌ఫ్లో ఎంత వస్తుంది, ప్రస్తుతం డ్యామ్ లో ఎంత వరకు నీరు ఉంది, డ్యామ్ కెపాసిటీ ఎంత తదితర విషయాలపై జలాశయ నిర్వహణ బాధ్యతలు చూస్తున్న డ్యామ్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. వరద నీటిని దిగువకు విడుదల చేసే ముందు పాటించాల్సిన ముందస్తు కార్యచరణ ప్రణాళికపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. వరద ప్రభావానికి గురయ్యే గ్రామాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నష్టం వాటిల్లకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## డిఆర్‌ఓకు శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ సంఘ నేతలు

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రకాశంజిల్లా డిఆర్‌ఓగా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం కాలం పూర్తి అయినందున జిల్లా రెవిన్యూ అసోసియేషన్, కలెక్టరేట్ యూనిట్, కలెక్టరేట్ సిబ్బంది డిఆర్‌ఓని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పిన్నిక మధుసూదనరావు, జిల్లా ట్రెజరర్ ఊతకోలు శ్రీనివాసరావు, జిల్లా ఈసీ మెంబర్ కలెక్టరేట్ ప్రెసిడెంట్ సాయి శ్రీనివాస్, ఒంగోలు రెవిన్యూ డివిజనల్ అధికారి కే లక్ష్మీప్రసన్న, కలెక్టరేట్ సూపర్ ఇంటెండెంట్ నాగలక్ష్మీ, కలెక్టరేట్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి: కలెక్టర్ పి.రాజాబాబు

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన దరఖాస్తులు మరలా పునరావృతం కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పార్థసారధి, జాన్సన్, విజయజ్యోతి, మాధురిలతో కలిసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన సమస్యలను దరఖాస్తులు మరలా రీ ఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారుల వద్దకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించడమే కాక, వారి సమస్యను సావధానంగా విని నిబంధనల మేరకు సానుకూల విధానంలో పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సమస్యల పరిష్కారం అయిన తరువాత పరిష్కార విధానం, దరఖాస్తుదారుల సంతృప్తి చెందారా లేదా అన్న విషయాన్ని అధికారులు స్వయంగా ఫోన్ చేసి తెలుసుకోవాలని, అప్పుడే ప్రభుత్వ సేవలపై ప్రజలకు అనుకూల అభిప్రాయం ఏర్పడుతుందన్నారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టు వరద ఆటంకాలు

### - గమ్యం చేరే కసరత్తులో అధికార యంత్రాంగం

**పెద్దదోర్నాల, నవంబర్ 3, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు వెలుగొండ ప్రాజెక్ట సొరంగాలు వరద నీటితో మునిగిపోయాయి. సొరంగం పనులు తాత్కాలికంగా నిలిచిన వరద నీటిని సొరంగాల నుండి భారీ యంత్రాలు వినియోగించి మోటార్లతో నీటిని బయటకి తోడే పనులు వేగంగా జరుగుతున్నాయి. వెలుగొండ ప్రాజెక్ట ఇప్పటికే అనేక ఆటంకాలను ఎదుర్కొంటూ ముందుకు సాగుతుంది. ప్రకృతి విఘ్నాల కారణంగా ఆలస్యమైనా పది రోజుల అటో ఇటో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వచ్చే ఆగష్టు నాటికి ప్రాజెక్ట పూర్తి చేయాలన్న సంకల్పంతో అధికార యంత్రాంగం ఉరుకులు పరుగులు తీస్తుంది. వీటిని తోడుతున్న దృశ్యం రెండవ సొరంగం పనుల పునరుద్దరణకు వేగవంతం అవుతుంది. అదే క్రమంలో ఫీడర్ కెనాల్ గండ్లు పడి ఎడవల్లి, కటకానిపల్లి పంట పొలాలు నీటి మునిగి రాళ్ల రప్పలతో ఇసుక మేటలు వేశాయి. వాటి పునరుద్దరణ పనులు కూడా అధికారులు చేపట్టాల్సి ఉంది. ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు 450 కోట్లు మంజూరు చేశారు. మొంథా తుఫాన్‌తో దెబ్బతిన్న వెలుగొండ ప్రాజెక్ట పనులకు ఇంకా అధిక నిధులు కావాల్సిన అవసరం ఉంది. ఏదీ ఏమైనప్పటికి వానలైనా వరదలైన ఆటంకాలు తొలగినాక ప్రభుత్వం అనుకున్న లక్ష్యం మేరకు వచ్చే ఆగష్టు నాటికి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలన్న దిశ నిర్ధేశాలతో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నారు. అదే క్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఇటు ప్రాజెక్ట త్వరగా పూర్తి కావడానికి అదే క్రమంలో పంట నష్టాల పరిహారం ప్రభుత్వంతో ఇప్పించేందుకు అధికారులతో నష్టఅంచనాల సర్వేలో అధికారులతో చేయిస్తున్నారు. వరదలతో చేరిన ఇసుక మేటలు పొలాలో తొలగించే ప్రయత్నం కూడా కొన సాగుతున్నాయి. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న వెలుగొండ జలాశయం ద్వారా వేల ఎకరాల పంట పొలాలకు నీరందే రోజు దూరం లో లేదని అధికారులు రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.





## శృంగేరి పీఠాధిపతిని కలిసిన సింగరకొండ ఆలయ అధికారులు..చైర్మన్


**అద్దంకి, నవంబరు 3, ప్రభాతవార్త**

బాపట్ల జిల్లా అద్దంకి మండలం, సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి వారి అభివృద్ధి పనుల నిమిత్తం శృంగేరి పీఠాధిపతులైన శ్రీశ్రీ జగద్గురు విధిశేఖర భారతి స్వామిని, హైదరాబాదులో సైనికపురి నందుగల శృంగేరి మఠంనందు స్వామివారి ఆశీస్సులు తీసుకొని అభివృద్ధి పనులు త్వరగా జరగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మనఅసిస్టెంట్ కమిషనర్ మదమంచి తిమ్మా నాయుడు, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చుండూరి మురళీసుధాకర్ రావు, దేవస్థాన వేద పండితులు వంగల హరి శంకర అవధాని, ప్రధాన అర్చకులు కోటా లక్ష్మీ నారాయణ, వేలమూరి శ్రీరామచంద్రమూర్తిలు పాల్గొన్నారు. రాజగోపురం, ప్రకారమండపం పునర్నిర్మాణం, గోశాలఅభివృద్ధి చేయడానికి అనుమతి తీసుకున్నారు.



## నీట మునిగిన ఇళ్లు.. అధికారుల నిర్లక్ష్యం

- తోటవారిపాలెం పంచాయతీలో ఇళ్లల్లోకి వర్షపు నీరు
- స్పందించని రెవెన్యూ అధికారులు
- ఫిర్యాదు చేసినా చర్యలేమి లేవు
- తుఫాన్ వస్తేనే సహాయం అంటున్న అధికారులు
- గ్రామస్తులు వేదనను పట్టించుకోని పాలకులు
- వర్షం రాగానే మళ్లీ అదే దుస్థితి



**చీరాల టౌన్, నవంబర్ 3, ప్రభాతవార్త**

బాపట్ల జిల్లా తోటవారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో అవ్వరు సుబ్బారావు మహాలక్ష్మీ కాలనీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షాల కారణంగా పలు ఇళ్లలోకి వర్షపు నీరు చేరి, మురుగు నీటి వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు పలుమార్లు అధికారులను సంప్రదించినా ఎటువంటి సహాయక చర్యలు చేపట్టలేదు. రెవెన్యూ అధికారులు సహాయక చర్యల సమయం ముగిసింది. మరలా తుఫాన్ వస్తే సహాయం చేస్తాం అని చెప్పడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడి ముందు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజా వేదిక నాయకులు గుమ్మడి ఏసురత్నం, గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



### రహదారి సౌకర్యం లేక

# నలమల పాలుట్ల గిరిజనుల ఇక్కట్లు

### - ప్రభుత్వాలు మారినా..తీరని గిరిపుత్రుల దారి కష్టాలు..
### - అటవీశాఖ అనుమతులు సాకుతో పరిష్కారానికి నోచుకోని సమస్య

**యర్రగొండపాలెం, నవంబరు 3, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం మండలం నల్లమల పాలుట్ల గిరిజనులకు రహదారి సౌఖర్యం లేక ఇప్పటి వరకు విద్య, వైద్యం, రవాణ వంటి ప్రాథమిక ఇక్కట్లే కాకుండ ఇప్పుడు కొత్తగా రేషన్ సరుకులు అందక ఆకలి ఇబ్బందులు కూడ మొదలయ్యాయి. మొంథా తుఫాను కారణంగా అంతంత మాత్రంగా ఉన్న నలమల అటవీ ప్రాంతంలోని రహదారి పూర్తిగా కొట్టుకు పోవడంతో పాలుట్లకు వెళ్లేందుకు వాహనాల రాక పోకలు పూర్తిగా నిలచిపోయాయి. దీంతో గిరిజనులకు చేర వలసిన రేషన్ బియ్యం చేరకపోవాడంతో తిండిగింజల కోసం గిరిజన బిడ్డలు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు. యర్రగొండపాలెం మండలానికి 40 కి.మీ దూరంలో ఉన్న నలమల పాలుట్ల గిరిజన గూడెం రహదారి మొంథా తుఫాన్ వరద తాకిడికి రోడ్డు మార్గం పూర్తిగా కొట్టుకొని పోయింది. దీంతో రాకపోకలు లేక తిండి గింజల కోసం ఎదురు చూసే పరిస్థితి దాపురించిందని, ఇక రోగాలు, రొప్పులు సంభవిస్తే మా పరిస్థితి ఎమిటని ప్రస్తుతం 108, 104 వాహనాలు రాని పరిస్థితి నెలకొందని పాలుట్ల గిరిజనులు నిలదీస్తున్నారు.

**పాలుట్లకు ట్రాక్టర్ల ద్వారా రేషన్ బియ్యం తరలింపు :**

పాలుట్ల గిరిజన గ్రామానికి వెళ్లాల్సిన రేషన్ బియ్యం లారీలు అక్కడికి పోయే పరిస్థితి లేకపోవడంతో రేషన్ బియ్యాన్ని ట్రాక్టర్ల ద్వారా అధికారులు తరలించారు. అయితే రహదారులు వాగులుగా మారడంతో మార్గ మధ్యలో బియ్యంతో బయలు దేరిన ట్రాక్టర్లు వాగులో ఇరుక్కుపోయాయి. గమ్యం చేరేపరిస్థితి కనపడక తీవ్ర ఇబ్బందులకు గురైన వాహనదారులు నానా ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలిసిన గిరిజనులు ఆట్రాక్టర్లకు చేయూత నందించి సహాయం చేశారు. గిరిజనుల సహాయంతో అతికష్టం మీద బయటపడ్డ ఆ నాలుగు ట్రాక్టర్లు సురక్షితంగా రేషన్ బియ్యాన్ని గూడెంకు చేర్చారు. విపత్తులు సంబవించినపుడు ప్రతిసారి బాహ్య ప్రపంచంతో మా సంబంధాలు తెగి పోయి ఆకలికి అలమటించే పరిస్థితులు నెలకొంటున్నాయని గిరిజనులు వాపోతున్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు ఎవరైనా కూడ గిరిజనుల కష్టాలు మాత్రం తీరడంలేదని, ఇదిగో రోడ్డు, అదిగో రోడ్డు అంటున్నారే తప్ప అమలుకు ఎవరు ప్రయత్నాలు చెయడం లెదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో గిరిజనుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. కనీసం రోడ్డు సౌఖర్యంలేక వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణణాతీతంగా ఉంది. ఇన్నేళ్ళ ప్రభుత్వాలలో గిరిజన గ్రామాల రహదారులపై ద్రుష్టి సారించక పోవడం, వారి కష్టాలు కనిపించక పోవాడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. దట్టమైన అటవీప్రాంతం కావడంతో నిబంధనల ప్రకారం అటవీశాఖ అధికారులు రోడ్డుకు అనుమతులు ఇవ్వకపోవాడంతో దశాబ్దాలుగా పాలుట్ల రోడ్డు సమస్య ముందుకు సాగడం లేదు అనేది మాత్రం అందమైన అబద్దం, పచ్చి సాకు అనేది నిజమంటూ గిరిజన సంఘాలు నిలదీస్తున్నాయి.



6_6.qxd 11/4/2025 12:27 AM Page 1



# ఘనంగా కార్తీక సోమవారం వేడుకలు




**బల్లికురవ, నవంబర్ 3, ప్రభాతవార్త**
అత్యంత పవిత్రమైన కార్తీక సోమవార వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. హిందూమతంలో కార్తీక మాసం పరమపవిత్రమైంది. పరమ శివునికి అత్యంత ప్రీతిపాత్రమైంది కార్తీక మాసం. ప్రత్యేకించి కార్తీక సోమవారాలలో శివ భక్తులు మహాదేవుడిని మరింత భక్తి భావంతో ఆరాధిస్తుంటారు. సూర్యోదయానికి పూర్వమే బ్రాహ్మీముహూర్తంలో స్నానమాచరించి హరహరమహాదేవ శంభో అని మహాదేవుడిని కీర్తిస్తే సమస్త పాపాలు హరించుకుపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ కారణంగా మండలంలోని శైవ క్షేత్రాలు శివనామస్మరణతో పులకించిపోయాయి. కొణిదెనలోని బ్రహ్మగుండానికి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివెళ్లి పవిత్ర స్నానాలు ఆచరించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రసిద్ధిక్షేత్రమైన కోటప్పకొండకు అధిక సంఖ్యలో భక్తులు తరలివెళ్లారు.

## ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



**పుల్లలచెరువు, నవంబర్ 3, ప్రభాతవార్త**
మండలంలోని ఆర్.ఉమ్మడివరం గ్రామం ప్రాథమిక ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖాధికారి ఖాశీం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీ-2025 ద్వారా వచ్చిన నూతన ఉపాధ్యాయులు ఉత్సాహంతో విద్యార్థులకు భోధించాలని అన్నారు. చదవడం, వ్రాయటం ప్రతి విద్యార్థికి వచ్చే విధంగా ఆంగ్లం, గణితం విద్యార్థులకు ఆసక్తి కలిగే విధంగా బోధన చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఆయన పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం అందరూ భుజించే విధంగా చర్యలు తీసుకుంటూ, విద్యార్థుల పట్ల శ్రద్ధగా విద్య అభ్యసించేలా చర్యలు తీసుకుంటున్నారని గ్రహించి ప్రధానోపాధ్యాయురాలు ఎం.సునీతను ఆయన అభినందించారు. అందరూ ఇట్టాగే ఉపాధ్యాయులు సమిష్టి కృషితో పని చేసి ప్రభుత్వ పథకాలు ప్రతి విద్యార్థికి అందేలా చూడాలని ఆయన అన్నారు. మధ్యాహ్న భోజన నాణ్యత విషయంలో రాజీ పడవద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధికై పాటుపడతా..హామీ ఇచ్చిన పోట్ల

**- టీడీపీ నూతన మండల కన్వీనర్‌ను సన్మానించిన ఎస్సీ నాయకులు**



**పుల్లలచెరువు, నవంబర్ 3, ప్రభాతవార్త**
ప్రభుత్వం ఎస్సీల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అట్టడుగు స్థాయిలోని అర్హులైన వారందరికి అందేలా చొరవ చూపాలని మండల టీడీపీ కన్వీనర్ పోట్ల గోవింద్‌ను టీడీపీ ఎస్సీ విభాగం నాయకులు కోరారు. సోమవారం పుల్లలచెరువులో మండల పరిషత్ కార్యాలయంలో టీడీపీ నూతన ఎన్నికైన మండల కన్వీనర్ పోట్ల గోవింద్‌ను పలువురు టీడీపీ ఎస్సీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో ఎస్సీ కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వారు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల సమస్యలను యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారికి ఆయన హామీ ఇచ్చారు. అంతే కాకుండా మండలంలోని గ్రామాలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఇంకా మీ గ్రామాలలో నీటి సమస్య ఉన్న డ్రైనేజీ సమస్య ఉన్నా రోడ్ల సమస్య ఉన్న వాటిని నా దృష్టికి తీసుకొస్తే వెంటనే ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా నా వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పేద బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉందంటే అది ఒక్క కూటమి ప్రభుత్వంకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద పాపం గత ప్రభుత్వానిదే

**- చిన్నగంజాం, ఇంకొల్లు, కారంచేడు మండలాల్లో ఎమ్మెల్యే ఏలూరి విస్తృత పర్యటన**

**- డ్రోన్‌తో కలుపు మందు స్ప్రే తీరును పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి**



**మార్టూరు, నవంబర్ 3, ప్రభాతవార్త**
గత పాలకుల నిర్లక్ష్యమే వరద విపత్తులకు కారణమని, గత ఐదేళ్ల వరద కాలువల నిర్వహణ లేక ఎలాంటి ఆధునీకరణకు నోచుకోక వరద సమయంలో కట్టలు తెగి వరద పంట పొలాలను ముంచెత్తిందని, దీంతో రైతాంగం తీవ్ర నష్టాలు చవిచూసిందని పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు. వరద ప్రభావిత చిన్నగంజాం, ఇంకొల్లు, కారంచేడు మండలాల్లో ఆయన సోమవారం విస్తృత పర్యటన నిర్వహించి, నష్టాల వివరాలు, కాలువల పరిస్థితులను సమీక్షించారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులను ఆదుకునే బాధ్యత తీసుకుంటున్నామన్నారు. పంట పొలాలు వరద ముంపుకు గురి కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**నిర్వహణ లేకే వరద నీరు పంట పొలాల్లోకి :**
బకింగ్ హోమ్ కెనాల్, వరద కాలువలు గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యమే ప్రదర్శించిందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద కాలువలు నిర్వహణ, ఆధునీకరణ లేక పూడిక తీయకపోవడంతో ఈ సారి వరద నీరు నేరుగా పంట పొలాల్లోకి ప్రవేశించిందన్నారు. రైతు ఎంత కష్టపడ్డ ప్రభుత్వ వ్యవస్థ పనిచేయకపోతే ఇలాంటి పరిస్థితులు వస్తాయని వ్యాఖ్యానించారు. కొమ్మమూరు కెనాల్ గండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి తక్షణమే గండ్లు పూడ్చాలని అధికారులను ఆదేశించారు.

**బకింగ్ హోమ్ కెనాల్ గండ్లు పరిశీలన :**
కారంచేడు ప్రాంతంలో బకింగ్ హామ్ కెనాల్(కొమ్మమూరు)లో ఏర్పడిన గండ్లను ఎమ్మెల్యే ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ ఇలాంటి కీలక కాలువలు గండ్లు తక్షణమే పూడ్చాలని ఆదేశించారు. తక్షణ మరమ్మత్తుల కోసం సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.

**వచ్చే వేసవిలో ఆధునీకరణ :**
వచ్చే వేసవికల్లా వరద కాలువలను సంపూర్ణంగా ఆధునీకరిస్తామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ప్రధాన, ఉప కాలువలు, కెనాల్స్ అన్నింటిని శాస్త్రీయంగా అభివృద్ధి చేస్తాం, ఇకపై వరదలతో రైతు నష్టపోకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు.

**రైతులకు పూర్తి భరోసా :**
వరద కారణంగా పంట నష్టాలను అంచనా వేయించి, తగిన పంట నష్ట పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. రైతు కష్టం వృధా కాకుండా అన్ని విధాలుగా ఆదుకుంటాం. ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలుస్తోందని భరోసా ఇచ్చారు.

**తండి వాగు పరిశీలన :**
ఒడరేవు పిడుగురాళ్ల హైవేలో తిమ్మరాజుపాలెం సమీపంలో తండి వాగును ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. కాలువ ఆధునీకరణ, మరమ్మత్తులు లేక కాలువ పూడికతో నిండిపోవడం వరద నీరు ముందుకు సాగే పరిస్థితి లేకపోవడం వల్ల వరద నీరంతా పొలాల్లోకి చేరిందని రైతులు ఎమ్మెల్యే ఏలూరికి వివరించారు. తక్షణమే వాగు ఆక్రమణలను తొలగించి ఆధునీకరించాలని కోరారు.

**డ్రోన్‌తో కలుపు మందు స్ప్రే పర్యవేక్షణ :**
కారంచేడు మండలం స్వర్ణ- రంగప్పనాయుడువారిపాలెం పొలాల సరిహద్దులో యువరైతు నాగరాజు డ్రోన్ ద్వారా కలుపు మందు స్ప్రే విధానాన్ని ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలన్నారు. సాంకేతికతను వినియోగించడంలో ప్రభుత్వం రైతులకు మరింత సహాయపడుతుందన్నారు. సమర్థవంతమైన సాగు పద్ధతులకు పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఆధునిక సాగుతో తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధించవచ్చని పేర్కొన్నారు.

## 4న మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

**కొనకనమిట్ల, నవంబర్ 3, ప్రభాతవార్త**
పొదిలి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు ఈనెల 4న జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి దేవప్రసాద్ తెలిపారు. పొదిలి, దర్శి, కొనకనమిట్ల, మర్రిపూడి, దొనకొండ, కురిచేడు, మండలాలకు చెందిన విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నారు. ఆయా పాఠశాలలు సంబంధించిన టీమ్కు 10 గంటల కల్లా వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు.

# కార్తీక మాసం రెండో సోమవారం

**- దోర్నాల ఆలయాలలో పోటెత్తిన భక్తుల రద్దీ**




**పెద్దదోర్నాల, నవంబర్ 3, ప్రభాతవార్త**
కార్తీక మాసం రెండవ సోమవారం దిగువ శ్రీశైలంగా పేరొందిన పెద్దదోర్నాల ఆలయాలలో భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే స్నానాలు ఆచరించి దీపాలు వెలిగించి భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు. దోర్నాల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, శివాలయం, సాయిబాబా గుడిలో భక్తులు పోటెత్తారు. పూజారులు కార్తీక సోమవారం ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా ఓం నమ:శివాయ, హరహర మహాదేవ శంభో, నినాదాలతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. సాయంత్రం దిపోత్సవం సందర్భంగా వందలాది దీపాలు వెలిగించడంతో దేవాలయాల పరిసరాలు ప్రకాశమానవయ్యాయి. భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని శివుని కృపకు తలవంచారు. దీంతో దోర్నాల భక్తి భావాల వాతావరణంతో నిండిపోయింది.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు

**- ఎస్సై మాధవరావు**



**హనుమంతునిపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త**
మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని ఎస్సై కే.మాధవరావు హెచ్చరించారు. సోమవారం మండలంలోని హాజీపురం అడ్డరోడ్డు నందు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారిపై వెళ్లే ప్రతి వాహనాన్ని తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. పెండింగ్ ఉన్న ఈ చలానాలను చెల్లించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వాహన చోదకులకు సూచించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

## పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేసేందుకే కళాశాలల ప్రైవేటీకరణ



**సీఎస్‌పురం, నవంబర్ 3, ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వం పీపీపీ పద్ధతిలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడం ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్య పేదలకు వైద్యం అందని ద్రాక్షలా మారనుందని వైఎస్సార్‌సీపీ రైతు సంఘం జిల్లా నాయకులు, మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ సోమవారం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో కోటిసంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జయరెడ్డి మాట్లాడుతూ నాడు టీడీపీ పాలనలో ఒక్క మెడికల్ కళాశాలను మంజూరు చేయించలేని సీఎం చంద్రబాబు గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేయించి నిర్మాణ దశల్లో ఉన్న కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి పూనుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని ప్రభుత్వమే వైద్యకళాశాలలను నిర్వహించాలన్నారు. విద్య, వైద్యం ప్రజలకు అందించడం కనీస బాధ్యత అని, ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోను సరస్వతి, వెంకటేశ్వర్లు, రాచపూడి దేవా, కామేపల్లి రాంబాబు, చోడా ఆదినారాయణరెడ్డి, దుగ్గిరెడ్డి రాము, భూమిరెడ్డి అంకిరెడ్డి, గోను వెంకట సుబ్బయ్య, కోలా గురు ప్రసాద్, రావుల గోవిందయ్య, మన్నెం బాల నారాయణ, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఆలోచింప చేసిన మాక్ అసెంబ్లీ



**సీఎస్‌పురం, నవంబర్ 3, ప్రభాతవార్త**
మండలంలోని ఆరివేముల జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం ఒంగోలు వెంకటేశ్వర్లు, సోషల్ ఉపాధ్యాయుడు ఇండ్ల ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులు ప్రదర్శించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమం ఆలోచింపచేయగా తోటి విద్యార్థులను అలరించింది. ఈ సందర్భంగా హెచ్ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాక్ అసెంబ్లీ కార్యక్రమ నిర్వహణ ద్వారా విద్యార్థులకు అసెంబ్లీ నిర్వహణ స్పీకర్ పాత్ర, పాలక పక్షం సమాధానాలు ఇచ్చే విధానం, ప్రతిపక్షం ప్రజా సమస్యలపై ప్రశ్నించే తీరు, చట్టాల రూపకల్పన, హామీల అమలుకు బడ్జెట్ రూపకల్పన కేటాయింపు, అమలు విధానం సవివరంగా తెలుస్తాయన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ కాంప్లెక్స్ చైర్మన్ ఖాదరున్నీసాబేగం, ఉప్పలపాడు హెచ్ఎం షేక్ నాయబ్ రసూల్, ఏకునాంపురం హెచ్ఎం నాగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## నైపుణ్యతా పోటీలు విద్యార్థుల్లో మేధస్సును పెంపొందిస్తాయి



**సీఎస్‌పురం, నవంబర్ 3, ప్రభాతవార్త**
నైపుణ్యతా పోటీలు విద్యార్థులను ఆలోచింపచేసి వారి మేధస్సును పెంపొ ందింపచేస్తాయని సీఎస్‌పురం జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం షేక్ ఖాదరున్నీసాబేగం అన్నారు. స్థానిక పాఠశాలలో సోమవారం వృత్తి విద్యా కోర్సులలో భాగంగా స్కిల్ కాంపిటీషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీల్లో పాఠశాలలో 9,10 తరగతులకు చెందిన విద్యార్థులు పలు రకాల ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించి దానిపై విద్యార్థులకు వివరించారు. హెచ్ఎం మాట్లాడుతూ ఇలాంటి ప్రాజెక్టుల రూపకల్పన, ప్రదర్శన విద్యార్థులలో నైపుణ్యతను పెంచడానికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్స్ బివి రాధాకృష్ణ, ఎం.రవి, పి.మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రఘురామయ్య సేవలు మరువలేనివి

**- పదవి విరమణ సందర్భంగా సన్మానించిన ప్రైవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్లు**



**దర్శి, నవంబర్ 3, ప్రభాతవార్త**
దర్శి మండల విద్యాశాఖ అధికారి కాకర్ల రఘురామయ్య పదవి విరమణ సందర్భంగా సోమవారం మండలంలోని రాజంపల్లి గ్రామంలో ప్రైవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్ల ఆధ్వర్యంలో సన్మాన సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాకర్ల రఘురామయ్య దంపతులను ప్రైవేటు విద్యాసంస్థల అధినేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఘురామయ్య సేవలు మరువలేనివని, మంచి మనసున్న వ్యక్తి అని ఎవరు పిలిచిన పలికే వ్యక్తి అని, విద్యా వ్యవస్థలో ఆయన సేవలు ప్రశంసనీయమని దర్శిమండలానికి ఆయన సేవలు ఎంతగానో ఉపయోగపడటం అభినందనీయమని ఆయన స్వగ్రామమైన రాజంపల్లి గ్రామంలో సన్మాన సభ నిర్వహించడం ఆయన చేసుకున్న పుణ్యమని, ఆయన చేసిన సేవల్ని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రైవేటు విద్యాసంస్థల అధినేతలు అందరూ రఘురామయ్య దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు విద్యాసంస్థల అధినేతలు బి.కోటిరెడ్డి, పాపసాని రాజకేశవరెడ్డి, కనుమర్ల గుండారెడ్డి, వెలుగోటి సుధాకర్‌రెడ్డి, పొదిలి పెద్దిరాజు, వైవీ సుబ్బయ్య, చింతా సునీత, తిరుపతిరెడ్డి, నేలకుర్తి రామాంజనేయులు, కేతు రమణారెడ్డి, మేడం చంద్రమోహన్‌రెడ్డి, ముప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రశాంత వెంకటేశ్వర్లురెడ్డి, ఎక్సలెంట్ స్కూల్, గ్రామస్తులు, ప్రజలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి

**- ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి**



**హనుమంతునిపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలసాని కోటయ్య స్థానిక నాయకులతో కలిసి పార్టీ కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మరోసారి పదవి వచ్చేలా కృషి చేసినందుకు జ్ఞాపికను అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాలసాని కోటయ్యను ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. పార్టీకి కష్టపడి పని చేసిన కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ ఎప్పుడు గుర్తిస్తుందని, పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, తాతపూడి బుజ్జి, దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, యలనాటి చిన్న కోటయ్య, బలసాని నిఖిలేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలం లేని వాళ్ళు దరఖాస్తు చేసుకోండి

**- దర్శి పట్టణ టీడీపీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ(చిన్న)**



**దర్శి, నవంబర్ 3, ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా ఇల్లు లేని వారికి, ఇంటి స్థలం లేని వారికి దరఖాస్తు చేసుకోవాలని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, దర్శి పట్టణ అధ్యక్షుడు పుల్లలచెరువు సత్యనారాయణ(చిన్న) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు, ఇంటి స్థలం లేని నిరుపేదలైన వారికి ఆన్‌లైన్‌లో నమోదు కొరకు సోమవారం నుండి అవకాశం కలదని, నమోదు కొరకు ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ కార్డు, పాస్‌ఫొటోతో గతంలో ప్రభుత్వం నుండి ఎటువంటి లబ్ధి పొందని వారు మీ పరిధిలోని సచివాలయంలో నమోదు చేసుకోగలరని ఆయన తెలిపారు.

## నియోజకవర్గ స్థాయి వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు



**దర్శి, నవంబర్ 3, ప్రభాతవార్త**
జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల దర్శి నందు ఇండియన్ కాన్స్టిట్యూషన్ డే సందర్భంగా నియోజకవర్గ స్థాయి వ్యాసరచన, వక్తృత్వపు పోటీ, క్విజ్ పోటీలు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. నియోజకవర్గం లోని ఐదు మండలాల విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో ఆల్‌రౌండ్ ప్రతిభ కనపరిచిన బాలికోన్నత పాఠశాల విద్యార్థినీ చిన్మయి విజేతగా నిలిచింది. ఈ విద్యార్థినీ, నవంబర్ నెల 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు రాష్ట్ర రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి సమక్షంలో నిర్వహించబడే మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొననుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదర్ మస్తాన్, ఉపాధ్యాయ సిబ్బంది చిన్మయిని అభినందించారు.

## ఎంఈఓ కాకర్ల రఘురామయ్యని సన్మానించిన దర్శి ఎంఈఓ-2 రమాదేవి



**దర్శి, నవంబర్ 3, ప్రభాతవార్త**
దర్శి మండల విద్యాశాఖ అధికారి కాకర్ల రఘురామయ్య పదవి విరమణ సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాకర్ల రఘురామయ్యని ఘనంగా సన్మానించిన దర్శి మండల విద్యాశాఖాధికారి -2 బి.రమాదేవి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో దర్శి మండలంలో ఉపాధ్యాయులకు విద్యా వ్యవస్థకే వన్నె తెచ్చిన వ్యక్తి రఘురామయ్య అని, సౌమ్యుడు, స్నేహశీలి మంచి మనిషి మంచి వ్యక్తిత్వం ఎవరు ఏ పని అడిగిన వెంటనే చేసే వ్యక్తి అని ఇప్పటి వరకు ఆయన సేవలు అందించడం మంచిపరిణామం అని. ఈ సందర్భంగా కాకర్ల రఘురామయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల విద్యాశాఖ ఎంఆర్పీలు, మండల విద్యాశాఖాధికారులు, మండల ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దర్శి రూరల్ మండలంలో ఒక మద్యం షాపు లైసెన్సు పొందుటకు దరఖాస్తులు ఆహ్వానం



**దర్శి, నవంబర్ 3, ప్రభాతవార్త**
దర్శి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దర్శి రూరల్ మండలంలో ఒక మద్యం షాపు ఏర్పాటు చేసుకొనుటకుగాను లైసెన్స్ పొందుటకు అప్లికేషన్స్ ఆహ్వానిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఈనెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 12న ఉదయం 8 గంటలకు కలెక్టర్ సమక్షంలో ఒంగోలులోని ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందులాటరీ పద్ధతి ద్వారా మద్యం షాపుకు వచ్చిన అప్లికేషన్‌లను లాటరీ తీసి. అదే రోజు షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు. అప్లికేషన్ వేసే వ్యక్తులు రెండు లక్షలు రూపాయలు అప్లికేషన్ ఫీజు కింద చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇది తిరిగి ఇవ్వబడదు. అప్లికేషన్లు ఆన్‌లైన్‌లో గాని, ఆఫ్ లైన్‌లో గాని, హైబ్రిడ్ పద్ధతిలో గాని ఈనెల 10వ తేదీ సాయంత్రం 5గంటలకు సమర్పించవచ్చు అన్నారు. ఈ మద్యం షాపు యొక్క కాలపరిమితి 12-11-2025 నుండి 30-09-2026 వరకు ఉంటుందన్నారు. సదరు మద్యం షాపు యొక్క లైసెన్స్ ఫీజు పైన చెప్పిన కాలానికి రూ.65 లక్షల 54 వేల 167 రూపాయలు నిర్ణయించారు. ఈ లైసెన్సు ఫీజు ను ఆరు సమాన కిస్తీల్లో సమానంగా కట్టవచ్చును దర్శి ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరవు తెలిపారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**- హాజరు కాని కొన్ని శాఖల అధికారులు**




**దర్శి, నవంబర్ 3, ప్రభాతవార్త**
దర్శి సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీడీవో ఆఫీసులో జరిగింది. ఈ సందర్భంగా సమీక్ష సమావేశానికి గోళ్ళపాటి సుధారాణి అధ్యక్షత వహించి నిర్వహించారు. కొన్ని శాఖల అధికారులు హాజరై సంబంధించిన విషయాలపై మాట్లాడటం జరిగింది. కానీ సర్వసభ్య సమావేశానికి కొంత మంది అధికారులు దుమ్మా కొట్టారు. మొత్తంగా సర్వసభ్య సమావేశానికి తక్కువ మంది అధికారులు హాజరయ్యారు. ప్రజా ప్రతినిధులు కూడా అంతంత మాత్రంగా హాజరయ్యారు. మొత్తంగా దర్శి మండలంలోని కొన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు కూడా లోపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మండలంలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన చెంచులను ఆదుకోవాలి



**పుల్లలచెరువు, నవంబర్ 3, ప్రభాతవార్త**
మొంథా తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన చెంచులను ఆదుకోవాలని శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వెంకట శివ ప్రసాద్‌కు చెంచు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జా అంకారావు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంకారావు మాట్లాడుతూ ప్రకాశం, పల్నాడు, నంద్యాల జిల్లాల్లో తుఫాన్ కారణంగా చెంచు గూడెల్లో నివసిస్తున్న నిరుపేద చెంచు కుటుంబాలకు చెందిన పంట పొలాలు, ఇళులన నీట మునిగి నష్టం జరిగిందన్నారు. వెంటనే పరిశీలించాలని, చెంచులను ఆదుకోవాలని కోరారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల సతీమణి



**కొనకనమిట్ల, నవంబర్ 3, ప్రభాతవార్త**
గతంలో వివిధ ఆసుపత్రులలో చికిత్స చేయించుకుని ఆరోగ్యం మెరుగుపడిన మండలంలోని 11 మంది లబ్ధిదారులకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మీ మండల టీడీపీ నాయకులతో కలిసి సీఎం సహాయనిధి కింది మంజూరైన నగదు చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఇరుసలగుండం ఇరువురికి, తువ్వపాడు ఇరువురికి, చిన్నారికట్ల, వద్దిమడుగు ఇరువురికి, రేగుమానిపల్లి, సిద్ధవరం, పాతపాడు, కొనకనమిట్ల, నాగంపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఈ చెక్కులు అందజేశారు. మొత్తం 4,36,778ల నగదు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మూరబోయిన బాబురావు, వెలుగొండ ఆలయ మాజీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, మాజీ మండల టీడీపీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వరికూటి వెంకటరామిరెడ్డి, చిన్నారికట్ల, రేగడపల్లి సింగిల్ విండో అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహారావు, నాయకులు కందెర నాసరయ్య, కిలారి బొంతయ్య, ముప్పా కాటం రాజు, అంకాల రోశయ్య, వేంపాటి శ్రీకాంత్ రెడ్డి, పి.తిమోతి, పొనుగోటి వెంకటేశ్వరరెడ్డి, చిన్నారికట్ల నీటి సంఘం అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆయా గ్రామాల తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కొనకనమిట్ల ఎస్సీ కాలనీలో పారిశుధ్య పనులు



**కొనకనమిట్ల, నవంబర్ 3, ప్రభాతవార్త**
కొనకనమిట్ల ఎస్సీ కాలనీ(హరిజనవాడు)లో సోమవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ, ఈవోఆర్డీ శ్రీదేవి ల పర్యవేక్షణలో జేసీబీ ద్వారా పారిశుధ్యపనులు చేపట్టారు. కాలనీ నుంచి రెడ్డికుంట రోడ్డు మధ్యలో చెత్తాచెదారం, ఎరుకుప్పల తో రోడ్డు కుచించుకుపోయింది. దీంతో అపరిశుభ్రంగా తయారవడంతో పాటు మొంథా తుఫాన్‌కు వర్షపు నీరు పోయే వీలు లేక పొలాల్లో పడిన నీరు కాలువలో చేరి పలు గృహాలు మునిగిపోయాయి. అధికారులు కాలనీని సందర్శించి వర్షపు నీటిని బయటకి పంపించడం గురించి ప్రణాళిక సిద్దం చేశారు. అందులో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. వర్షపు నీరు పోయే వీలుగా కాలువ తీయడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొనుగోటి వెంకటేశ్వరెడ్డి, రెడ్డెం వెంకట కొండారెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నియోజక వర్గ స్థాయి విజేతలకు బహుమతులు ప్రధానం



**యర్రగొండపాలెం, నవంబరు 3, ప్రభాతవార్త**
రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన యర్రగొండపాలెంలోని యంఈఓ కార్యాలయ ఆవరణలో జరిగిన నియోజక వర్గ స్థాయివ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం బహుమతులు ప్రదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంఈఓలు ఆంజనేయులు, మస్తాన్ నాయక్, మల్లునాయక్‌లు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. రాజ్యాంగ దినోత్సవం రోజు జరిగిన వ్యాసరచన పోటీలలో నియోజక వర్గ స్థాయిలో విజేతలుగా నిలిచిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. పోటీలలో గెలుపొందిన యం నవదీప్ జడ్పీహైస్కూల్ తిపురాంతకం నుంచి,యల్ భవ్యశ్రీ జిహెచ్ ఎస్ యర్రగొండపాలెం, కె.నాగరాజు ఎపిఆర్ ఎస్ గణపవరం నుంచి గెలుపొందారు. నియోజక వర్గ స్థాయిలో నిలిచిన ఈ ముగ్గురు రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్ళనున్నారని యంఈఓ ఆంజనేయులు తెలిపారు.

# నేడు మండలంలో పవర్ కట్

**గిద్దలూరు రూరల్, నవంబర్ 3, ప్రభాతవార్త**
మండలంలోని సంజీవరాయునిపేట ఫీడర్ విద్యుత్ లైన్ మెయింటెనెన్స్ కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ డిఈఈ బి శేషగిరిరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంజీవరాయుని పేట ఫీడర్ విద్యుత్ లైన్ మైంటెనెన్స్ కారణంగా సంజీవరాయుని పేట, గడికోట, కొమ్మునూరు, వేములపాడు, ఎగ్గెన్నె పల్లె, తుమ్మళ్ళ పల్లె, దొడ్డం పల్లె, ఓబులాపురం, ఉయ్యాలవాడ, అంకనాం పల్లె, సూరేపల్లి, అదిమూర్తి పల్లె మరియు లింగాపురం గ్రామాలలో గృహ విద్యుత్ మరియు వ్యవసాయ విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయన తెలిపారు. విషయాన్ని గమనించి ప్రజలు, రైతులు విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

### శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానంలో

## తహశీల్దార్ ఆంజనేయరెడ్డి ప్రత్యేక పూజలు



**గిద్దలూరు, నవంబరు 3, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిద్దలూరు తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి చిక్కుడు శ్రీనివాసులు ఆలయ అర్చకులు అనీల్ శాస్త్రి తహశిల్దార్ ఆంజనేయరెడ్డి దంపతులకు సాదారంగా ఆహ్వానం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయనకు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. సోమవారం వేకువజాము నుండి భక్తులు ఆలయానికి చేరుకొని దీపారాధన వెలిగించి స్వామివారిని దర్శించుకున్నారు.

## ఏపి సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడుగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి



**మార్కాపురం, నవంబరు 3, ప్రభాతవార్త**
సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి నియమితులయ్యారు. సమాజ సేవలో ఆయన చేస్తున్న విశేష కృషిని గుర్తించి సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సంస్థ వారు అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. డాక్టర్ షేక్ మహబూబ్ వలి ప్రస్తుతం వైఎస్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, అలాగే ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా కూడా సేవలు అందిస్తున్నారు. సమాజంలో వివిధ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ, సేవా కార్యక్రమాల్లో ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ డాక్టర్ మహబూబ్ వలి దృఢ నిబద్ధత, సామాజిక సేవ పట్ల ఆయన నమ్మకం మాకు ఎంతో ప్రేరణ ఇచ్చాయి అన్నారు. ఆయన నేతృత్వంలో రాష్ట్రంలో ఒక మంచి సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని మేము విశ్వసిస్తున్నామని తెలిపారు. డాక్టర్ మహబూబ్ వలి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సంస్థవారికి ధన్యవాదాలు తెలియజేశారు. సమాజం అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈనెల 11వ తేదీన మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరగబోయే ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ మహబూబ్ వలి కి మధ్యప్రదేశ్ రాష్ట్ర గౌరవ పురస్కారంను కూడా సివిల్ పబ్లిక్ సర్వీస్ వెల్ఫేర్ సంస్థ తరపున ప్రదానం చేయనున్నారు.

## పెన్షన్ల మంజూరులో నూతన విధానంకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం



**రాచర్ల, నవంబర్ 3, ప్రభాతవార్త**
సామాజిక పెన్షన్లు మంజూరులో కూటమి ప్రభుత్వం నూతన విధానంకు శ్రీకారం చుట్టిందని రామాపురం సొసైటీ బ్యాంక్ చైర్మన్ భవనం పుల్లారెడ్డి అన్నారు. మండలంలోని ఎడవల్లి గ్రామానికి చెందిన మట్టిమల్ల దేవ సహాయం సామాజిక పెన్షన్ పొందుతూ మరణించగా అతని పెన్షన్ సొమ్మును అతని భార్య అయిన మార్థమ్మకు సోమవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 5 మందికి ఇలాంటి పెన్షన్ పొందే అవకాశం కలిగిందన్నారు. సామాజిక పెన్షన్ పొందుతున్న భర్త మరణిస్తే అతని పెన్షన్ అతని భార్యకు వెంటనే అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి విధానం లేదని ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నూతన విధానాన్ని ప్రవేశపెట్టారని పెన్షన్ పొందుతున్న భర్త చనిపోయిన వెంటనే ఆ పెన్షన్ సొమ్మును భార్యకు అందించేందుకు అవకాశం కల్పించిందన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, ప్రజలు గమనించాలని ప్రభుత్వానికి సహకరించి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శ్రీరామ్ రంగయ్య సచివాలయ సిబ్బంది పద్మజ లక్ష్మీకాంత్ రెడ్డి వీఆర్వేలు సురేష్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల సతీమణి





**కొనకనమిట్ల, నవంబర్ 3, ప్రభాతవార్త**
గతంలో వివిధ అనుబంధులతో చికిత్స చేయించుకుని ఆరోగ్యం మెరుగుపడిన మండలంలోని 11 మంది లబ్దిదారులకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మి మండల టీడీపీ నాయకులతో కలిసి సీఎం సహాయనిధి కింద మంజూరైన నగదు చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఇరసలగుండం ఇరువురికి, తువ్వపాడు ఇరువురికి, చిన్నారికట్ల, వద్దిమడుగు ఇరువురికి, రేగుమానిపల్లి, సిద్ధవరం, పాతపాడు, కొనకనమిట్ల, నాగంపల్లి గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ఒక్కొక్కరికి ఈ చెక్కులు అందజేశారు. మొత్తం 4,36,778రూ నగదు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మూరబోయిన బాబూరావు, వెలుగొండ ఆలయ మాజీ చైర్మన్ కందూరు కాశిరెడ్డి, మాజీ మండల టీడీపీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి,వరికూటి వెంకటరామి రెడ్డి, చిన్నారికట్ల, రేగడపల్లి సింగిల్ విండో అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్లురెడ్డి, కనరం నరసింహారావు, నాయకులు కందెన నారయయ్య, రెబ్బ భోంజయ్య, ముమ్మా కాటం రాజు, అంతాల రోశయ్య, వేంపాటి శ్రీకాంత్ రెడ్డి, పి.తిమోతి, పొనుగోటి వెంకటేశ్వర్లురెడ్డి, చిన్నారికట్ల నీటి సంఘం అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆయా గ్రామాల తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## 4న మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

**కొనకనమిట్ల, నవంబర్ 3, ప్రభాతవార్త**
పొదిలి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు ఈనెల 4న జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి దేవప్రసాద్ తెలిపారు. పొదిలి, దర్శి, కొనకనమిట్ల, మర్రిపూడి, దొనకొండ, కురిచేడు, మండలాలకు చెందిన విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా పాఠశాలకు సంబంధించిన టీమ్‌లు 10 గంటల కల్లా వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు కార్యక్రమం



**గిద్దలూరు, నవంబరు 3, ప్రభాతవార్త**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు కార్యక్రమాన్ని సోమవారం గిద్దలూరు నగర పంచాయతీలోని 9వ వార్డులో వైసిపి నాయకులు నిర్వహించారు. మార్కాపురం మాజీ శాసనసభ్యులు, గిద్దలూరు వైసిపి ఇన్‌చార్జ్ కె నాగార్జున రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు మున్సిపల్ వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ బాలిరెడ్డి ఆధ్వర్యంలో కోటిసంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసే విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కర్యదర్శి చేరెడ్డి శ్రీకాంత్, రైతు కమిటీ నాయకుడు నర్సింహారెడ్డి, 14వ వార్డు ఇన్‌చార్జ్ శ్రీనివాస్ ,పలుగుల నర్సింహారెడ్డి, సుబ్బారెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ మిత్రా రెడ్డి, 9వవార్డు ఇంచార్జ్ అద్దంకి శ్రీనివాసులు, 17వ వార్డు ఇన్‌చార్జ్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ పరిధిలో కుక్కల స్టెరిలైజేషన్ చర్యలు వేగవంతం







**మార్కాపురం, నవంబరు 3, ప్రభాతవార్త**
మార్కాపురం పురపాలక సంఘ పరిధిలో ఇప్పటివరకు 432 కుక్కలకు ఒంగోలు కేంద్రంలో స్టెరిలైజేషన్ (నిర్జనన) చేయించబడింది. అయితే ఒంగోలు సెంటర్ తాత్కాలికంగా మూసివేయబడిన నేపథ్యంలో మిగిలిన 368 కుక్కల స్టెరిలైజేషన్ కోసం సత్తెనపల్లిలోని బ్లూ క్రాస్ సొసైటీతో మాట్లాడి ఈ వారం లోపలనే ఆ కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేశారు. స్థానిక వెటర్నరీ విభాగం సహకారంతో అన్ని కుక్కలకు ఏఆర్‌వి (యాంటి రాబిస్ వాక్సిన్) వేయడం జరిగింది. ఇక సోమవారం నాగులవరం, పరిసర ప్రాంతాల నుండి ఒక పిచ్చికుక్క ప్రజలపై దాడి చేసి గాయాలు చేయడాన్ని గుర్తించడంతో, గాయపడిన వారిని వెంటనే మార్కాపురం ప్రభుత్వ తరలించి వైద్యం అందజేశారు. ఈ చర్యలు మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణ రావు పర్యవేక్షణలో జరిగాయి. అదేవిధంగా, పురపాలక సంఘ సిబ్బందిని టీములుగా ఏర్పాటు చేసి అగ్రెసివ్‌గా ఉన్న కుక్కలను గుర్తించి తగిన చర్యలు తీసుకునేలా సూచనలు ఇచ్చారు. ప్రజలు తమ ప్రాంతాల్లో పిచ్చి స్వభావం ఉన్న కుక్కలను గమనించిన వెంటనే, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్‌కు 77308 98016 నంబర్‌కు సమాచారం ఇవ్వవలసిందిగా తెలియజేశారు.

## శ్రీ కోటాసత్యమాంబ దేవాలయంలో 5న జ్వాలా తోరణం



**కంభం, నవంబరు 3, ప్రభాతవార్త**
కార్తీక మాసం శుభ సందర్భంగా ఈనెల 5వ తేదీ అనగా బుధవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని సాయంత్రం 6 గంటలకు కంభం పట్టణంలోని శ్రీ కోట సత్యమాంబా దేవి ఆలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ కోట సత్యమణికేశ్వర స్వామి ఆలయం ముందు జ్వాలాతోరణం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుందని ఆలయ ధర్మకర్త కస్సెట్టి రమణ స్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున భక్తులు ఈ జ్వాలాతోరణం కార్యక్రమంలో విరివిగా పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి ఆ పరమశివుని ఆశీస్సులు పొందవలసిందిగా ఆయన కోరారు.

## భారత మహిళా క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన అప్పిశెట్టి



**గిద్దలూరు, నవంబరు 3, ప్రభాతవార్త**
భారత మహిళా క్రికెట్ జట్టు వరల్డ్ కప్ సాధించిన శుభ సదర్భంగా జట్టు సభ్యులందరికీ భారతీయ జనతాపార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ సోమవారం ఒక ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉదయ శంకర్ మాట్లాడుతూ భారత మహిళా జట్టు వరల్డ్ కప్ పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిందని అన్నారు. సమాజంలో మహిళలను తక్కువగా చూడడం, కనీస గుర్తింపు కూడా ఇవ్వకపోవడం, చిన్న పొరపాటు చేసినా విమర్శలు, ఎగతాళి చేసేవారికి తమ సత్తా ఏంటో భారత మహిళా జట్టు నిరూపించిందన్నారు. పురుషులతో పోలిస్తే వనరులు, మౌలిక సదుపాయాలు చాలా తక్కువగా ఉండడం, కుటుంబ, సామాజిక అడ్డంకులను దాటుకొని, నిత్యం విమర్శలను ఎదుర్కొని వారు ఈ స్థాయికి చేరుకోవడం గొప్పవిషయమన్నారు. అన్ని అడ్డంకులను ధైర్యంగా ఎదుర్కొని గెలిచామని తమ ప్రదర్శనతో గట్టిగా నిరూపించారన్నారు. వారి పట్టుదల, నిస్వార్థమైన దేశభక్తితో కూడిన ఆట వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైంది ఆయన అన్నారు. ఈ విజయం దేశంలోని ప్రతి అమ్మాయి కలకి, ప్రతి క్రీడాకారిణి త్యాగానికి లభించిన గొప్ప గౌరవం అన్నారు. ఇది నిజంగా మనమంతా గర్వించదగ్గ, భావోద్వేగానికి లోనయ్యే అద్భుతమైన క్షణమని అప్పిశెట్టి ఉదయ్ శంకర్ అన్నారు.

# పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి

**- ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి**



**హనుమంతునిపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలసాని కోటయ్య స్థానిక నాయకులతో కలిసి పార్టీ కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మరోసారి పదవి వచ్చేలా కృషి చేసినందుకు జ్ఞాపికను అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాలసాని కోటయ్యను ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. పార్టీకి కష్టపడి పని చేసిన కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ ఎప్పుగు గుర్తిస్తుందని, పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, తాతపూడి బుజ్జి, దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, యలనాటి చిన్న కోటయ్య, బలసాని నిఖిలేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొనకనమిట్ల ఎస్సీ కాలనీలో పారిశుధ్య పనులు



**కొనకనమిట్ల, నవంబర్ 3, ప్రభాతవార్త**
కొనకనమిట్ల ఎస్సీ కాలనీ(హరిజనవాడు)లో సోమవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ, ఈవోఆర్డీ శ్రీదేవి ల పర్యవేక్షణలో జేసీబీ ద్వారా పారిశుధ్యపనులు చేపట్టారు. కాలనీ నుంచి రెడ్డికుంట రోడ్డు మధ్యలో చెత్తాచెదారం, ఎరుకుప్పల తో రోడ్డు కుచించుకుపోయింది. దీంతో అపరిశుభ్రంగా తయారవడంతో పాటు మొంథా తుఫాన్‌కు వర్షపు నీరు పోయే వీలు లేక పొలాల్లో పడిన నీరు కాలువలో చేరి పలు గృహాలు మునిగిపోయాయి. అధికారులు కాలనీని సందర్శించి వర్షపు నీటిని బయటకి పంపించడం గురించి ప్రణాళిక సిద్దం చేశారు. అందులో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. వర్షపు నీరు పోయే వీలుగా కాలువ తీయడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొనుగోటి వెంకటేశ్వరరెడ్డి, రెడ్డెం వెంకట కొండారెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# భూపతిపల్లిలో శనగ విత్తనాల పంపిణీ...





**మార్కాపురం, నవంబర్ 3, ప్రభాతవార్త**
భూపతిపల్లి పంచాయతీ పరిధిలోని మిట్టమీదేపల్లి గ్రామంలో సోమవారం మండల వ్యవసాయ అధికారి కె బుజ్జి బాయి ఆధ్వర్యంలో శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కె.బుజ్జిబాయి మాట్లాడుతూ శనగ విత్తనాలను విత్తే ముందు ప్రతి రైతు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రతి కిలో విత్తనానికి 10 గ్రాముల ట్రైకోడెర్మా విరిడి పొడి మరియు 3గ్రాముల థైరామ్ లేదా కాప్టాన్ లేదా 2.5గ్రాముల కార్బండెజిం కలిపి శుద్ధి చేయాలి. అలాగే 1.5గ్రాముల విటావాక్స్ పౌడర్ ఉపయోగించవచ్చునని తెలిపారు. ముందుగా శిలీంద్రనాశిని, తరువాత ట్రైకోడెర్మాను ఉపయోగించాలని తెలిపారు. అలాగే ఆమె రైతులకు సూచిస్తూ శనగను మొదటిసారి సాగు చేస్తున్నప్పుడు 200గ్రాముల రైజోబియం కల్చర్ ను 300మి.లీ. 10 బెల్లం ద్రావణంలో కలిపి 8కిలోల విత్తనాలకు పట్టించాలని సూచించారు. శిలీంద్రనాశినితో శుద్ధి చేసిన విత్తనాలను నీడలో ఆరబెట్టి తరువాత రైజోబియం కల్చర్‌తో మేళవించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలువురు రైతులు పాల్గొని శనగ విత్తనాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మిట్టమీదేపల్లి సొసైటీ అధ్యక్షుడు గోలమారు నాసర్ రెడ్డి, స్టేట్ కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాకర్ల శ్రీనివాసులు, మార్కాపురం సొసైటీ ప్రెసిడెంట్ జవ్వాజీ రామాంజనేయులు రెడ్డి, స్టేట్ టిఎన్‌టియూసి సెక్రటరీ దూదేకుల మస్తాన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాకం అబ్రహం, డీలర్లు పరమేశ్వర్ రెడ్డి, ఖాసీం భాషా తదితర నాయకులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీలో ప్రతిభ చాటిన గాయం వర్షిత

**- రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు ఎంపిక**





**మార్కాపురం, నవంబరు 3, ప్రభాతవార్త**
రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీలలో తర్లుపాడు మండలం కలుజువ్వాలపాడు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గాయం వర్షిత అద్భుత ప్రతిభ కనబర్చింది. ఉపవిద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీల్లో వర్షిత పాల్గొని, క్విజ్ పోటీలో మొదటి బహుమతి సాధించింది. ఈ విజయం ద్వారా ఆమె మార్కాపురం నియోజకవర్గం తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు ఎంపిక అయ్యింది. విద్యార్థిని విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలకపాటి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు ఆమెను అభినందించారు. విద్యార్థినీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఉపవిద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాస రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, తర్లుపాడు, కొనకలమిట్ల, పొదిలి మండలాల విద్యాశాఖ ప్రతినిధులు, స్థానిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కాలనీలో వరద నీరు నిల్వతో ఆవేద్య చెందుతున్న కాలనీ ప్రజలు

**- కాలువ మూసుకుపోయి చెరువుకు నీరు చేరక ఇబ్బందులు**

**- ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విన్నపం**







**మార్కాపురం, నవంబర్ 3, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని భగత్ సింగ్ కాలనీలో ఇటీవల కంభం చెరువు నుంచి మార్కాపురం చెరువుకు వచ్చే వరద నీరు కాలువల ద్వారా సరైన రీతిలో వెళ్లకపోవడం వలన కాలనీలో భారీగా నీరు నిలిచిపోయిందని స్థానిక కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో సుమారు 100కు పైగా ఇళ్లు ప్రభావితమవగా కొన్ని ప్రాంతాల్లో నాలుగు అడుగుల మేర నీరు నిలిచిపోయి దుర్వాసనతో పాటు మురికి చెత్తాచెదారం పేరుకుపోయి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మార్కాపురం చెరువుకు వెళ్లే సప్లై కాలువ కట్టపై అక్రమ నిర్మాణాలు, నివాసాలు ఏర్పడటం వల్ల నీటి ప్రవాహం పూర్తిగా ఆగిపోయిందని వాసులు పేర్కొన్నారు. ముత్రాశి కాలనీ బ్రిడ్జి నుంచి చెరువువరకు దాదాపు ఒక కిలోమీటరు మేర చెత్త, మురికి నీరు పేరుకుపోవడం వలన చెరువుకు నీరు చేరడం లేదని తెలిపారు. అదనంగా, చెరువులో కంప చెట్లు విపరీతంగా పెరిగిపోవడం, పూడిక పేరుకుపోవడం వల్ల కూడా నీటి నిల్వ దెబ్బతింటోందని స్థానికులు తెలిపారు. వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని, చెరువులో పూడిక, చెత్త తొలగించాలని, కంప చెట్లు తీయాలని, అక్రమ నివాసాలపై తగిన చర్యలు చేపట్టాలని భగత్ సింగ్ కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు.

## బేస్తవారిపేటకు చెందిన వ్యక్తికి అరుదైన గౌరవం

**- పట్టభద్రుల సభలో పిహెచ్‌డి డిగ్రీ అందుకున్న డాక్టర్ మల్లిఖార్జున (మల్లు)**



**బేస్తవారిపేట, నవంబరు 3, ప్రభాతవార్త**
బేస్తవారిపేట మండలంలోని పాపాయిపల్లి గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన కాటమాల బాల చెన్నయ్య, రాహేళమ్మ కుమారుడు డాక్టర్ కాటమాల మల్లికార్జున (మల్లు)కు శనివారం వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్ర ప్రదేశ్ విశ్వవిద్యాలయం నందు నిర్వహించిన ఐదవ పట్టభద్రుల సభలో పిహెచ్‌డి డిగ్రీని అందుకున్నారు. ఈ సందర్భంగా పిహెచ్‌డి అందుకున్న డాక్టర్ కాటమాల మల్లిఖార్జున (మల్లు) మాట్లాడుతూ తల్లిదండ్రులు, బంధువులు, విద్యా సంస్థల మద్దతుతో ఈ విజయం సాధించడం ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ గౌరవం బేస్తవారిపేట ఎస్సీ కాలనీకి చెందిన వ్యక్తికి రావడంతో కాలనీ ప్రజలు అందరూ ఆయనకు హృదయపూర్వకంగా అభినందించారు. డాక్టర్ మల్లికార్జున (మల్లు) సమాజానికి ఆదర్శంగా నిలిచి ఆయన విజయంతో యువతకు ఉన్నత విద్యలో ముందుకు సాగేందుకు ప్రేరణ లభిస్తుందని పలువురు కొనియాడారు.

## అనుములపల్లిలో మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా కార్యక్రమం



**రాచర్ల, నవంబర్ 3, ప్రభాతవార్త**
మండలంలోని అనుములపల్లి గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు భవనాసి వెంకట రామాంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంట స్వదేశీ (మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా) అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ రాష్ట్ర జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంటింటికి తిరిగి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజలకు తెలియజేశారు. బూత్ కమిటీలు నియామకం పార్టీలోకి నూతన వ్యక్తుల ఆహ్వానం, కేంద్రం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు తెలియజేయడం అధికారులను కలవడం, కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూదేకుల మహేష్ గిద్దలూరు పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరరావు ఖాదర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక మాసం ప్రత్యేక పూజలు





**రాచర్ల, నవంబర్ 3 ,ప్రభాతవార్త**
కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా మండలంలోని శివాలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. మండలంలోని రామాపురం గ్రామ సమీపంలోగల శ్రీ సిద్ధి భైరవేశ్వర ఆలయం, సత్యవోలు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయం, అక్కపల్లి గ్రామ సమీపంలోని శ్రీ కనక సురబేశ్వర కోన, రాచర్లలోని శ్రీ రామలింగేశ్వర ఆలయాల్లో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలను వెలిగించి స్వామివార్లను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల సందర్భంగా ఆయా ఆలయాల పెద్దలు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక పూజలు సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు చేశారు.

Main tab page 6_Main tab page 6.qxd 11/4/2025 12:20 AM Page 1



## మహాకుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

**పామూరు, నవంబర్ 3, ప్రభాతవార్త**





పామూరు విరాట్ నగర్ నందు వేంచేసి ఉన్న శ్రీ గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థాన మహా కుంభాభిషేక మహోత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేకువజాము నుంచే ఆలయ అర్చకులు గణపతి పూజ, హోమాలు, స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూర్ణాహుతి హోమం, స్వామివారి పూజలో పాల్గొన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. విచ్చేసినటువంటి భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. స్వామివారి కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పోలీసు సిబ్బందికి ఆలయ కమిటీ వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ చిలకపాటి మధు, ప్రకాశం జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన, పామూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నొస్సం నాగేంద్ర చారి, ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం అధ్యక్షురాలు వినుకొండ శ్యామల, పామూరు మండల టీడీపీ అధ్యక్షులు బొల్లా నరసింహారావు, మాజీ టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు పందిటి హరీష్, పామూరు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థాన చైర్మన్ దొరసానచారి, దేవస్థాన గౌరవ అధ్యక్షుడు రామాచారి, మాజీ విశ్వబ్రాహ్మణ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెరమన విజయ్ కుమార్ చారి, దేవస్థాన కమిటీసభ్యులు పెనువర్తి రాజా, సుకేష్, శివ, బాల బ్రహ్మాచారి, బాలబ్రహ్మం, శేఖర్, ప్రసాద్, విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు, పామూరు మండల ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సిఐ సుబ్బరాజు

**అద్దంకి, నవంబరు 3 ప్రభాతవార్త**



అద్దంకి మండలంలోని మణికేశ్వరం గ్రామంలో శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 5వ తేదీన కార్తీక పౌర్ణమిని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ బందోబస్తు ఏర్పాట్లను అద్దంకి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బరాజు సోమవారం పరిశీలించారు. ఆలయ పరిసరాలు , క్యూలైన్లు, ప్రసాద వితరణ, పార్కింగ్, స్నాన ఘట్టాలు మొదలగు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ సహాయక చర్యల్లో ఉత్తమ విధులు నిర్వహించినందుకు సీఎం చంద్రబాబు చేతులు మీదుగా మొంథా సైక్లోన్ ఫైటర్ అవార్డు అందుకున్న నేపథ్యంలో దుశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు షేక్ కరిముల్లా, అంజయ్య, ఆదినారాయణ,బలరామిరెడ్డి,ఈవో వాసు వున్నారు.

## రేపు కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయంలో విశేష పూజలు

**కొరిశపాడు, నవంబరు 3 ప్రభాతవార్త**



మండలంలోని బొడ్డువాని పాలెం గ్రామంలో వేంచేసి వున్న శ్రీ గంగా పార్వతీ సమేత భవ్య లింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం విశేష పూజలు వైభవంగా జరుగుతాయని పూజారి రవికిరణ్ తెలియజేశారు ఉదయం ఐదు గంటల నుంచి స్వామివారికి మహన్యాస పూర్వక పంచామృత అభిషేకములు జరుగుతాయి అన్నారు. గ్రామానికి చెందిన భీమనాదం శివారెడ్డి దంపతులు దేవతా మూర్తులకు అలంకరణకై పూలు వస్త్రములు సమర్పిస్తారన్నారు. దాతలు ఎవరైనా ఉంటే దేవాలయానికి వచ్చి వారి విరాళములు తెలియచేయవచ్చు అన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా వేకువజామునే భక్తులు దేవస్థానం కి విచ్చేసి అభిషేక అర్చనాది కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపా కటాక్షములకు పాత్రులు కావలసిందిగా ఆయన కోరారు.

## హత్యాయత్నం కేసులో నిందితునికి జైలు శిక్ష

**కొరిశపాడు, నవంబరు 3, ప్రభాతవార్త**

హత్యాయత్నం కేసులో నిందితునికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ అద్దంకి కోర్టు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి వెంకట నాగలక్ష్మి సోమవారం తీర్పును వెలువరించారు. కొరిశపాడు ఎస్సై సురేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కృష్ణంరాజు వారి పాలెంగ్రామానికి చెందిన మోదుగుల సోమిరెడ్డి అదే గ్రామానికి చెందిన భవనం చిన్నారెడ్డిని 2020 మే నెలలో దాడి చేసి గాయపరిచాడు. చిన్నారెడ్డి ఫిర్యాదు మేరకు అప్పటి కొరిశపాడు ఎస్సై ప్రస్తుతం ఖమ్మం సీఐగా పనిచేస్తున్న కే మల్లికార్జునరావు కేసు నమోదు చేసి నిందితుని రిమాండ్కు పంపించారు. ఇన్వెస్టిగేషన్ అధికారులు ఆ కేసు వివరాలు తెలియజేసిన ఆధారాల మేరకు కేసును పకడ్బందీగా దర్యాప్తు చేశారు. ఆ కేసు గురించి సోమవారం న్యాయమూర్తి తమతుది తీర్పును వెలువరించారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పి మొయిన్ ఆధ్వర్యంలో అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, కొరిశపాడు ఎస్సై సురేష్ బాబు కోర్టు కానిస్టేబుల్ ఆనంద్ వేగవంతంగా పకడ్బందీగా దర్యాప్తు జరిపి నిందితులకు శిక్ష పడేలా కృషి చేశారు. వారిని ఉన్నతాధికారులు అభినందించారు.

## 100 మంది విద్యార్థులకు ఇంటెలెక్టు కంపెనీ ఆధ్వర్యంలో రూ.లక్ష పంపిణీ

**సంతనూతలపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త**



ఇంటెలెక్ట్ కంపెనీ చెన్నై వారి ఆధ్వర్యంలో ఉల్లాస్ ట్రస్టు ద్వారా సంతనూతలపాడు మండలంలోని 10 ఉన్నత పాఠశాలలో మొత్తం 100 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున లక్ష రూపాయలను పంపిణీ చేశారు. ఉల్లాస్ సంస్థ ప్రతినిధులు ఎన్.శిరీష, ఎం.దిలీప్ ఈ సందర్భంగా సంతనూతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పాఠశాల రెగ్యులర్గా హాజరయ్యే మెరిట్ ఐదు స్థానాల్లో ఉన్న 9 మరియు 10వ తరగతి విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. సంస్థ ప్రతినిధులను మండల విద్యాశాఖ అధికారి డి.వెంకారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.ప్రమోద, రుద్రవరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని అభినందన తెలియజేశారు.

## మంచితనానికి ముద్రవేసిన మనిషి
## తిరువీధి వెంకటస్వామి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం

**పామూరు, నవంబర్ 3, ప్రభాతవార్త**



కనిగిరి నియోజకవర్గంలోని పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో దివంగత తిరువీధి వెంకటస్వామి 5వ వర్ధంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, వినమ్రంగా నివాళులర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామంలోని జరిగేనేని నగర్, పోతవరం, జంగాలపల్లె, అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, విద్యార్థినులకు తినుబండారాలు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని తిరువీధి హజరత్, దారపనేని నరసింహానాయుడు ఆధ్వర్యంలో తిరువీధి వెంకటస్వామి జ్ఞాపకార్థంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరువీధి వెంకటస్వామి గ్రామంలో సౌమ్యస్వభావం, అందరితో సమానంగా మెలగడం, అజాతశత్రుత్వం వంటి విశిష్ట గుణాలతో ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారు. గ్రామ అభివృద్ధి, సామాజిక సమైక్యత ఆయన చేసిన కృషి ఎప్పటికీ మర్చిపోలేనిది అని స్మరించారు. గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ తిరువీధి వెంకటస్వామి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం ఆయన స్ఫూర్తిని నిలబెడుతోందని అభిప్రాయపడ్డారు.

## అన్నంలో అనురాగం- స్నేహహస్తం సంతృప్తి సప్తాహం

**కనిగిరి, నవంబర్ 3, ప్రభాతవార్త**



కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్ఫూర్తిదాయకమైన ఉచిత భోజన వసతి కార్యక్రమం జరిగింది. మానవతా మూర్తులైన ట్రస్టు సభ్యులు ప్రేమతో వండిన భోజనాన్ని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి బంధువులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, నిరాశ్రయులు, మతిస్థిమితం లేని వృద్ధులు వంటి వందల మందికి అందజేశారు. ట్రస్టు అధ్యక్షుడు సుధీర్ బాబు మాట్లాడుతూ ఆకలిని తీర్చడం లేదని కేవలం సేవ కాదు, అది మనసు నుండి వచ్చే మానవత్వం. ప్రతి సోమవారం గర్భిణీ స్త్రీలు, డయాలసిస్ చేయించుకునే రోగులు, పేద ప్రజలకు మా వంతు సహాయం అందించడం ఆనందంగా ఉంది. ఇది కర్తవ్యమే గాక, ఆత్మసంతృప్తినిచ్చే పుణ్యకార్యం అని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు మీరా మొహిద్దిన్, ఇతర సేవా స్ఫూర్తి గల సభ్యులు పాల్గొని భోజనం పంపిణీ చేశారు. ప్రతి పళ్లెంలో కనిపించిన ప్రేమ, ప్రతి చిరునవ్వులో ప్రతిబింబించిన సంతృప్తి ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తెచ్చింది.సమాజంలో మానవతా విలువలు పెంపొందించడంలో స్నేహహస్తం చారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవ ప్రజల్లో విశేషంగా ప్రశంసలు అందుకుంది.

## దాతృత్వం చాటుకున్న నీలిశెట్టి చెన్నకేశవులు

**- ప్రభుత్వ ఆసుపత్రికి రూ.15వేల బెడ్ అందజేత**

**కనిగిరి, నవంబర్ 3, ప్రభాతవార్త**



కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి స్ఫూర్తితో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి దాతృత్వం చాటుకున్నారు. నీలిశెట్టి చెన్నకేశవులు తన భార్య నీలిశెట్టి పద్మావతి జ్ఞాపకార్థంగా రూ.15వేలు విలువైన బెడ్ను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్ర మంలో వైద్యాధికారి డాక్టర్ వి.తిరుపతిరెడ్డి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ రహిమాన్, హెడ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు. సమాజ సేవా భావాన్ని ప్రతిబింబించే ఈ విరాళం స్థానికుల ప్రశంసలు అందుకుంది.

## గంజిగుంట శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

**కనిగిరి, నవంబర్ 3, ప్రభాతవార్త**



కనిగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడిగా గంజికుంట శ్రీనివాసులను నియమించడంతో సోమవారం పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు క్లస్టర్ ఇన్చార్జి బజాజ్ ఓబుల్రెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, ముచ్చుమూరి చెంచిరెడ్డి, పిచ్చల శ్రీనివాసరెడ్డి,కనిగిరి మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, తెలుగు యువత అధ్యక్షుడు అచ్చాల రవి, ఉపాధ్యక్షుడు పోలంరెడ్డి రామకృష్ణారెడ్డి, తెలుగు యువత కార్యదర్శి మోహన్ మురళి ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన గంజిగుంట శ్రీనివాసులు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నాయకత్వంలో పార్టీ ఉన్నతికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదారులకు పారదర్శకంగా అందించడంలో బీసీలకు వెన్నుముకగా నిలబడి పార్టీకి సేవ చేస్తానన్నారు.

## రోడ్డు ఆక్రమణలు తొలగింపుకు ఎమ్మెల్యే ఉగ్ర ఆదేశం

**కనిగిరి, నవంబర్ 3, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలో వాహనాల రద్దీ తగ్గి ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు రోడ్డు ఆక్రమణలు తొలగించాలని సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. క్లబ్ రోడ్ నుండి కీర్తి మెడికల్ వరకు ఉన్న లింక్ రోడ్డును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డుపై ఉన్న ఆక్రమణలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా లింక్ రోడ్లను పూర్తిగా క్లియర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ కమీషనర్ పిల్లి కృష్ణమోహన్రెడ్డి, టీపీఎస్ చేబ్రోలు సువర్ణ కుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, సచివాలయ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మహిళల క్రికెట్ జట్టుకు దద్దాల నారాయణ అభినందనలు

**కనిగిరి, నవంబర్ 3, ప్రభాతవార్త**




ఐసీసీ ఉమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ 2025 ఫైనల్స్లో భారత మహిళల జట్టు విజయం సాధించడంపై కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ సోమవారం హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఫైనల్లో వారి ప్రదర్శన గొప్ప నైపుణ్యం, ఆత్మవిశ్వాసం నెగ్గిందన్నారు. టోర్నమెంట్ అంతటా జట్టు అసాధారణమైన జట్టు కృషిని, పట్టుదలను ప్రదర్శించిందని కొనియాడారు. వారి అద్భుతమైన విజయానికి దేశం మొత్తం గర్వంగా నిలుస్తుందని పేర్కొన్నారు. దశాబ్దాల కల నెరవేరినందుకు మొత్తం మహిళా జట్టుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మహాదాత కర్ణుడు - స్ఫూర్తిదాయక గాథతో చిన్నారులకు అవగాహన

**కనిగిరి, నవంబర్ 3, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలోని కాకి పిచ్చుక పాఠశాలలో చిన్నారులకు మహాభారతంలోని ప్రముఖ వీరుడు మహాదాత కర్ణుడు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కర్ణుడు మహాభారతంలో సూర్యుని అంశంగా జన్మించిన యోధుడని, దానశూరులలో అగ్రగణ్యుడని తెలిపారు. కర్ణుడు కుంతీదేవికి సూర్యుని అనుగ్రహంతో జన్మించి, రాధ– అతిరథుల దత్తపుత్రుడిగా పెరిగాడని, అందుకే రాధేయుడుగా ప్రసిద్ధి పొందినట్లు విద్యార్థులకు వివరించారు. ద్రోణాచార్యుడు విద్యనిచ్చేందుకు నిరాకరించినప్పటికీ, పరశురాముని వద్ద అస్త్రవిద్యలో ప్రావీణ్యం సాధించిన కర్ణుడి పట్టుదల విద్యార్థులకు ఆదర్శమని ఆయన అన్నారు. కర్ణుడి దానశీలత, ధైర్యం, నిజాయితీ, త్యాగస్ఫూర్తి ప్రతీ ఒక్కరికి స్ఫూర్తిదాయకమని, తానికున్న సహజ కవచ కుండలాలను ఇంద్రుడికి దానం చేయడం అతని మహాదాతృత్వానికి నిదర్శనమని గుర్తు చేశారు. కురుక్షేత్ర యుద్ధంలో ధైర్యంగా పోరాడిన కర్ణుడు, తన జీవితం మొత్తం సమాజంలోని తక్కువ స్థానంలో పుట్టినవాడన్న అవమానాన్ని ఎదుర్కొంటూ స్వాభిమానానికి ప్రతీకగా నిలిచాడని ఆయన వివరించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తుఫాన్ బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

**టంగుటూరు, నవంబర్ 3, ప్రభాతవార్త**

మండలంలోని కారుమంచి గ్రామంలో ఈ మధ్య మొంథా తుఫాన్ కారణంగా ఇబ్బందులు పడ్డ బాధితులకు బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నిత్యవసర వస్తువులు, బియ్యం, కందిపప్పు, నూనె పంపిణీ చేయడం జరిగింది. ఎస్సీ కాలనీలో తుఫాన్ కారణంగా ఇబ్బందులు పడ్డ వారికి మేమున్నామనే భరోసా కల్పిస్తూ కూటమి పార్టీ నాయకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు చిల్లర సురేష్బాబు, బీజేపీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు టంగుటూరుకు చెందిన బెల్లం కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మండలంలోని జయవరం గ్రామానికి చెందిన మల్లవరపు కృష్ణారెడ్డి, జనసేన నాయకులు మల్లెల చెంచయ్య, కారుమంచి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు కాపా శ్రీనివాసరెడ్డి, చింతా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు

**- తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు లూనా జాబిన్**

**పామూరు, నవంబర్ 3, ప్రభాతవార్త**



మన భారతీయ సాంప్రదాయాలలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని, మహిళలు ఏ అంశంలోనూ తక్కువ కాదని భారతీయ మహిళ క్రికెట్ జట్టు నిరూపించిందని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు లూనా జాబిన్ అన్నారు. ఈ సందర్భంగా లూనా జాబీన్ మాట్లాడుతూ మహిళలు వన్ డే వరల్డ్ కప్ అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శనతో సమిష్టిగా రాణించి ఫైనల్లో గొప్ప విజయాన్ని కైవసం చేసుకొని చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెట్ జట్టుకు లూనాజబీన్ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. భారతీయులందరూ ఈ ప్రదర్శన చూసి పులకించిపోయారు. ప్రపంచానికి భారత మహిళ శక్తి ఏమిటో చాటి చెప్పిన శుభ సందర్భం. దేశ మహిళా క్రికెట్ రాబోయే రోజుల్లో ఓ మేలి మలుపు తిరగడానికి ఈ అద్భుత విజయం పని చేస్తుంది. రాబోయే రోజుల్లో ఈ విజయం పరంపర కొనసాగాలని కోరుకుంటూ కెప్టెన్ హర్మాన్ ప్రీత్ కౌర్కు, మిగతా జట్టు సభ్యులకు నా అభినందనలు తెలియజేస్తున్నానని జాబిన్ అన్నారు.

## ఎస్టీ కాలనీలో నిత్యవసర వస్తువులు పంపిణీ

**నాగులుప్పలపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన ఎస్టీ కాలనీని జనసేన నాయకులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులకు నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మార్కెట్ యార్డు డైరక్టర్ కొనిజేటి ధనుష్, పల్లపోతు సాయి చరణ్, గట్టుపల్లి శివ, సాయి కిరణ్, నవీన్, సాదిక్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

## వీరయ్య చౌదరిపై నిందారోపణలు చేసిన వారిని చట్టపరంగా శిక్షించాలి

**నాగులుప్పపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త**



దివంగత టీడీపీ నేత నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరిపై నిందారోపణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వీరయ్య చౌదరి సతీమణి ముప్పవరపు సుచిత్ర చౌదరి ఆమె బంధువులు సోమవారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్రాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ ఒక టీవీ ఛానెల్ డిబేట్లో రాష్ట్ర కాపు సంఘం నాయకులు దాసరి రాము దివంగత వీరయ్య చౌదరికి కోటి రూపాయలు ప్రభుత్వం ఇచ్చినట్లు ఆరోపించడం సరికాదన్నారు. అదేటి టీవీకి సంబంధించిన డిబేట్లో వైసీపీ రాష్ట్ర నాయకులు బొమ్మూరు కనకారావు ఒంగోలు మండలం చింతయగారిపాలెంలో వీరయ్య చౌదరి ప్రత్యకంగా శిబిరం ఏర్పాటు చేసి నకిలీ మద్యం తయారు చేసేవాడని అక్కడ సహచరులతో విభేదాలు వచ్చిన కారణంగానే వీరయ్య చౌదరిని హత్య చేయడం జరిగిందని చెప్పడం తమ ప్రతిష్ఠకు భంగం కలిగించిడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వారిద్దరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సుచిత్ర సోదరి ఆమె బంధువులు ఎస్పీని కోరారు.

## అద్దంకి నియోజకవర్గ స్థాయి రాజ్యాంగ దినోత్సవ పోటీ విజేతలు

**అద్దంకి, నవంబరు 3 ప్రభాతవార్త**



అద్దంకి మండల విద్యా విద్యా వనరుల కేంద్రంలో అద్దంకి మండల విద్యాశాఖ అధికారి కెవి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొమ్మనంపాడు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో మండల స్థాయి రాజ్యాంగ దినోత్సవ పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీ నుంచి ముగ్గురిని, వక్తృత్వం పోటీ నుండి ముగ్గురిని ఎంపిక చేశారు. ఈ ఆరుగురికి క్విజ్ నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలో జేపంగులూరు మండలం బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎన్ యాస్మిన్ ప్రధమ స్థానం, జడ్పిహెచ్ఎస్ కొండమంజూలూరు విద్యార్థి కె. జఘణ్య ద్వితీయ స్థానం, జడ్పిహెచ్ఎస్ పెద అంబడిపూడి విద్యార్థిని కె. గీతికా మాధురి తృతీయ స్థానం సాధించారు ఈ ముగ్గురిని రాష్ట్ర స్థాయికి పంపిస్తారు. రాష్ట్ర స్థాయిలో ఒక్కరిని ఎంపిక చేసి స్టూడెంట్ ఎమ్మెల్యే గా వీరిచేత రాజ్యాంగ దినోత్సవం రోజు నవంబర్ 26 న అసెంబ్లీ నిర్వహిస్తారు.ఈ పోటీలకు అద్దంకి సాహితీ కౌముది అధ్యక్షులు శ్రీ పుట్టాంరాజు శ్రీరామ చంద్ర మూర్తి, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ బుచ్చిబాబు, జడ్పిహెచ్ఎస్ గొరకాయపాలెం ప్రధానోపాధ్యాయిని లక్కరాజు సుజాతలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జే పంగులురు మండల విద్యాశాఖాధికారి బి వీరాంజనేయులు, బల్లికురవ మండల విద్యాశాఖాధికారి కె. రమేష్ పాల్గొన్నారు. విజేతలను అధికారులు, న్యాయ నిర్ణేతలు అభినందించారు.

## రోటరీ క్లబ్ఆఫ్ సింగరకొండ..అద్దంకి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

**అద్దంకి, నవంబరు 3 ప్రభాతవార్త**



రోటరీ క్లబ్ఆఫ్ సింగర కొండ అద్దంకి ఆధ్వర్యంలో, అద్దంకి పాత దరిశి రోడ్ లోని ఎస్టీకాలనీ 16 కుటుంబ వాసులకు ముద్దపాటి శ్రీనివాసరావు (టీచర్ )సౌజన్యంతో దుప్పట్లు పంపిణీ చేశారు. ముద్దపాటి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా పేదలకు దుప్పట్లు వితరణ చేసినందుకు అధ్యక్షులు పూర్ణ చంద్రరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్రరావు, సెక్రటరీ అళహరి హరి ప్రసాద్, రోటరీ సభ్యులు చప్పిడి వీరయ్య, వూటుకూరి రామకోటేశ్వరరావు, పువ్వాడ రామకోటేశ్వరరావు, అద్దంకి లేవీ ప్రసాద్, షేక్ మహమ్మద్ రఫీ, అంజాద్ భాష, చిన్ని కామేశ్వరరావు, ఈటిఎల్ శ్రీనివాసాయ, శ్రీధర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ్ కుమార్ను సత్కరించిన శివపార్వతి

**సంతనూతలపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త**



ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ నూతన తెలుగు మహిళ అధ్యక్షురాలు గంగుల శివపార్వతి తదితరులు మర్యాదపూర్వకంగా విజయ్ కుమార్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ కేవీ శ్రీలత, ఎంపీటీసీ దుర్గా భవాని, టీడీపీ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, చావాబత్తిని వెంకటేశ్వర్లు, నల్లూరి ఝాన్సీ, మిరియాల రవణమ్మ, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక మాస 2వ సోమవారం వేడుకలు

**సంతనూతలపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలోని గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో సోమవారం నాడు ఘనంగా కార్తీక మాస రెండవ సోమవారం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు అలియాస్ బాబు దంపతులు అభిషేక పూజలలో పాల్గొన్నారు. ఎండోమెంట్ ఈవో ప్రసన్నలక్ష్మీ, దాతలు తదితరులు ఈ వేడుకలను పర్యవేక్షిస్తున్నారు. ఆలయ అర్చకులు సోమరాజుపల్లి అనిల్ కుమార్ స్వామివార్లకు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఈ సందర్భంగా ఆలయాలకు వచ్చి దీపారాధనలు వెలిగించి స్వామివార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను సేకరించారు. ఈనెల 5వ తేదీన కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఈ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. పలు కేంద్రాల నుండి మహిళలు భారీ సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొననున్నారు.

## అధికారులు.. సిబ్బందిని సత్కరించిన టిడిపి బృందం..

**సంతనూతలపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త**



తుఫాను వల్ల కురిసిన భారీ వర్షాలకు ముఖ్యంగా సంతనూతలపాడు మండలంలో ప్రాణ నష్టం, పశువులు, ఆస్తి నష్టం తదిత రవి, లేకుండా చురుకుగా ప్రత్యేక చర్యలు తీసుకున్నందుకు సంతనూతలపాడు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు పర్యవేక్షణలో మండల స్పెషల్ ఆఫీసర్ పి. శ్రీహరి, ఎంపీడీవో. డి సురేష్ బాబు, తాహ సిల్దార్ ఎస్. ఎల్. నారాయణరెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు, లు, అదేవిధంగా సంతనూతలపాడు, మైనంపాడు, వేములపాడు పంచాయతీల కార్యదర్శిలు ఎన్. ప్రతాప్ కుమార్, పి. రవికుమార్, ఎన్. కాశమ్మలను ప్రత్యేకంగా సత్కరించారు. మొదట మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. శ్రీహరి ఆధ్వర్యంలో అధికారులు బృందం, సిబ్బంది ముమ్మరంగా ప్రత్యేక చర్యలు చేపట్టినందుకు టిడిపి మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఈ సందర్భంగా వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి. రావులపల్లి వెంకట సురేష్ బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు , మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు ఎన్.మాధవి లత, సంతనూతలపాడు, గుమ్మలంపాడు గ్రామాల టిడిపి అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు, బొడ్డపాటి చంద్రశేఖర్ లు, టిడిపి నాయకులు చిట్టెం శెట్టి శ్రీనివాసరావు, సాదినేని శ్రీరామమూర్తి, పావులూరి నారాయణస్వామి చౌదరి, నల్లూరి గోపి, తదితరులు పాల్గొన్నారు.

## మల్లేశ్వర స్వామికి నాగభరణం అందించిన సొసైటీ మాజీ అధ్యక్షులు

**సంతనూతలపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం మైనంపాడు గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి, వీరభద్రయ్య భద్రకాళి అమ్మవారి దేవస్థానంలో శివునికి సంబంధించి సోమవారం నాడు సంతనూతలపాడు సిండికేట్ రైతు సొసైటీ మాజీ అధ్యక్షులు మాదాల వెంకట్రావు, అన్నపూర్ణ దంపతులు నాగాభరణమును అందించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఎర్ర మిల్లి అప్పారావు, మహేష్ దత్త స్వామి లు నాగభరణం బహుకరణ కార్యక్రమంలో భాగంగా రుద్ర హోమం, గణపతి హోమం, వాస్తు హోమం, రుద్రాభిషేకం, సంప్రోక్షణ, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇ. ఓ. ప్రసన్న లక్ష్మి, సంతనూతలపాడు మండల వైసీపీ కన్వీనర్. దుంపా చెంచి రెడ్డి, ఎంపీపీ ఎంపీపీ. బుడంగుంట విజయ, జడ్పిటిసి. దుంపా రమణమ్మ, మైనంపాడు గ్రామస్తులు, అయ్యప్ప, శివ స్వాములు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన వేడుకలు నిర్వహించారు.

# పరిశోధనలే దేశ భవిష్యత్తు

## ఎస్టిక్ 2025లో ప్రధానిమోడీ

### రూ.లక్ష కోట్ల ఆర్ అండ్ డి నిధి జాతికి అంకితం



**న్యూఢిల్లీ, నవంబరు 3:** దేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాలకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రోత్సాహం అందిస్తూ ముందడుగు వేశారు. సోమవారం ఢిల్లీలోని భారత్ మండపంలో ఎమర్జింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ కాంక్లేవ్ (ఎస్టిక్) 2025ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ శాస్త్ర, సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేసే లక్ష్యంతో రూ. లక్ష కోట్ల పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల పథకం నిధిని కూడా ఆయన జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ దేశంలో పరిశోధన, అభివృద్ధికి కొత్త అవకాశాలు కల్పించేందుకే రూ. లక్ష కోట్ల ఆర్‌డిఐ ఫండ్‌ను ప్రారంభించామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. ఆధునిక ఆవిష్కరణల వ్యవస్థను నిర్మించేందుకు ఈజ్ ఆఫ్ డూయింగ్ రీసెర్చ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఇందుకోసం ఇప్పటికే ఆర్థిక నియమాలు, సేకరణ విధానాల్లో సంస్కరణలు తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రధాని మోడీ దార్శనికత వల్లే శాస్త్ర సాంకేతిక రంగాలకు ప్రోత్సాహం లభిస్తోందన్నారు. దశాబ్దాలుగా ప్రతిభ ఉన్నప్పటికీ మన శాస్త్రవేత్తలకు సరైన సౌకర్యాలు లేవని, కానీ మోడీ నాయకత్వంలో ఇప్పుడు వికసిత్ భారత్ దిశగా పయనిస్తున్నామని చెప్పారు. స్టార్టప్‌లు, గగన్‌యాన్, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో సాధించిన ప్రగతితో భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 3 నుంచి 5 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ ఎస్టిక్ 2025 సదస్సులో విద్యాసంస్థలు, పరిశోధన కేంద్రాలు, పరిశ్రమలు, ప్రభుత్వ రంగాల నుంచి 3,000 మందికి పైగా ప్రతినిధులు, నోబెల్ గ్రహీతలు, శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, అంతరిక్ష సాంకేతికత సహా 11 కీలక అంశాలపై ఈ సదస్సులో చర్చించనున్నారు. యువఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, పరిశోధకులను పరిశ్రమలతో అనుసంధానం చేయడానికి, వారి ఆలోచనలకు సరైన వేదికను అందించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని ప్రధానమంత్రి కార్యాలయం (పిఎంఒ) ఒక ప్రకటనలో పేర్కొంది. తొలుత భారత మహిళల క్రికెట్ జట్టు సాధించిన చారిత్రక విజయం గురించి ప్రస్తావించారు. వారి అద్భుత ప్రదర్శనకు దేశం గర్విస్తోందని, యావత్ జట్టుకు తన అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. అలాగే, నిన్న ఇస్రో ప్రయోగించిన జీశాట్7ఆర్ కమ్యూనికేషన్ ఉపగ్రహం విజయవంతం కావడంపై శాస్త్రవేత్తలను అభినందించారు.



## వారణాసిలో కార్తీక పౌర్ణమికి 'దేవ్‌దీపావళి'

**వారణాసి, నవంబరు 3:** కార్తీక పౌర్ణమి సందర్భంగా పవిత్ర వారణాసి క్షేత్రంలో 'దేవ్ దీపావళి' వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 5న జరగనున్న ఈ ఉత్సవాలకోసం గంగానది తీరంలోని ఘాట్‌లను లక్షలాది దీపాలతో అలంకరించేందుకు సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ వేడుకలు భక్తులకు, పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించనున్నాయి. ఈ ఏర్పాట్ల గురించి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జైవీర్ సింగ్ ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. "దేవ్ దీపావళి కోసం రాష్ట్ర పర్యాటక శాఖ, వారణాసి మహోత్సవ్ సమితి సంయుక్తంగా దాదాపు 10 లక్షల మట్టి ప్రమిదలను సిద్ధం చేశాయి. కాశీలోని ప్రధాన ఘాట్‌లతో పాటు గంగా నది తీరంలోని మరో 20 ప్రాంతాల్లో ఈ దీపాలను వెలిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. పనుల పర్యవేక్షణ కోసం ప్రతి సెక్టార్‌కు ఒక నోడల్ అధికారిని నియమించినట్లు చెప్పారు. కార్తిక పౌర్ణమి సాయంత్రం వారణాసి నగరం దీపాల వెలుగులతో జిగేల్ మననుందని మంత్రి వివరించారు. ఈసారి వేడుకల్లో భాగంగా పలు ప్రత్యేక ఆకర్షణలు కూడా ఉన్నాయని తెలిపారు. కాశీ కథ పేరుతో 25 నిమిషాల పాటు సాగే 3డీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ షోను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీంతో పాటు, కాశీ మరియు అయోధ్యల గొప్పతనాన్ని, చారిత్రక వైభవాన్ని చాటిచెప్పేలా 500 డ్రోన్లతో ఓ ప్రత్యేక ప్రదర్శన, లేజర్ షోకూడా నిర్వహించనున్నట్లు జైవీర్ సింగ్ పేర్కొన్నారు.



## అఫ్ఘాన్‌లో భూకంపం

### ఏడుగురు మృతి, 150 మందికిపైగా గాయాలు

### భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3గా నమోదు

**కాబూల్, నవంబరు 3:** అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. సోమవారం తెల్లవారుజామున ఉత్తర అఫ్ఘాన్ నగరం మజార్-ఎ-షరీఫ్ సమీపంలో రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.3గా నమోదైంది. ఖుల్మ్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ విపత్తు కారణంగా ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. 150 మందికిపైగా గాయపడ్డారని స్థానిక అధికారులు పేర్కొన్నారు. అనేక మంది శిథిలాల్లో చిక్కుకున్నారన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. యుఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. ఖుల్మ్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడైంది. 28 కిమీ లోతులో అది కేంద్రీకృతమైఉంది. దీంతో సమీప ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఘోర విపత్తు కారణంగా మజార్-ఎ-షరీఫ్ సహా ఇతర ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమైనట్లు సమాచారం. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని ఆ దేశ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు.

# ఎల్లుండి బీహార్ తొలిదశ పోలింగ్

### నేడు ప్రచారం సమాప్తం

### ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షా, యుపిసిఎం యోగిల విస్తృత ప్రచారం

### మహాకూటమినుంచి రాహుల్, తేజస్వి, ప్రియాంక గాంధీల ఎన్నికల ర్యాలీలు



**పాట్నా, నవంబరు 3:** బీహార్‌లోమొదటి దశ ఎన్నికల ప్రచారం మంగళవారంతో ముగుస్తుండటంతో ప్రధాన రాజకీయ పార్టీల అధినేతలందరూ బీహార్‌లోనే తిష్టవేసారు. ప్రధానిమోడీ ఓవైపు,యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, హోంమంత్రి అమిత్‌షాలు బీహార్‌లో విస్తృతంగా ప్రచారంచేస్తూ గూండారాజ్యానికి తెరదించాలని, ఇండియా కూటమికి ఓటువేస్తే బీహార్‌లో మళ్లీ గూండారాజ్ తప్పదంటూ తమతమ ప్రచారాల్లో ఆర్జేడి, కాంగ్రెస్‌లే లక్ష్యంగా ప్రచారంచేసారు. ఎన్డీయే వికసిత్ లక్ష్యంతో వెళుతుంటే ఆర్జేడి కాంగ్రెస్ పార్టీలు వినాశ్ సిద్ధాంతమే లక్ష్యంగా వెళుతున్నాయన్నారు. ఎన్డీయే పాండవుల మాదిరిగా ఐక్యంగా ఉంటే కౌరవుల తరహాలో మహాకూటమి ముక్కలు చెక్కలయిందని అన్నారు. అలాగేయూపి సిఎం కూడా తన ప్రచారాన్ని హోరెత్తించారు. ఆర్జేడి, కాంగ్రెస్‌ల మాఫియా సామ్రాజ్యాలను తాము బుల్‌డోజర్‌తో అణిచివేసామని బీహార్‌లో కూడా అదే పునరావృతం అవుతుందని జోస్యం చెప్పారు. ఈనెల 14వ తేదీతో బీహార్‌లో రాహుల్, లాలూ శకం ముగుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ పార్టీలకు ఓటువేస్తే జంగిల్ రాజ్ తథ్యమని ఓటర్లు అప్రమతంగా ఉండాలంటూ మోడీ హితవు పలికారు. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ భాగల్పూర్‌లో ఎన్నికల ర్యాలీలో మాట్లాడారు. ఇక విపక్ష పార్టీలపరంగా ఎఐసిసి నాయకుడు, రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ, ఆర్జేడి చీఫ్ లాలూప్రసాద్ యాదవ్, ఆయన తనయుడు తేజస్వియాదవ్‌లు తమతమ ప్రచారంతో ఎన్డీయే కూటమిపై విమర్శలహోరుతో దూసుకుపోతున్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ కూడా రాష్ట్రంలోని సోన్‌బర్సా, రోసేరా, లఖిసరాయ్ నియోజకవర్గాల్లో ర్యాలీలు నిర్వహించారు. ప్రధానిమోడీ అయితే ప్రతి నియోజకవర్గాన్ని చుట్టివచ్చే ర్యాలీలు చేస్తున్నారు. అయితే సోమవారం నిర్వహించిన ర్యాలీల్లో ఆయన వెంట సిఎం నితీష్‌కుమార్ పాల్గొనలేదు. ఆయన వేరొక ప్రాంతంలోప్రచారంలో నిమగ్నం అయ్యారు. మోడీవెంట కేంద్ర మంత్రి రాజీవ్‌రంజన్ కొనసాగారు.

**తొలివిడత 121 నియోజకవర్గాల్లో...**

అయితే తొలివిడతగా 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతోంది. మిగిలిన 122 సీట్లకు రెండోదశలో జరుగుతుంది. మొత్తం 243 నియోజకవర్గాల్లో 203 జనరల్‌సీట్లు, 38ఎస్సీలకు, ఎస్టీలకు రెండు రిజర్వుచేసారు. మొదటి విడత ఎన్నికల్లోనే డిప్యూటి సిఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్‌కుమార్ సిన్హా, ఆర్జేడి నేత తేజస్వియాదవ్‌లు ఉన్నారు. మొత్తం 1314 మంది అభ్యర్థులు మొదటి విడత పోలింగ్‌లో పోటీలో ఉన్నారు. తేజస్వితోపాటు ఆయన సోదరుడు తేజ్‌ప్రతాప్ యాదవ్, జెడియు చీఫ్ ఉమేష్ కుష్వాహా, ఆర్జేడి నేత భోలా యాదవ్‌లు కూడా తొలివిడతలోనే ఉన్నారు. ముజఫరాపూర్; కుర్హ్ని, మహ్‌నార్, బహాదుర్‌జిల్లాల్లోనే అత్యధికసంఖ్యలో అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కుర్హ్ని, ముజఫర్‌పూర్‌లలో 20 మంది చొప్పున నిలుచుంటే అలౌలి, పర్బట్టా జిల్లాలో తక్కువ మంది అంటే కేవలం ఐదుగురుచొప్పున పోటీలో ఉన్నారు. పాట్నాలో 149 మంది అభ్యర్థుల ఎన్నికల బరిలో నిలుచున్నారు. అయితే తొలివిడతలోనే కొన్ని హైప్రొఫైల్ నియోజకవర్గాలున్నాయి. తారాపూర్ అంటే ముంగేర్ జెడియుకు పట్టున్నప్రాంతం. రాఘోపూర్‌లో తేజస్వి మళ్లీ ఎన్నికవుతామన్న ధీమాతో ఉన్నారు. మహువాలో తేజ్‌ప్రతాప్‌యాదవ్ జనశక్తి జనతాదళ్‌నుంచి పోటీలోఉన్నారు. ఆలినగర్‌లో బిజెపి మైథిలి ఠాకూర్, ఆర్జేడి వినోద్‌మిశ్రాల మధ్య పోటీ ముఖాముఖి జరుగుతోంది. హసన్‌పూర్‌లో జెడియు రాజ్ కుమార్‌రే ఆర్జేడి మాలా పుష్పమ్‌తో పోటీలో ఉన్నారు.

## డిజిటల్ అరెస్టులపై సుప్రీం సీరియస్

### సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపాలి

### నిందితులకు కఠిన శిక్షలు విధించాలి

### త్రిసభ్య ధర్మాసనం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, నవంబరు 3:** డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. చాలా విస్తృత స్థాయిలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అత్యున్నత న్యాయస్థానం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో బాధితులు సుమారు 3,000 కోట్లు కోల్పోవడం పట్ల కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సైబర్ నేరాలకు పాల్పడుతున్న మోసగాళ్ల తమకు తాము భద్రతా సిబ్బందిగా, కోర్టు అధికారులుగా, ప్రభుత్వాధికారులుగా పరిచయం చేసుకుని బెదరింపులకు పాల్పడుతున్నారు. ఆడియో, విడియో కాల్స్‌తో బాధితులను పీడిస్తున్నారు. బాధితులను కాల్స్‌తో బందీలుగా చేసి.. డబ్బులు చెల్లించేలా వత్తిడి తెస్తున్నారు. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, ఉజ్వల్‌భుయాన్, జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం డిజిటల్ అరెస్టు కేసులపై విచారణ చేపట్టింది. ఈ విషయంలో కోర్టుకు సూచనలు చేసేందుకు అమికస్ క్యూరీని నియమించారు. కేంద్ర హోం శాఖ, సిబిఐ సమర్పించిన రెండు నివేదికలను కోర్టు పరిశీలించింది. డిజిటల్ అరెస్టుతో బాధితుల నుంచి సైబర్ నేరగాళ్లు సుమారు మూడు వేల కోట్ల వసూల్ చేయడం షాకింగ్‌గా ఉందని, బాధితుల్లో సీనియర్ సిటిజన్లు ఉన్నారని, ఒకవేళ ఇలాంటి కేసుల్లో కఠినమైన ఆదేశాలు ఇవ్వకుంటే, ఈ సమస్య మరింత జఠిలంగా తయారు అవుతుందని ధర్మాసనం పేర్కొన్నది. జుడిషియల్ ఆదేశాలతో భద్రతా ఏజెన్సీలను బలోపేతం చేయాలని, ఇలాంటి కేసులపై ఉక్కుపాదం మోపాలని కోర్టు పేర్కొన్నది. డిజిటల్ అరెస్టుల కేసులపై ఈ నెల 10న మళ్లీ విచారణ చేపట్టనున్నారు. అమికస్ క్యూరీ ఇచ్చే సూచనల ఆధారంగా కొన్ని ఆదేశాలు ఇవ్వనున్నట్లు కోరింది. సిండికేట్ నేరగాళ్ల ఆఫ్‌షోర్ లోకేషన్ల నుంచి ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారని సిబిఐ తన రిపోర్టులో చెప్పినట్లు జస్టిస్ కాంత్ పేర్కొన్నారు. కేంద్రం, సిబిఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. కేంద్ర హోంశాఖకు చెందిన సైబర్ డివిజన్ ఇలాంటి కేసుల్ని డీల్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సంక్షిప్తంగా..

### భూ అయస్కాంత తయారీలో చైనాకు చెక్‌పెడుతున్న భారత్!

**న్యూఢిల్లీ,నవంబరు 3:** అరుదైన భూఅయస్కాంతాల (రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్) తయారీ రంగంలో చైనా ఆధిపత్యానికి గండికొట్టేందుకు భారత్ ఓ భారీ వ్యూహంతో ముందుకొస్తోంది. ఈ కీలక రంగంలో తయారీని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన పథకం విలువను మూడు రెట్లు పెంచి రూ. 7వేల కోట్లకు అంటే సుమారు 788 మిలియన్ డాలర్ల పైగా చేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన వనరులు, రక్షణ పరికరాల తయారీలో రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్ అత్యంత కీలకం. ప్రపంచవ్యాప్తంగా 90 శాతం రేర్ ఎర్త్ ఖనిజాలను చైనాయే ప్రాసెస్ చేస్తోంది. ఇటీవల ఏప్రిల్‌లో ఈ ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు కఠినతరం చేయడంతో ప్రపంచ దేశాలు ఉలిక్కిపడ్డాయి. ఈ అంశంపై తుది కేటాయింపులు మారే అవకాశం ఉన్నప్పటికీ, తాజా ప్రతిపాదన ప్రస్తుతం కేబినెట్ ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. అయితే, చైనా ఆధిపత్యాన్ని సవాలు చేయడం భారత్‌కు అంత సులభం కాదు. నిధుల కొరత, సాంకేతిక నైపుణ్యం లేకపోవడం, రేడియోధార్మిక వ్యర్థాల కారణంగా తవ్వకాలలో పర్యావరణ సమస్యలు వంటి సవాళ్లు ఎదురుకానున్నాయి. ఇదే సమయంలో, మ్యాగ్నెట్ రహిత ప్రత్యామ్నాయాలపై కూడా భారత్ దృష్టి సారిస్తోంది. రేర్ ఎర్త్ ఖనిజాలపై ఆధారపడటాన్ని తగ్గించే సింక్రోనస్ రిలక్టెన్స్ మోటార్ల సాంకేతికతపై పరిశోధనలకు ప్రభుత్వం నిధులు సమకూరుస్తోంది. దేశీయంగా తవ్వకాలు లాభసాటిగా లేకపోవడంతో, విదేశాల్లో మైనింగ్ భాగస్వామ్యాల కోసం ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయత్నిస్తున్నాయి.

### రష్యా అణుసంపత్తి శరవేగంగా పెంపు

**మాస్కో, నవంబరు 3:** ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తూ రష్యా తన అణ్వాయుధ సంపత్తిని నిరంతరం పెంచుకుంటోంది. తాజాగా ఖబరోవ్స్క్ అనే మరో శక్తిమంతమైన అణు జలాంతర్గామిని జలప్రవేశం చేయించింది. దీనికి అత్యంత ప్రమాదకరమైన పోసిడాన్ అణు డ్రోన్‌ను అమర్చడం గమనార్హం. యావత్ తీరప్రాంత దేశాలను నాశనం చేయగల సామర్థం దీనికి ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. అందుకే దీనిని 'డూమ్స్‌డే క్షిపణి' అని పిలుస్తున్నారు. ఈ జలాంతర్గామిని రష్యా రక్షణ మంత్రి ఆండ్రీ బెలౌసోవ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేవీ చీఫ్ అడ్మిరల్ అలెగ్జాండర్ మొయిసేవ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెలౌసోవ్ మాట్లాడుతూ, రష్యాకు ఇది చాలా ముఖ్యమైన రోజని, ఈ కొత్త జలాంతర్గామి దేశ సముద్ర సరిహద్దుల భద్రతను మరింత పటిష్ఠం చేస్తుందని తెలిపారు. రష్యా ఇటీవల నీటి అడుగున పోసిడాన్ డ్రోన్‌ను విజయవంతంగా పరీక్షించింది. ఇది సాధారణ జలాంతర్గాములు, టార్పెడోల కంటే చాలా వేగంగా ప్రయాణించగలదు. ఖబరోవ్స్క్‌తరగతి జలాంతర్గాములపై మోహరించడానికే రష్యా ఈ డ్రోన్లను ప్రత్యేకంగా అభివృద్ధి చేసింది. ఈ జలాంతర్గామిని రూబిన్ సెంట్రల్ డిజైన్ బ్యూరో ఆఫ్ మెరైన్ ఇంజినీరింగ్ రూపొందించింది. భారత నౌకాదళానికి చెందిన విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్యను పునరుద్ధరించిన సెవ్‌మాష్ షిప్‌యార్డ్ లోనే దీనిని నిర్మించారు. గత 12 రోజుల్లో రష్యా మూడు ప్రధాన ఆయుధ పరీక్షలు నిర్వహించడం గ్లోబల్ భద్రతా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

### కరూర్ తొక్కిసలాటపై దర్యాప్తు ముమ్మరంచేసిన సిబిఐ

**కరూరు, నవంబరు 3:** తమిళనాడును కుదిపేసిన కరూర్ తొక్కిసలాట ఘటనపై సిబిఐ దర్యాప్తును వేగవంతంచేసింది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టివికె) పార్టీ నిర్వహించిన సభలో జరిగిన ఈ దుర్ఘటనకు సంబంధించి 306 మందికి విచారణకు హాజరుకావాలంటూ సమన్లు జారీ చేసింది. సెప్టెంబర్ 27న వేలుచామీపురంలో జరిగిన ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోగా, 60 మందికి పైగా తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి, ఏడీజీపీలు సోనాల్ మిశ్రా, సుమిత్ శరణ్ పర్యవేక్షణలో సీబీఐ అధికారి ప్రవీణ్ కుమార్ నేతృత్వంలోని బృందం కరూర్‌లో తాత్కాలిక క్యాంపు ఏర్పాటు చేసుకుని విచారణ జరుపుతోంది. ఇప్పటికే ఘటనా స్థలాన్ని పలుమార్లు పరిశీలించిన అధికారులు, ప్రత్యక్ష సాక్షులతో మాట్లాడి వివరాలు సేకరించారు.

సభ జరిగిన ప్రదేశం సామర్థ్యాన్ని కొలిచి, నిర్వాహకులు భద్రతా నిబంధనలు పాటించారా లేదా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా దుకాణాలు నడిపే వ్యాపారులను కూడా విచారించి వారి వాంగ్మూలాలను నమోదు చేసుకున్నారు. ఈ ఘటనలో నిర్వాహకుల వైఫల్యం, జన నియంత్రణలో లోపాలు, సభకు అనుమతులు ఇచ్చిన అధికారుల పాత్రపై సీబీఐ ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా సభకు అనుమతి ఇచ్చిన కరూర్ సిటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ మణివన్నన్‌ను అధికారులు రెండు గంటలకు పైగా ప్రశ్నించారు. భద్రతా ఏర్పాట్లు, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడం, నిర్వాహకులతో సమన్వయం వంటి అంశాలపై ఆయన్ను విచారించారు. తాజాగా సిబిఐ 306 మందికి సమన్లు జారీ చేసింది.



## వైరల్ అవుతున్న విడియోలపై ఎరికా కిర్క్ ఉద్వేగం

**వాషింగ్టన్, నవంబరు 3:** తన భర్త, ప్రముఖ కన్జర్వేటివ్ కార్యకర్త చార్లీ కిర్క్ హత్యకు గురైన తర్వాత తీవ్రమైన మీడియా నిఘాలో ఉన్న ఆయన భార్య ఎరికా కిర్క్ తొలిసారి బహిరంగంగా స్పందించారు. అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్‌ను ఆలింగనం చేసుకున్న వీడియో వైరల్ అయిన నేపథ్యంలో, ఆమె తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. నా ప్రతి కదలికను, ప్రతి చిరునవ్వును, ప్రతి కన్నీటి చుక్కను కెమెరాలు విశ్లేషిస్తున్నాయి అంటూ తన ఆవేదనను వ్యక్తం చేశారు. యూఎస్ఎ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఇంటర్వ్యూలో ఎరికా మాట్లాడుతూ తన భర్త హత్య కేసు విచారణను కూడా కెమెరాల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. నా భర్తను హత్య చేసినప్పుడు అక్కడ కెమెరాలు ఉన్నాయి. మేము దుఃఖంలో ఉన్నప్పుడు నా కుటుంబం, స్నేహితులపై కెమెరాలు ఉన్నాయి. ఇప్పుడు నాపై కెమెరాలు ఉన్నాయి. అలాంటప్పుడు కోర్టులో ఎందుకు ఉండకూడదు దాచడానికి ఏమీ లేదు. నిజమైన చెడు అంటే ఏమిటో అందరూ చూడాలని ఆమె అన్నారు. మిసిసిపీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్‌ను వేదికపైకి ఆహ్వానిస్తూ, చార్లీ స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు, కానీ వాన్స్‌లో నా భర్త పోలికలు కొన్ని చూస్తున్నానని వ్యాఖ్యానించారు. అనంతరం వేదికపైకి వచ్చిన వాన్స్‌ను ఆమె ఆలింగనం చేసుకున్నారు. ఈ సమయంలో ఆమె వాన్స్ జుట్టులోకి వేళ్ల పోనివ్వగా, అతను ఆమె నడుముపై చేతులు వేయడం వివాదానికి దారితీసింది.

# పాకిస్థాన్ అణ్వాయుధాలను పరీక్షిస్తోంది!

### • అదే బాటలో రష్యా, చైనా, ఉత్తర కొరియాలు • బాంబు పేల్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్



**వాషింగ్టన్, నవంబరు 3:** మూడు దశాబ్దాల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచానికి కొత్త సవాల్ విసిరారు. ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న అగ్ర రాజ్యాధినేత తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. సిబిఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయి. కానీ, వీటి గురించి ఆయా దేశాలు మాట్లాడట్లేదు. మేం అలాకాదు. ఏదైనా బహిరంగంగానే చేస్తాం. దాని గురించి మాట్లాడతాం. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా మేం వాటి జోలికి వెళ్లలేదు. ఇకపై అలా మిగిలిపోవాలనుకోవట్లేదు. ఇతర దేశాల మాదిరిగానే మేమూ ఈ పరీక్షలు నిర్వహిస్తాం' అని ట్రంప్ వెల్లడించారు. 'రష్యా, చైనా వద్ద చాలా అణ్వాయుధాలు ఉండి ఉంటాయి. మా దగ్గర అంతకంటే ఎక్కువే ఉన్నాయి. మా వద్ద ఉన్న అణ్వాయుధాలతో ఈ ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు పేల్చేయొచ్చు. కానీ,అణ్వస్త్రాల నిరాయుధీకరణ గురించి రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో చర్చించా' అని ట్రంప్ తెలిపారు. అమెరికా అణ్వాయుధ పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమైనట్లు ఆయన పేర్కొన్నారు.

**చైనా, రష్యాలతో ముప్పే**

చైనాతో వాణిజ్య సంధికి పిలుపునిచ్చిన కొన్ని రోజులకే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనాకు అమెరికా కూడా ఒక ముప్పేనని ఆయన అంగీకరించారు. ఇరు దేశాల మధ్య తీవ్రమైన పోటీ ఉందని, ఒకరినొకరు నిరంతరం గమనించుకుంటూ ఉంటారని తెలిపారు. అమెరికా పవర్‌గ్రిడ్, నీటి సరఫరా వ్యవస్థల్లోకి చైనా చొరబడిందని, మేధో సంపత్తిని దొంగిలిస్తోందని అమెరికన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఆరోపిస్తున్న నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మీడియా ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, "మేము కూడా వాళ్లకు ముప్పుగా మారాం. మేం వాళ్లనుఎప్పుడూ గమనిస్తుంటాం,వాళ్లు మమ్మల్ని ఎప్పుడూ గమనిస్తుంటారు అనిఅన్నారు. అయితే, చైనాతో ఘర్షణ పడటం కంటే కలిసి పనిచేస్తేనే ఇరుదేశాలు మరింత బలంగా ఎదుగుతాయని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. చైనా అణ్వాయుధ సామర్థ్యంగురించి ట్రంప్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చైనా తన అణ్వాయుధాలను చాలా వేగంగా తయారు చేస్తోందని, రాబోయే ఐదేళ్లలో ఈ విషయంలో రష్యా, అమెరికాలతో సమానంగా నిలుస్తుందని అంచనా ఆర్థికంగా చైనాపై తాము పైచేయి సాధిస్తున్నామని చెబుతూనే, రేర్‌ఎర్త్ మినరల్స్ (అరుదైన భూమిఖనిజాలు) విషయంలో చైనాకు తమపై ఆధిపత్యం ఉందని ట్రంప్ అంగీకరించారు. ఆరేళ్లతర్వాత గతనెల 30న దక్షిణ కొరియాలో జరిగిన 32వ అపెక్ ఆర్థిక మంత్రుల సమావేశంలో ఇరు దేశాల నేతలు ముఖాముఖిగా భేటీ అయిన విషయం తెలిసిందే.

**తైవాన్ జోలికెళ్లొద్దు: చైనాకు ట్రంప్ వార్నిగ్**

అమెరికా-చైనా ఇటీవల తమ ట్రేడ్ వార్‌కు కాస్త బ్రేక్ ఇచ్చాయి. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొద్దిమేర సద్దుమణిగాయని అనుకుంటున్నలోపే.. అగ్రదేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాకు వార్నింగ్ ఇచ్చారు. తైవాన్‌పై దాడిచేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తోపాటు ఆ దేశ ప్రజలకు తెలుసని వ్యాఖ్యానించారు. ఇటీవల దక్షిణ కొరియా వేదికగా డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్ మధ్య జరిగిన భేటీ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిన సంగతి తెలిసిందే. జిన్‌పింగ్‌తో భేటీ తర్వాత ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనాపై టారిఫ్‌లను 10శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్యకూడా పరిష్కారమైందని చెప్పారు. చైనానుంచి అమెరికా అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. త్వరలోనే వాణిజ్య ఒప్పందం కూడా కుదరనున్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు. ఇలా సానుకూల ప్రకటనలు చేసిన ఆయన ఇప్పుడు వార్నింగ్‌లు ఇవ్వడం గమనార్హం.

**నైజీరియాపై అమెరికా సైనిక చర్య: అధ్యక్షుడు ట్రంప్ సంకేతాలు**

నైజీరియాలో క్రైస్తవులపై జరుగుతున్న దాడుల విషయంలో అమెరికా తీవ్రంగా స్పందించింది. ఆ దేశంలో ఉగ్రవాదులను ఏరివేసేందుకు అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. వైమానిక దాడులులేదా నేరుగా అమెరికా బలగాలను పంపే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన కీలక సంకేతాలు ఇచ్చారు. ఫ్లోరిడా నుంచి వాషింగ్టన్‌కు ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో తిరిగి వస్తూ ఆయన విలేకరులతో మాట్లాడారు. నైజీరియాలో రికార్డు స్థాయిలో క్రైస్తవులను చంపుతున్నారని, దీనిని తాము ఎంతమాత్రం అనుమతించబోమని అన్నారు. నా మదిలో చాలా ప్రణాళికలుఉన్నాయి. వారు నైజీరియాలో క్రైస్తవులను రికార్డు సంఖ్యలో హత్య చేస్తున్నారు. అలా జరగడానికి మేము అంగీకరించమని ట్రంప్ స్పష్టం చేశారు. ఇటీవల అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రత్యేక ఆందోళన కలిగించే దేశాల జాబితాలో నైజీరియాను చేర్చినట్లు ట్రంప్ గుర్తుచేశారు. నైజీరియా ప్రభుత్వం క్రైస్తవులను రక్షించడంలో విఫలమైతే కఠిన చర్యలు తప్పవని గతంలోనే ఆయన హెచ్చరించారు. అమెరికా హెచ్చరికలపై నైజీరియాకూడా స్పందించింది. ఇస్లామిక్ ఉగ్రవాదులతో పోరాడటానికి అమెరికా సహాయాన్ని స్వాగతిస్తామని, అయితే తమ దేశ ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలని ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో కోరింది. నైజీరియాలో క్రైస్తవులు, ముస్లింల మధ్య ఘర్షణలు 1950ల నుంచి కొనసాగుతున్నాయి. ముఖ్యంగా 2009 తర్వాత బోకో హరామ్, ఫులానీ పశువుల కాపరులు వంటి రాడికల్ ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు క్రైస్తవ గ్రామాలను, చర్చిలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నాయి. నివేదికల ప్రకారం, ఈ హింసలో ఇప్పటివరకు 45వేల మందికి పైగా క్రైస్తవులు ప్రాణాలు కోల్పోగా, వేలాది చర్చిలు ధ్వంసమయ్యాయి.

4-11pg6exHMNWJQE 10_4-11pg6exHMNWJQE.qxd 04/Nov/25 12:01 AM Page 1





## తిరుపతి మంగళంలో చిరుతదాడి

**తిరుపతి,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతికి సమీపంలోని మంగళం అటవీప్రాంతానికి దగ్గరగా ఉంటున్న ఓ ఇంటిలోని కుక్కపై చిరుతపులి దాడిచేసి చంపింది. సోమవారం తెల్లవారుజామున అడవిలోంచి చిరుతపులి రావడంతో ఆ ఇంటిలోని సిసికెమెరాల్లో నమోదైంది. మంగళం భూపాల్‌హౌసింగ్ కాలనీలో ఉంటున్న ఓ ఇంటివద్దకు వచ్చి కుక్కను వేటాడి చంపింది. ఈ దృశ్యాలు గమనించిన ఇంటి సభ్యులు అటవీఅధికారులకు సమాచారం అందించారు. అటవీఅధికారులు అటవీప్రాంతంలో చిరుత సంచారంపై పాదముద్రలు గమనించారు. ఈ ప్రాంతంలో ప్రజలు ఉదయం వరకు అడవిలోకి వెళ్లరాదని, ఒంటరిగా బహిర్భూమికి అడవికి వెళ్ళొద్దని అటవీ అధికారులు హెచ్చరించారు. చిరుత పట్టివేయడానికి బోన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.



## తప్పుడు కేసు కొట్టివేత

**తిరుపతి,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు 2021లో జరిగిన ఎన్నికల్లో 2వ డివిజన్‌లో అక్రమాలు, దొంగ ఓట్లుపై నిరసన తెలిపి, అక్రమ ఓట్లపై పోలీసులకు పట్టిస్తే ఫిర్యాదిదారులపై వైసిపి నేతలు నమోదుచేయించిన కేసులు తిరుపతి కోర్టులో సోమవారం కొట్టివేశారు. బ్యాలెట్ స్లిప్పులు ఓటర్లయిన వైసిపి కార్యకర్తల చేతికి అందించిన అప్పటి అధికార పార్టీ నేతలు ఏకంగా అప్పటి కార్పొరేటర్ అభ్యర్థి జి.శాంతిపై, టిడిపి రాష్ట్ర నేత నరసింహయాదవ్‌పై, రామయాదవ్‌పై పోలీసులతో కేసు నమోదు చేయించారు. అంతేగాక అబద్ధపు ఆరోపణలతో కేసు నమోదు చేయించిన పోలీసులకు, వైసిపి నేతలకు ఈకేసులో నాలుగేళ్ళుగా విచారణ జరిగి సోమవారం తిరుపతి న్యాయస్థానంలో న్యాయం గెలిచి కేసు కొట్టివేయడం వైసిపి నేతలు భూమన కరుణాకర్‌రెడ్డి, అభినయ్‌రెడ్డికి చెంపపెట్టులాంటిదని నరసింహ యాదవ్ తెలిపారు.



## రీసెట్ ప్రవేశాలకు పరీక్షలు ప్రారంభం

**తిరుపతి,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉన్నతవిద్యామండలి ఆధ్వర్యంలో తిరుపతి పద్మావతిమహిళ విశ్వవిద్యాలయం తెలుగురాష్ట్రాల్లో అన్ని విశ్వవిద్యాలయాల పరిధిలో పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశాలకు రీసెట్ 2024-25 పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు సోమవారం ఉదయం నుండి 7వతేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లో 13 కేంద్రాల్లో, తెలంగాణాలో ఒక కేంద్రంలో పరీక్షలు జరుగుతాయని పద్మావతిమహిళ వర్సిటీ ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ తెలిపారు. రాష్ట్రఉన్నతవిద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి ఆదేశాలతో చేపడుతున్న రీసెట్ ప్రవేశపరీక్షలకు 5,752మంది అభ్యర్థులు దరఖాస్తుచేసుకున్నారన్నారు. సోమవారం నుండి 7వతేదీ వరకు ఉదయం, మధ్యాహ్నం రెండువేళల్లో ఈ పరీక్షలు జరుగుతాయని, మొత్తం 65కోర్సులకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నారు. తిరుపతి నుండి ఆన్‌లైన్‌లో పద్మావతి మహిళ వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమ,రిజిస్ట్రార్ ఆచార్య రజనీరెడ్డి, రీసెట్ కన్వీనర్ ఆచార్య ఉష, కోకన్వీనర్ ఆచార్య జాన్‌సుష్మ పర్యవేక్షించారు. తొలిరోజు 90శాతం హాజరయ్యారని చెప్పారు.

## శ్రీకాకుళం-బెంగళూరు మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 3, ప్రభాతవార్త:** సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని యాత్రికుల సౌకర్యార్థం రైల్వేశాఖ శ్రీకాకుళం బెంగళూరు కంటోన్మెంట్‌శ్రీకాకుళం మధ్య ప్రత్యేక రైలుసర్వీసులను నడుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. శ్రీకాకుళం నుంచి బెంగళూరు కంటోన్మెంట్ వెళ్ళే నంబర్ 08553 ప్రత్యేక రైలు ఈనెల 21న శుక్రవారం మధ్యాహ్నం 03:30 గంటలకు శ్రీకాకుళం నుంచి బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 02:45 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు కంటోన్మెంట్ నుంచి శ్రీకాకుళం వెళ్ళే నంబర్ 08554 ప్రత్యేక రైలు ఈనెల 24న సోమవారం మధ్యాహ్నం 02:00 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ నుంచి బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 05:00 గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైళ్ళు చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, విశాఖపట్నం, దువ్వాడ, అనకాపల్లి, తుని, రాజమండ్రి, విజయవాడ, నంద్యాల,గుత్తి, ధర్మవరం, సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) స్టేషన్‌లలో నిలుస్తాయి.



అవార్డులు అందజేస్తున్న డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా

## రైల్వేసిబ్బందికి మ్యాన్‌ఆఫ్‌ది మంత్ అవార్డులు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 3, ప్రభాతవార్త:** వృత్తిపట్ల చిత్తశుద్ధి, నిబద్ధతలతో కష్టపడి పనిచేయాలని డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా పేర్కొన్నారు. స్థానిక డి ఆర్ ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన అక్టోబర్ నెలలో రైలు ప్రమాదాలను, దుర్ఘటనలను నివారించేందుకు కృషి చేసిన నలుగురు సిబ్బందికి మ్యాన్ ఆఫ్ ది మంత్ అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో అదనపు డి ఆర్ ఎం సుధాకర్, రైల్వే ఉన్నతాధికారులు శ్రావణ్ కుమార్, జీ బి ఎస్ శ్రీనివాస్, ఆయా విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న తిరుపతి దుర్ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### మాజీ మంత్రులు బొత్స, కృష్ణదాస్, సీతారాం, సీదిరి డిమాండ్

**శ్రీకాకుళం, నవంబరు 3 ప్రభాతవార్త:** చిన్న తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జరిగిన ఘోరాన్ని సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.50 లక్షల వంతున ఆర్థిక సహాయం అందించాలని వైసీపీ నాయకులు, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబు, ధర్మాన కృష్ణదాస్, తమ్మినేని సీతారాం, సీదిరి అప్పలరాజు, కుంభా రవిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇవి కేవలం ప్రభుత్వ హత్యలేనని, ఏకాదశి సందర్భంగా భక్తుల సౌకర్యార్థమై ప్రభుత్వం నుంచి కనీస భద్రతా ఏర్పాట్లు చేయలేని చేత కాని ప్రభుత్వమని విమర్శించారు. మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఎంత ఆర్థిక సహాయం చేసినా అది తక్కువేనని,



చిన్న తిరుపతి ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తున్న మాజీ మంత్రులు

ప్రభుత్వం తన బాధ్యతగా కనీసం ఒక్కో కుటుంబానికి రూ.50 లక్షల వంతున అందజేయకుంటే మృతుల కుటుంబాల తరఫున పోరాడతామన్నారు. అసలు పోలీస్ వ్యవస్థ ఉందా?లేదా? ఉంటే ఏకాదశి పర్వదినాన ప్రముఖ దేవాలయాల్లో ముందస్తు బాధ్యతగా ప్రజల ప్రాణాలు కాపాడే భద్రత ఏర్పాటు చేయాల్సిన బాధ్యత వారికి లేదా అని ప్రశ్నించారు. అనంతరం కాశీబుగ్గలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పి.విక్రాంత్, నర్తు రామారావు, వైసీపీ నాయకులు గొర్రె కిరణ్ కుమార్, మామిడి శ్రీకాంత్, పేరాడ తిలక్, అంధవరపు సూరి బాబు, చింతాడ రవికుమార్, కొర్ల భారతి, దువ్వాడ వాణి, పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

**మృతుల కుటుంబాలకు వైసీపీ తరపున రూ.2 లక్షల చొప్పున సాయం:** మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఒక్కో కుటుంబానికి రూ.2లక్షల చొప్పున సాయం అందజేస్తామని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ వెల్లడించారు. శ్రీకాకుళంలోని జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆదివారం ఆయన పరామర్శించారు.

చికిత్స అందించిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి: మాజీ మంత్రి అనే హోదాను పక్కన పెట్టి, స్వయంగా అంబులెన్స్ ఎక్కి వైద్యుడిగా మానవతామూర్తిగా ప్రజాసేవకుడిగా ఆయన స్పందించిన తీరు అందరినీ కదిలించింది. ఆ సమయంలో ఉన్న ప్రజలు, పోలీసులు, వైద్య సిబ్బంది ఆయన చొరవను ప్రశంసించారు. ఇలాంటి సేవాభావం ప్రజాప్రతినిధుల్లో స్ఫూర్తిదాయకం ఎంతో అవసరమని స్థానికులు పేర్కొన్నారు.

**కొవ్వొత్తుల ర్యాలీ:** కాశీబుగ్గ వెంకటేశ్వరుని ఆయలంలో తొమ్మిదిమంది మృతి చెందడంపట్ల వారి ఆత్మకుశాంతి కలగాని వైసీపీనేతలు ఆదివారం శ్రీకాకుళం నగరంలోని ఏడురోడ్ల జంక్షన్ వరకు ఈ ర్యాలీ సాగింది.

# రాష్ట్ర స్థాయి లాన్‌టెన్నిస్ జట్టు ఎంపిక

**శ్రీకాళహస్తి,నవంబరు3 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని విక్రమ్ టెన్నిస్ అకాడమి మైదానంలో మూడు రోజుల పాటు 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి లాన్ టెన్నిస్ పోటీలను నిర్వహించారు. సోమవారం సాయంత్రం మూడు విభాగాల్లో రాష్ట్ర జట్టులను ఎంపిక చేసారు. వీరు వచ్చేనెల న్యూఢిల్లీలో జరిగే జాతతీయ స్థాయి లాన్ టెన్నిస్ పోటీల్లో పాల్గొంటారు.శ్రీకాళహస్తిలో మూడు రోజుల పోటీల నిర్వహణకు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సహాకరించారు.గెలుపొందిన విజేతలకు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ అభినందిస్తూ అవార్డులను అందించారు.మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించిన పోటీల్లో రాష్ట్రంలోని 13జిల్లాల నుంచి390 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఇక్కడ బాలురు,బాలికలకు విడివిడిగా అండర్ 14,17,19 లను నిర్వహించారు.జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కిషోర్ పర్యవేక్షణలో నిర్వహించారు.

వివిధ జిల్లాల నుంచి ఎంపికైన విజేతలు వీరే: శ్రీకాళహస్తిలో మూడు రో జుల పాటు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు సంబంధించిన వివరాలను ప్రకటించారు.



జాతీయ జట్టుకుఎంపికైన క్రీడాకారులతో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్

అండర్ 19 బాయ్స్ విభాగంలో విన్సెంట్ (గుంటూరు) తనీష్‌రెడ్డి(చిత్తూరుజిల్లా) మహమ్మద్ ఫసల్( తూర్పు గోదావరి జిల్లా).జీవన్,సాయిరెడ్డి (చిత్తూరు)లు ఎంపిక అయ్యారు.

కాగా బాలికల విభాగంలో జోషిత(గుంటూరు) మనస్వి(చిత్తూరు),శేష సాయి (తూర్పు గోదావరి)తన్వి (చిత్తూరు)లను ఎంపికైనట్లు ప్రకటించారు. 17సంవత్సరాల లోపు బాలుర విభాగంలో సాయి శంకర్ (చిత్తూరు)యశ్వంత్,(వైజాగ్) ఇషాంత్(కృష్ణా)లు దిశాంత్ (గుంటూరు)ఎంపికయ్యారు.బాలికల విభాగానికి సంబంధించి సాయి సంజానారెడ్డి, సుహేరా అన్సారి (చిత్తూరు)సులోచన (తూర్పు గోదావరి)జోషి ప్రియారెడి (అనంత)ఆరూష (వైజాగ్)లను ఎంపికయ్యారు.

14 సంవత్సరాల లోపు విభాగంలో శంకర్ ప్రదీప్(తూర్పు గోదావరి) సాయి శౌర్యకృష్ణ; రేవంత్‌రిష (వైజాగ్) హర్షవర్ధన్ (గుంటూరు) సాయి (తూర్పు గోదావరి),బాలికల విభాగంలో తేజస్వీ(తూర్పు గోదావరి)లాస్యప్రియ (గుంటూరు), యాంజలీన(తూర్పు గోదావరి)సూక్తి శ్రీ,సత్యశ్రీ(గుంటూరు)లు విజేతలుగా నిలిచారని కార్యదర్శి కిషోర్ ప్రకటించారు.



## పదవీ విరమణ రైల్వే సిబ్బందికి రూ.5.34 కోట్ల బకాయిల చెల్లింపు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 3 ప్రభాతవార్త:** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ లో అక్టోబర్ నెలలో ఉద్యోగ విరమణ చేసిన సిబ్బందికి డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా రూ.5.34 కోట్ల రూపాయల బకాయిలను చెల్లించారు. స్థానిక డి ఆర్ ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గుంతకల్లు రైల్వే డివిజన్ అభివృద్ధిలో కార్మికులు అందించిన సేవలను ఆయన ప్రశంసించారు. అక్టోబర్ నెలలో 13మంది సాధారణ ఉద్యోగ విరమణ గావించగా, మరో ఆరుగురు అధర్ నాన్ నార్మల్ రిటైర్మెంట్ (ఓఎన్‌ఆర్) చేశారన్నారు. మొత్తంగా ఉద్యోగవిరమణ చేసిన 19 మందికి రూ.5 కోట్ల,34 లక్షల, తొమ్మిది వేల,678 రూపాయల బకాయిలను లబ్దిదారులకు ఆయన అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ డిఎఫ్ఎం వై.సందీప్, డిపిఓహెచ్ ఎల్ఎన్ ప్రసాద్, ఏపిఓ కల్పన, ఏడిఎఫ్ఎం శివ ప్రసాద్, పర్సనల్, అకౌంట్స్ విభాగాలసిబ్బంది, లబ్దిదారులు, వారికుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వరాయంలో కార్తీక సందడి


### వైష్ణవ కోనేరులో దీపోత్సవం

**శ్రీకాళహస్తి,నవంబరు 3 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం వేకువ జాము నుంచి భక్తులతో కిట కిటలాడింది. కార్తీక మాసం రెండవ సోమవారం వేకువ జాము నుంచి రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకోవటానికి భక్తులు కిట కిటలాడారు. సోమవారం ఒక్కరోజే సుమారు ముప్పై వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓలు, సూపరింటెండెంట్ పర్యవేక్షించారు. ఇఓ స్వయంగా తన ఛాంబర్లో కూర్చొని సిసి కెమెరాల్లో సమీక్షించారు.

# ఆర్టీసీలో 7 వేల మందికి పదోన్నతులు

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**చిత్తూరు, నవంబరు 3 ప్రభాతవార్త:** ఎపి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో 7 వేల మందికి పదోన్నతులు కల్పించనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. చిత్తూరులో రూ. 54.51లక్షలతో నిర్మించిన ఎపిఆర్టీసీ ఉద్యోగుల వైద్యశాలను సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఎపిఎస్‌సి ఆర్టీసీకి ప్రయాణీకులు, కార్మికులు రెండు కళ్ళు లాంటివారని పేర్కొన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తుంటారని, స్త్రీశక్తి అమలులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆర్టీసీ ప్రక్షాళనకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లా పరిధిలో 8 ఆర్టీసీ డిపోలకు సంబంధించి వేల మంది ఆర్టీసీ ఉద్యోగులు వున్నారని, వారి ఆరోగ్యంను దృష్టిలో వుంచుకుని ప్రత్యేక వైద్యశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని



ఆరోగ్యంగా వుండాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగులు, వారి కుటుంబసభ్యుల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారికి మెరుగైన వైద్య సౌకర్యం కల్పించడానికి ప్రస్తుతం చిత్తూరు బస్టాండ్ నుండి 2 కిమీ దూరంలో వున్న ఆసుపత్రిని చేరుకోవడానికి వ్యయా ప్రయాసలు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ప్రస్తుతం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోనే నూతన వైద్యశాల ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల నుండి త్వరలో ఎలక్ట్రిక్ బస్సులు నడపడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి 16 నెలల కాలం అయ్యిందని ఈ కాలంలో సుమారు 1,450 కొత్త బస్సులను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు, ఎపిఎస్‌ఆర్టీసీ ఛైర్మన్ కె.నారాయణరావు, ఎపిఎస్‌ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, ఆర్టీసీ జోనల్ మేనేజర్-4 పూల నాగరాజు, జిల్లా ప్రజా రవాణా అధికారి రాము, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, తదితరులు పాల్గొన్నారు.



సినీనటుడు నారారోహిత్‌కు మెమొంటో అందిస్తున్న ఛైర్మన్ కొట్టె సాయి ప్రసాద్

## శివయ్యసేవలో సినీ నటుడు నారారోహిత్

**శ్రీకాళహస్తి,నవంబరు 3 ప్రభాతవార్త:** కార్తీక మాసం శ్రీకాళహస్తీశ్వరాలయంలో అతిథుల తాకిడితో కిట కిట లాడుతుంది.సోమవారం కార్తిక మాసం రెండవ సోమవారం కావటంతో భక్తులతో పాటు విఐపిల తాకిడి పెరిగింది.వర్ధమాన సినీ నటుడు నారారామమూర్తినాయుడు కుమారుడు నారారోహిత్ కొత్తగా వివాహం కాగా శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు.వారికి ఆలయాధికారులు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ ఎంజిఎం ఛైర్మన్ గుడ్లూరుమల్లికార్జున్‌నాయుడు, తెలుగుదేశం పార్టీకి చెందిన కాసరం రమేష్‌బాబు,బాలుడిల్లిబాబు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కొట్టె సాయిప్రసాద్ ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి,ఎఇఓ మోహన్,విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్సెపెక్టర్ వెంకటస్వామి ఏర్పాట్లు చేసారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనంతో ప్రత్యేక పూజలు జరిపారు.

# రాష్ట్రంలో 85 లక్షల టన్నుల చెత్త నిల్వ

### ఒక్క చిత్తూరులోనే 1.5 లక్షల టన్నులు పేరుకుపోయిన వ్యర్థాలు

### రూ.13 కోట్లు ఖర్చుతో వ్యర్థాలు తొలగింపుకు చర్యలు

### ఎపి స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్

**చిత్తూరు, నవంబరు 3 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా గత వైకాపా ప్రభుత్వం సుమారు 85 లక్షల టన్నుల చెత్తను తొలగించక పోవడంతో రాష్ట్రం మొత్తం చెత్త నిల్వలు పేరుకుపోయాయని ఎపి స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ అన్నారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఎపి స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దిశా నిర్ధేశంతో రాష్ట్రంలో గత 11 నెలలు నుండి స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర ద్వారా చెత్త సేకరణ, నిర్వహణ, పారిశుధ్యంపై పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రతి 3వ శనివారం నిర్వహించే ఈ కార్యక్రమానికి సిఎం నారా చంద్రబాబునాయుడు స్వయంగా రాష్ట్ర నలుమూలల పర్యటించి ఈ కార్యక్రమంను పర్యవేక్షిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతి రోజు చెత్త సేకరణ కార్యక్రమం పక్కాగా నిర్వహిస్తున్నామని, ఏ రోజు చెత్త ఆ రోజు సేకరించి ప్రాసెస్ చేసి తొలగించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్రంను చెత్తకుండీ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యం అని అందుకు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో చెత్త సేకరణ కార్యక్రమంను పక్కాగా చేపట్టి నగరాలు, పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా వుంచడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఒక్క చిత్తూరు మున్సిపల్



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న ఎపి స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్

కార్పొరేషన్ పరిధిలోనే గత వైకాపా ప్రభుత్వం 15 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 1.5 లక్షల టన్నుల చెత్తను వదలిపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేరుకుపోయిన చెత్తను తొలగించడానికి ప్రభుత్వం 13 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సిగ్మా సంస్థ ద్వారా ఈ కార్యక్రమంను మొదలుపెట్టడం జరిగిందని, బయో మైనింగ్ చేస్తున్నారని, అనంతరం ప్రాసెస్ చేసి డిసెంబర్ నెలాఖరులోపు రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం 15 ఎకరాల విస్తీర్ణంలో చెత్త నిల్వ వున్న స్థలంలో ఎపి గ్రీనరీ, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్‌ను సమన్వయం చేసుకుని రానున్న వేసవికాలంలోపు అందమైన పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎపి స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మున్సిపల్ కమీషనర్ నరసింహ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిఓ 590ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

### కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధికారప్రతినిధి తులసి రెడ్డి

**తిరుపతి,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పది ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రైవేట్ పరం చేస్తూ కార్పొరేట్‌లకు అప్పగించడాన్ని కూటమి ప్రభుత్వం విరమించుకోవాలని, జిఓ 590ని ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్‌పార్టీ ముఖ్యఅధికారప్రతినిధి ఎన్.తులసీరెడ్డి అన్నారు.వైద్యకళాశాలల్లో ప్రైవేట్ యాజమాన్యాలు మెడికల్ సీట్లను డబ్బుకు అమ్ముకుంటారని, దీనివల్ల పేదవిద్యార్థులు వైద్యవిద్యకు దూరమవుతారని అన్నారు. సంబంధిత ఆస్పత్రుల్లో పేదరోగులకు ఉచిత వైద్యానికి నోచుకోరని తెలిపారు. ఈ జిఓ వల్ల ప్రతిభకు పాడెకట్టడమేనని ఆయన విమర్శించారు. తిరుపతిలో మీడియాతో ఆయన మాట్లాడుతూ 590 జిఓ ఎన్టీఆర్ ఆశయాలకు పూర్తిగా విరుద్ధమని తులసీరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం వద్దనిధులు లేవని, ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్నామని చెప్పడం సాకుగా ఆయన అభివర్ణించారు. కళాశాల భవనాలన్నీ పునాది దశలోనే ఉన్నాయని చెప్పడం అబద్ధమన్నారు. జిఓను ఉపస:మరించుకోకుంటే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రాంభూపాల్‌రెడ్డి, బాలగురవంబాబు, దామోదర్‌రెడ్డి, లోకేశ్‌రెడ్డి, .జ్యోతీశ్వర్‌నాయక్ ,గోవర్ధన్‌రెడ్డి ,అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న రమణ పాల్గొన్నారు.

4-11P g7exHMNWJQE 11_4-11P g7exHMNWJQE.qxd 04/Nov/25 12:02 AM Page 1



## ఎస్పీ అద్నాన్ నయీం అస్మికి జాతీయస్థాయి అవార్డు ప్రత్యేకంగా అభినందించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, నవంబరు 3 ప్రభాతవార్త:** సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాలకోడేరు మండలం గొల్లలకోడేరులోని జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లి నేర పరిశోధన దర్యాప్తు రంగంలో పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మికి జాతీయస్థాయి అవార్డు వచ్చినందుకు పూల మొక్కను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ప్రత్యేక ఆపరేషన్, దర్యాప్తు మరియు ఫోరెన్సిక్ సైన్స్ రంగంలో 2025 సంవత్సరానికి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జరుపుకునే రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా "కేంద్రీయ గృహమంత్రి దక్షత పదక్" అవార్డులను కేంద్ర ప్రభుత్వం ఈ గౌరవాన్ని ప్రకటించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్క పశ్చిమగోదావరి జిల్లాకు మాత్రమే దర్యాప్తు రంగంలో అవార్డులను గెలుచుకోవడం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా దర్యాప్తు రంగంలో అవార్డులకు ఎంపికైన వారిలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, అదనపు ఎస్పి వి.భీమారావు, డి.ఎస్.పి ఆర్.జి జయ సూర్య, ఎస్ఐ ఎండి నసిరుల్లా ఉన్నారు.

## అడవి జంతువుల ఉచ్చులో పడి ఇద్దరు మృతి

**బంగారుపాళ్యం, నవంబర్ 3 ప్రభాతవార్త:** అడవి జంతువుల కోసం ఏర్పాటు చేసిన ఉచ్చులో పడి ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఈ సంఘటన చిత్తూరు జిల్లా బంగారుపాళెం మండలంలోని బండ్లదొడ్డి గ్రామ సమీప మామిడి తోటలో సోమవారం తెల్లవారుజాము చోటు చేసుకుంది. గ్రామానికి సమీపంలోని మామిడితోటకు అతి దగ్గరలో అటవీ ప్రాంతం వున్నది. ఈ అటవీ ప్రాంతంలో అడవి పందులు, దుప్పులు, ఇతర జంతువులు సంచరిస్తుంటాయి. అడవి పందుల మాంసం కోసం రైతులు విద్యుత్ తీగలను మామిడి తోటలో ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి గ్రామానికి చెందిన అయ్యప్ప, కుట్టిలు ఈ విద్యుత్ తీగలను గుర్తించక మామిడి తోపు గుండా అడవి వైపుకు పయనించారు. ఈ విద్యుత్ తీగలను వారు గుర్తించలేక పోవడంతో విద్యుత్‌షాక్‌కు లోనై మామిడి తోటలోనే మృతి చెందారు. వీరితో పాటు ఓ అడవి పంది సైతం విద్యుత్‌షాక్‌కు గురై వారికి సమీపంలోనే మృత్యువాత పడింది. సోమవారం పశువుల కాపర్లు మృతి చెందిన అయ్యప్ప, కుట్టిల మృతదేహాలను గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందజేశారు. అటవీశాఖ అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఇన్స్‌పెక్టర్ కత్తిశ్రీనివాసులు, ఎఎస్ఐ మల్లప్ప ఇతర సిబ్బంది, అటవీశాఖ అధికారులు గ్రామానికి చేరుకున్నారు. విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందిన అయ్యప్ప, కుట్టిలను పరిశీలించి అనంతరం శవపరీక్ష నిమిత్తం మృతదేహాలను బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కార్తీక మాసం రద్దీకి తగిన విధంగా ఏర్పాట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**విజయవాడ,అక్టోబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో కాకినాడ జిల్లా పరిధిలోని ప్రముఖ క్షేత్రాల్లో భక్తుల భద్రత, సౌకర్యాల కల్పనపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అధికారులతో ఆయన వర్చువల్‌గా మాట్లాడారు. క్యూ లైన్ల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, భద్రతాపరమైన అంశాలపై తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడా భక్తులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. కాకినాడ జిల్లా పరిధిలో ప్రముఖ శైవ క్షేత్రాలయిన సామర్లకోట కుమార భీమేశ్వరస్వామి ఆలయం, పిఠాపురం శ్రీ పాద గయ, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలతోపాటు పలు ప్రధాన ఆలయాల్లో కార్తీక మాసంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులకు పుణ్య క్షేత్రాలు, దేవాలయాలలో ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ నెల 5వ తేదీన కార్తీక పౌర్ణమి ఉన్నందున ఆ రోజు, ఆతరవాతి రోజు ఉండే రద్దీని అంచనా వేసుకోవాలి.

## పులికాట్ సరస్సుకు శీతాకాలం అతిథుల రాక: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** పులికాట్ సరస్సుకు శీతాకాలం అతిథుల రాక మొదలైందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. సైబీరియన్ పక్షుల రాకపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందించారు. పులికాట్ సరస్సుకు సైబీరియన్ పక్షులు వస్తున్నాయని.. వేల కిలోమీటర్ల ప్రయాణం చేసి వస్తున్న సైబీరియన్ పక్షులు ఫ్లెమింగోలు (రాజహంసలు) అందరికీ కనువిందు చేయడానికి సిద్ధమయ్యాయన్నారు. ఆహారం, విశ్రాంతి నిమిత్తం ఆరు నెలలపాటు మన పులికాట్ పరిసరాల్లో ఉంటాయని తెలిపారు. ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా ఫ్లెమింగోలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అటవీ శాఖ ఆధ్వర్యంలో అనుకూల పరిస్థితులు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఫ్లెమింగోల ఆహారం, విశ్రాంతి, భద్రతకు ఇబ్బందులు కలగకుండా గత కొంత కాలంగా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయన్నారు. ఈసారి మూడు రోజుల పండుగతో సరిపెట్టకుండా ఎకో టూరిజాన్ని విస్తరించే ప్రక్రియలో భాగంగా ఫోటోగ్రఫీ, బర్డ్ సీయింగ్, ఎకో క్లబ్ పేరిట వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మొంథా తుపానుకు ముందు నుంచే ఫ్లెమింగోల రాక మొదలయ్యిందని పవన్ అన్నారు.

## గ్రూప్1 వివాదం.. ఏపీపీఎస్సీకి హైకోర్టు కీలక ఆదేశాలు

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రూప్1 వివాదంపై ఏపీ హైకోర్టులో సోమవారం మరోసారి విచారణ జరిగింది. గ్రూప్1 జవాబు పత్రాలను హాయ్‌ల్యాండ్‌కు తరలించాలనే నిర్ణయంఎవరిదని ప్రశ్నించింది న్యాయస్థానం. జవాబు పత్రాలను హాయ్‌ల్యాండ్ నుంచి.. తిరిగి ఏపీపీఎస్సీకి ఎప్పుడు తరలించారని హైకోర్టు నిలదీసింది. బిల్లుల చెల్లింపు విషయంలో సంబంధిత వివరాలు తమముందు ఉంచాలనిన్యాయస్థానం ఆదేశించింది. జవాబు పత్రాలను సీల్డ్ కవర్‌లో అందజేయాలని ఏపీపీఎస్సీకి ఆజ్ఞాపించింది. తదుపరి విచారణని ఈనెల(నవంబరు)11వ తేదీకి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.

## ట్రైల్ కోర్టులో విధించిన శిక్షను సమర్ధించిన హైకోర్టు

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో సంచలనం సృష్టించిన చిన్నారి పలగాని వైష్ణవి కిడ్నాప్, హత్య కేసులో ట్రైల్ కోర్టులో తమకు విధించిన శిక్షను ఏపీ హైకోర్టు సమర్ధించింది. ట్రైల్ కోర్టు తీర్పును రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు లో నేరస్తులు పిటిషన్లు వేశారు అయితే, ఈ కేసులో మోర్ల శ్రీనివాసరావు, యంపరాల జగదీష్ అప్పీళ్లను హైకోర్టు.కొట్టివేసింది నిందితులకి జీవిత ఖైదు విధింపును హైకోర్టు సమర్ధించింది. మరో నిందితుడు పంది వెంకట్రావును నిర్దోషిగా ధర్మాసనం ప్రకటించింది ట్రైల్ కోర్టు వెంకట్రావుకు విధించిన జీవితఖైదును హైకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు ఇవాళ (సోమవారం) జస్టిస్ కె సురేష్ రెడ్డి, జస్టిస్ సత్తి సుబ్బారెడ్డిలతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. 2010 జనవరి 30వ తేదీన వ్యాపారవేత్త పలగాని ప్రభాకర్ రావు కుమార్తె వైష్ణవిని ఆయన పెద భార్య ప్రోత్సాహంతో విజయవాడలో నిందితులు. కిడ్నాప్ చేసి హత్య చేశారు గుంటూరు ఆటోనగర్‌లో శారద ఇండ్రస్ట్రీలో విద్యుత్ కొలిమిలో మృతదేహాన్ని వేసి బూడిద చేశారు నిందితులు. కుమార్తె హత్య గురించి తెలిసి గుండెపోటుతో మరణించారు పలగాని ప్రభాకర్. విచారణ అనంతరం 2018 జూన్ 14వ తేదీన ఈ కేసులో ముగ్గురికి జీవిత ఖైదు విధించింది విజయవాడ సెషన్స్ కోర్టు. ఈ తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో నిందితులు వేర్వురుగా అప్పీళ్లు వేశారు,

## విశాఖ సమ్మిట్‌లో 'టెక్స్‌టైల్స్'ఎంఒయులు:మంత్రి సవిత



సచివాలయంలో ఉన్నతాధికారులతో చర్చిస్తున్న జౌళి బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

**సచివాలయం,నవంబరు 3,ప్రభాతవార్త :** ఈనెల 14,15తేదీల్లో విశాఖలో జరగనున్న పార్టనర్ షిప్ సమ్మిట్‌లో టెక్స్‌టైల్స్ రంగంలో ఎంఒయులు చేసుకోబోతున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.విశాఖ సమ్మిట్‌లో రెండుస్టాళ్ళు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో రాష్ట్ర చేనేత,జౌళి శాఖ ముఖ్యకార్యదర్శి ఆర్పీ సిసోడియా,కమీషనర్ రేఖారాణి,ఇండస్ట్రీస్ కార్యదర్శి యువరాజ్‌తో మంత్రి సవిత సోమవారం సమావేశమయ్యారు.పార్టనర్ షిప్ సమ్మిట్‌లో భాగంగా టెక్స్‌టైల్స్ రంగంలో ఎంఒయులకు ప్రత్యేక సమయం కేటాయిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.ఇప్పటికే ఏపిలో టెక్స్‌టైల్స్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన పెట్టుబడి దారులను విశాఖ సమ్మిట్‌కు తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్రంలో ఏయే ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు. ఎంతమేర పెట్టుబడులు పెడుతున్నారో? మంత్రి అడిగి తెలుసుకున్నారు.

**విశాఖ సమ్మిట్‌లో 2స్టాళ్ళు ఏర్పాటు**

విశాఖ సమ్మిట్‌లో భాగంగా ఏపి పెవిలియన్ ఏరా ్పటు చేస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు.ఈ పెవిలియన్ రెండు స్టాళ్ళు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. అందులో ఒక దానిలో ఓడి ఓపి అవార్డులు పొందిన వస్త్రాలను,కళా రూపాలను ఏర్పాటు చేయనున్నామన్నారు.మరో దాంట్లో అన్ని రకాల చేనేతదుస్తులు విక్రయించేలా నిర్ణయిం చామన్నారు.

కార్యక్రమంలో చేనేత,జౌళి శాఖాధికారులు, తదితరలు పాల్గొన్నారు.

## సీడ్ యాక్సెస్ రహదారికి అనుసంధానంగా రూ.70కోట్లతో స్టీల్ రోడ్డు

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతి వెళ్లే సీడ్ యాక్సెస్ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా ఈ -3(ఎలివేటేడ్‌వేమూడవ దశ) రోడ్డును పాత జాతీయ రహదారికి అనుసంధానం చేసేందుకు స్టీల్ వంతెన నిర్మిస్తున్నారు. కేఎల్‌రావు కాలనీ వద్ద కృష్ణా పశ్చిమ డెల్టా ప్రధాన కాలువపై స్టీల్ వంతెన నిర్మించేందుకు అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎల్) రూ.70 కోట్లతో పనులు ప్రారంభించింది. 128 మీటర్ల పొడవున నాలుగు లైన్లుగా డెల్టా కాలువపై నిర్మించే స్టీల్ వంతెన ప్రకాశం బ్యారేజీ నుంచి ఉండవల్లి సెంటర్‌కు వెళ్లే మార్గంలో కేఎల్‌రావు కాలనీ వద్ద రోడ్డుకు అనుసంధానం చేస్తారు. దీని పనులు మూడు నెలల్లో పూర్తి చేయాలని సంకల్పించినట్లు ఏడీసీఎల్ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. రాజధాని అమరావతికి వెళ్లే వాహనాలు కృష్ణా కరకట్ట మీద కాకుండా నేరుగా స్టీల్ వంతెన మీదుగా సీడ్ యాక్సెస్ రోడ్డు నుంచి వెళ్లిపోయే విధంగా వంతెన నిర్మాణం ప్రారంభించారు. ఇందుకు గాను పీడబ్ల్యూడీ వర్క్‌షాప్ వద్ద వంతెనకు సంబంధించి పిల్లర్ నిర్మాణ పనులు చేపట్టారు. పెనుమాక, ఉండవల్లి రైతులు రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూములు ఇవ్వడంతో పనుల్లో వేగం పుంజుకున్నాయి. ఉండవల్లిలో ఇటీవల 12.40 ఎకరాలు రోడ్డు నిర్మాణానికి రైతులు తమ భూములు ఇచ్చేందుకు అంగీకార పత్రాలను అందజేశారు. మరో 5.6 ఎకరాలు రైతులనుంచి భూ సమీకరణ కింద తీసుకోవాల్సి ఉంది. వారితో కూడా అధికారులు చర్చిస్తున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రకాశం బ్యారేజీ వద్ద నుంచి అమరావతి రాజధానికి వెళ్లేవారు డెల్టా కాలువపై నిర్మించే స్టీల్ వంతెన మీదుగా నేరుగా చేరుకునే వెసు లుబాటు కలుగుతుంది.ఉండవల్లి సెంటర్‌లోని కేఎల్‌రావు కాలనీ వద్ద నుంచి 16వ నంబర్ జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ మరో పైవంతెన నిర్మించేందుకు సంకల్పించారు. కేఎల్ రావు కాలనీనుంచి జాతీయ రహదారిని కలవాలంటే రోడ్డు మార్గంలో చెన్నై కలకత్తా రైలు మార్గంతోపాటు డెల్టా కాలువ ఉంది. వీటిపై నుంచి మరోవంతెన నిర్మాణానికి ప్రతిపా దించారు. త్వరలోనే దీని నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించనున్నట్లు అధికారులు తెలిపారు.

## డ్రోన్ సర్వేకు శ్రీకారం చుట్టిన సర్వే బృందం

**డి.హిరెహాళ్ నవంబరు 3 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా డి.హిరెహాళ్ మండలం మలపనగుడి సర్వే నంబర్ వన్ ఓఎంసీ గాలి జనార్దన్ రెడ్డి కి చెందిన అంతరగంగమ్మ లీజు 68.5 హెక్టార్లలోని మైనింగ్ లీజులో సర్వే బృందం సభ్యులు సోమవారం డ్రోన్ సర్వేకు శ్రీకారం చుట్టారు. సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్ శాఖ, గనులు భూగర్భశాఖ, అటవీశాఖ ల సర్వే బృందం సంయుక్తంగా చేపట్టిన డ్రోన్ సర్వే ను ఏజీకే మైనింగ్ లీజు లో విజయవంతంగా పూర్తి చేసినట్లు స్థానిక మండల సర్వేయర్ రవితేజ తెలిపారు. ఏజీకే మైనింగ్ లో మంగళవారం ఈ సర్వే నిర్వహణకు సుప్రీంకోర్టు నియమించిన 6 మంది సభ్యుల బృందంతో కూడిన లీడర్ సర్వే చేపట్టడం జరుగుతుందని మండల సర్వేయర్ తెలిపారు. అదే సమయంలో మూడు శాఖలతో కూడిన సర్వే బృందం మరో ఐదు లీజులు ఓబులాపురం సర్వే నంబర్ వన్ లోని గాలి జనార్ధన రెడ్డి కి



చెందిన మైనింగ్ లీజులు ఓఎంసీ1లో 25.98 హెక్టార్లు, ఓఎంసీ 2లో 39.5 హెక్టార్లు, ఏఎంసి లో 6.5 హెక్టార్లు లీజులతోపాటు వైఎం 20.24 హెక్టార్లు, హెచ్.సిద్దాపురం సర్వే నంబర్ వన్ లోని ఎస్.కె. మోడీకి చెందిన బిఐపి లో 27.12 హెక్టార్లు లో డ్రోన్ సర్వే చేపట్టనున్నారు. వివాదాస్పదమైన ఈ ప్రాంతంలోని ఐదు మైనింగ్ లీజుల్లో డ్రోన్ సర్వే పూర్తయిన వెంటనే లీడర్ టీం సభ్యులు పరిశీలించి లీజుల వారీగా వివాదాస్పదమైన సరిహద్దు రాళ్లు నిర్ధారించి ఏర్పాటుచేయనున్నారు. మండల పరిధిలోని ఓబులాపురం, హెచ్.సిద్దాపురం, మల్లపడగుడి గ్రామాల పరిధిలోని ఏజీకే, ఓఎంసీ1, ఓఎంసీ 2, ఏఎంసి, వై ఎం, బి ఐ ఓ పి ఆరు మైనింగ్ లీజుల్లో 187. 84 హెక్టార్లలో వివాదాస్పదమైన మైనింగ్ లీజుల బౌండరీలను డ్రోన్ సహకారంతో సర్వేలు నిర్వహించి సరిహద్దులు సరిదిద్ది వివాదానికి తెరదించనున్నట్లు ఆయా శాఖల అధికారులు చర్చించుకుంటున్నారు. డ్రోన్ సర్వే, లీడర్ సర్వేల అనంతరం సర్వే నిర్వహణకు సుప్రీంకోర్టు నియమించిన ఆరు మంది సభ్యుల కమిటీ చైర్మన్ రిటైర్డ్ జడ్జ్ సుధాంసుదులియ వివాదాస్పద 6 మైనింగ్ లీజులను సందర్శించి సరిహద్దులను పరిశీలించి టీమ్ సభ్యుల తో చర్చించి నివేదికలు తయారుచేసి సుప్రీంకోర్టుకు నివేదించనున్నట్లు అధికారులద్వారా తెలిసింది. ఈ కార్యక్రమంలో సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్ డి డి. వై. జయరాజ్, డిప్యూటీ డైరెక్టర్ సూర్యరావు, డ్రోన్ టీమ్ సర్వేయర్లు, గనులుభూగర్భశాఖ, అటవీ శాఖ అధికారులు ఫారెస్ట్ అధికారులు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## సెపక్‌తక్రా రాష్ట్రస్థాయి పోటీల విజేత కృష్ణా జిల్లా

### విన్నర్స్‌గా నిలిచిన అండర్-19 బాల బాలికల జట్లు

### రన్నర్స్‌గా నిలిచిన అనంతపురం జిల్లా బాల బాలికల జట్లు



విన్నర్స్‌గా నిలిచిన కృష్ణా జిల్లా బాలుర జట్టు

**ఉరవకొండ, నవంబర్ 3 ప్రభాతవార్త:** సెపక్‌తక్రా రాష్ట్రస్థాయి పోటీల్లో కృష్ణా జిల్లా బాల బాలికల జట్లు అండర్-19 విభాగంలో విజేతలుగా నిలిచి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించాయి. అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ 69వ సెపక్ తక్రా రాష్ట్రస్థాయి పోటీలు అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆది, సోమ వారాల్లో రెండు రోజులపాటు కొనసాగాయి. చివరి రోజు పోటీలు రసవత్తరంగా ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. అండర్-19 బాల బాలికల విభాగాల్లో కృష్ణా, అనంతపురం జిల్లా జట్లు ఫైనల్ మ్యాచ్‌ల్లో తలబడగా కృష్ణా జిల్లా జట్లు విన్నర్స్‌గా నిలువగా అనంతపురం జిల్లా జట్లు రన్నర్స్‌గా నిలిచాయి. అండర్-14 బాలుర విభాగం ఫైనల్స్‌లో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లా జట్లు పోటీ పడగా తూర్పు గోదావరి జిల్లా జట్లు విన్నర్స్‌గా నిలిచింది. బాలికల విభాగంలో నెల్లూరు, పశ్చిమ గోదావరి జిల్లా జట్లు పోటీపడగా నెల్లూరు జిల్లా జట్టు విన్నర్స్‌గా నిలిచింది. పోటీల అనంతరం బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.రాజేశ్వరి అధ్యక్షతన అట్టహాసంగా జరుగగా ఎంఈవోలు హెచ్.ఈశ్వరప్ప, పి.రమాదేవి, ఎస్.కె.ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ సెపక్ తక్రా ఫెడరేషన్ కార్యదర్శి శ్రీనివాసులు, పరిశీలకులు రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై రన్నర్స్, విన్నర్స్ జట్లకు ట్రోఫీలు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పోటీల కార్యనిర్వాహక కార్యదరి ్శ చందా మారుతీప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు పుల్లా రాఘవేంద్ర, కె.నాగరాజు, టి.ప్రభాకర్, బి.సంజీవకుమార్, నాగేంద్ర, కృష్ణ, జనార్ధననాయుడు, హలీమా, ఇస్మాయిల్, సురేష్, ఓబులేసు, మౌనిక, సునీల్, బండారు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సేవ చేయడమే మా లక్ష్యం

### ఉదయగిరి అభివృద్ధికి కృషి చేస్తాం

### ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

### వీపీఆర్ నేత్ర వైద్య శిబిరం ప్రారంభం





**వరికుంటపాడు (నెల్లూరు), నవంబర్ 3, ప్రభాతవార్త :** తాము పెత్తనం చేయడానికి రాజకీయాల్లోకి రాలేదని సేవ చేయడమే తమ లక్ష్యం అని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలోని రామాపురం గ్రామంలో వీపీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో వీపీఆర్ నేత్ర వైద్య శిబిరం వాహనాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి అట్టహాసంగా ప్రారంభించారు. అత్యంత ఆధునిక పరికరాలతో అనుభవజ్ఞులైన డాక్టర్లతో ఉచితంగా కంటి పరీక్షలు చేసి, విలువైనకంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రకటించారు. అనంతరం టీడీపీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు అధ్యక్షతన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీపీఆర్ ఫౌండేషన్ అధినేత నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఏ కార్యక్రమం మొదలు పెట్టిన ఉదయగిరి నుండే ప్రారంభిస్తానని అందులో భాగంగానే వీపీఆర్ నేత్ర మొబైల్ వాహనాన్ని రామాపురంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడంలో ముఖ్య పాత్ర పోషించిన టీడీపీ మండల చంద్ర మధుసూదన్‌రావు, జడ్పీటీసీ సభ్యులు రావెళ్ల నాగేంద్రలను ఆయన అభినందించారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్, నాయకులు మన్నేటి వెంకటరెడ్డి, వరికుంటపాడు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు ముజ్జే లక్ష్మీ నారాయణ, రామాపురం సర్పంచ్ ఆరికొండ పెంచలమ్మ, సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి, నాయకులు పోకా మహేష్, నాదెండ్ల రాజేంద్ర, పొద మాధవ్, అంద్ర గురువారెడ్డి, తెల్లగొర్ల వెంకటయ్య, వేమూరి మధు, సందిరెడ్డి నాగేశ్వరరావు, గొడుగులూరు మాలకొండరా యుడు, కాకొల్లు వెంకటరత్నం, వడ్లమూడి నాగేంద్ర, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కొట్టే వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ రసూల్, పఠాన్, సొసైటీ డైరక్టర్లు మానం కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఇ పార్కుల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**సచివాలయం,నవంబరు 3,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 175నియోజకవర్గాల్లో అభివృద్ధి చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కుల్లో మౌలిక వసతుల కల్పన త్వరితగతిన చేపట్టాలని,వీలైనంత త్వరగా నీరు,రోడ్డు,విద్యుత్ తదితర మౌలికవసతుల కల ్పనపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని,రాష్ట్ర సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలు,గ్రామీణ పేదరిక నిర్మూలన,ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని 5వ బ్లాక్‌లో ఉన్న సమావేశ మందిరంలో ఎంఎస్ఎంఈ, ఏపిఐఐసి అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష ్ట్రంలో అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా ఎంఎస్ఎం ఈల అభివృద్ధిని వేగవంతం చేయాలని,ఇందుకు తగిన కార్యాచరణ,స్పష్టమైన భవిష్యత్తు ప్రణాళికలతో ముందుకు వెళ్ళాలని సూచించారు.నూతన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే విధంగా అధికారులు పనితీరు ఉండాలని,ప్రభుత్వం అందిస్తున్న పారిశ్రామిక ప్రోత్సాహకాలను సమర్థవంతంగా నూతన పారిశ్రామిక వేత ్తలు వినియోగించుకునే విధంగా ఎప్పటికప్పుడు పనిచేయాలని,వారికి అవసరమైన చట్టపరమైనర అనుమతులను జారీ చేసే విషయంలో జాప్యం చేయరాదని మంత్రి సూచించారు.నూతన పారిశ్రామిక వాడల్లో నిర్మించ తలపెట్టిన భవనాలు,ఇతర మౌలిక వసతులపై ఈ సమీక్షా సమావేశంలో మంత్రి దిశా నిర్దేశం చేశారు.ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు,దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు అందిస్తున్న ప్రోత్సాహకాలకు అనుగుణంగా మన పారిశ్రామిక విదానం ఉండాలని,ఇందుకోసం అవసరమై మార్పులు చేర్పులతో వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టి ంచాలని మంత్రి కొండపల్లి అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్,ఎంఎస్ఎంఈ అభివృద్ధి సంస్థ సీఈఓ విశ్వమనోహర్,ఏపిఐఐసి అధికారులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి శ్యామల విచారణ 65 ప్రశ్నలు సంధించిన పోలీసు అధికారులు

### కేసులకు భయపడం ప్రజా తరపున పోరాడుతాం: శ్యామల

**కర్నూలు, నవంబర్ 3, ప్రభాతవార్త :** వైయస్సార్సీపి అధికార ప్రతినిధి యాంకర్ శ్యామలను కర్నూలు పోలీసులు విచారించారు బస్సు దగ్ధం సంఘటనపై సోషల్ మీడియాలో ఆమె పెట్టిన పోస్ట్ లపై కర్నూలు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు ఆ మేరకు ఆమెకు నోటీసులు అందించారు నోటీసులు తీసుకున్న ఆమె సోమవారం మధ్యాహ్నం కర్నూల్ డిఎస్పి కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. కర్నూలు డీఎస్పీ ఆఫీసులో రెండు గంటల పాటు శ్యామలను డీఎస్పీ బాబు ప్రసాద్ విచారించారు. దాదాపు 65 ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. బస్సు ప్రమాదం ఘటనకు సంబంధించి చేసిన వ్యాఖ్యలపై ఆధారాలు చూపాలని డీఎస్పీ కోరినట్లు సమాచారం. విచారణ అనంతరం శ్యామల మీడియాతో మాట్లాడుతూ విచారణలో పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని అన్నారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపలేదా?.. బైకర్ మద్యం తాగలేదా ? అంటూ ఆమె మీడియా ముందు ప్రశ్నించారు ఇలాంటి కేసులకు తమ పార్టీ భయపడదని తమ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాడుతామని ఆమె అన్నారు.

## టీడీపీక్రమశిక్షణ కమిటీ ముందుకు తిరువూరు ఎంఎల్ఏ, విజయవాడ ఎంపీల పంచాయతీ..

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావుల నడుమ నెలకొన్న వివాదం పరిష్కారం దిశలో టీడీపీ అధిష్టానం చర్యలు చేపట్టింది.ఈ అంశంలో ఉభయులకు పార్టీ నేరుగా ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది.స్వయంగా ఈ వ్యహరంపై తీవ్ర అసహనం ప్రకటించారు.పద్దతులు మార్చుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తెల్చిచెప్పారు.విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో తిరువూరు పంచాయతీ మంగళవారం క్రమ శిక్షణ ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఏమి జరుగుతుందోనని సర్వత్ర ఆసక్తి నెలకొంది. మంగళవారం ఉదయం 11.00 గంటలకు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు.. సాయంత్రం 4.00 గంటలకు విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని క్రమశిక్షణ కమిటి ముందు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య చోటు చేసుకున్న పరిణామాలకు సంబంధించిన వివరాలను వేర్వేరుగా క్రమశిక్షణ కమిటీ అడిగి తెలుసుకోనుంది.

## కోల్డ్‌స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధిత రైతులకు రూ.10.5 కోట్ల పరిహారం అందజేత

**జగ్గయ్యపేట, నవంబర్ 3, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ ్యపేట పట్టణ శివారులోని సాయి తిరుమల కోల్డ్‌స్టోరేజ్‌లో ఈ సంవత్సరం మార్చి 24వ తేదీన జరిగిన అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన మిర్చి రైతులకు ఎట్టకేలకు సోమవారం స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ చేతుల మీదుగా పరిహారం అందజేశారు. విద్యుత్ ఘాతం కారణంగా ఏడు నెలల క్రితం జరిగిన ఈప్రమాదంలో నిల్వచేసివున్న మిరప, అపరాలు పూర్తిస్థాయిలో కాలిపోయాయి. ఈప్రమాదం వలన మొత్తం 207 మంది రైతులు భారీ నష్టాన్ని చవిచూశారు. కోల్డ్‌స్టోరేజ్ భవనం కూడా పూర్తిగా కాలి బూడిదయ్యింది. అయితే కోల్డ్‌స్టోరేజ్ యాజమాన్యం బీమా క్రమబద్ధీకరణ చేయకపోవటంతో రైతుల నష్టపోవటం, తీవ్ర ఆందోళనకు గురికావటం జరిగింది. ఎంఎల్ఏ రాజగోపాల్ కృషిచేసి ఎంతోకొంత నష్టపరిహారం చెల్లింపజేసినట్లు బాధిత రైతులు కృతజ్ఞతలు తెలిపారు. 207 మంది రైతులకు దాదాపు 75 శాతం పరిహారం చెల్లించినట్లు, కొందరికి నగదుగా, మరి కొందరికి చెక్కులుగా అందజేసినట్లు మీడియాకు విడుదలచేసిన ప్రకటనలో తెలిపారు. కాగా కోల్డ్‌స్టోరేజ్ అగ్నిప్రమాదాల్లో పంట నష్టపోయిన రైతులకు ఇదే పరిహారం అందించిన తొలి ఘటనగా పేర్కొంటున్నప్పటికీ ఈప్రమాదానికి సంబంధించి ఇంకా వెలుగులోకి రాని పలు అంశాల గురించి సందేహాలు వ్యక్తమవుతుండటం గమనార్హం.

## జల రవాణా కోసం పుష్కలంగా వనరులు

### లండన్‌లో పారిశ్రామిక వేత్తల రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం చంద్రబాబు

**అమరావతి, నవంబరు 3 ప్రభాతవార్త:** అంతర్గత జలరవాణా మార్గాల ద్వారా అతి తక్కువ వ్యయంతో సరుకు రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని ఏపీలో ఈ జల రవాణాకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. లాజిస్టిక్ కారిడార్ ద్వారా ఏపీని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నట్టు సీఎం లండన్‌లోని పారిశ్రామిక వేత్తలకు వివరించారు. లండన్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు సోమవారం వివిధ పారిశ్రామిక వేత్తలతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని అలాగే ఈ నెల జరగనున్న భాగస్వామ్య సదస్సుకు హజరు కావాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయా సంస్థలతో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్రంలో రోడ్డు, రైలు, వాయు మార్గాలతో పాటు అంతర్గతంగా ఉన్న జలవనరుల్లో జల రవాణా ద్వారా సరకు రవాణాపై పని చేసేందుకు ముందుకు రావాలని లండన్ లోని అరుప్ సంస్థను సీఎం కోరారు. లండన్ లోని ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ ఆరుప్ గ్లోబల్ అఫైర్స్ డైరెక్టర్ జేమ్స్ కెన్నీ, డిజిటల్ రిస్క్ మేనేజ్మెంట్ కంపెనీ అల్తెరిన్ టెక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫ్రెడీ వూలాండ్, పీజీ పేపర్ కంపెనీ సీఈఓ పూనమ్ గుప్తా, జూలీబి యూనివర్సిటీ నుంచి గౌరవ్ మార్వాహా, మాంఛెస్టర్ యూనివర్సిటీ నుంచి నానోసైన్స్ ప్రొఫెసర్ రాధాబోయా, ఏఐ పాలసీ ల్యాబ్స్ ఫౌండర్ డైరెక్టర్ ఉదయ్ నాగరాజు, ఫ్లుయెంట్ గ్రిడ్ ప్రెసిడెంట్ రత్న గారపాటి, బ్రిటిష్ హెల్త్ ఇండస్ట్రీ అసోసియేషన్ ప్రతినిధి పాల్ బెంటన్ తదితరులు హాజరయ్యారు.ఏపీలోని టెక్నాలజీ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోందని సీఎం వివరించారు. అమరావతిలోనూ వచ్చే జనవరి నాటికి ఏఐ క్యాంటం కంప్యూటింగ్ సెంటర్ ప్రారంభం కానుందని తెలిపారు.

04-11pg10 12 ONG_04-11pg10.qxd 03/Nov/25 10:30 PM Page 1






## మహిళల వరల్డ్ కప్‌లో..
# రన్నింగ్ హీరోయిన్స్
### అగ్రస్థానంలో న్యూజిలాండ్ హాక్లీ
### రెండో ప్లేస్‌లో భారత్ మిథాని

**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల ప్రపంచ కప్ అంటేనే అద్యాంతరం ఉత్కంఠ. పరుగులు, ఫోర్లు, సిక్స్‌లు. ఈ వరల్డ్ కప్ టోర్నీలో అద్భుతమైన బ్యాటింగ్, బౌలింగ్ ప్రదర్శనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మహిళల వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన టాప్ 10లో భారత్ నుండి ఇద్దరికే అవకాశం లభించింది. వీరిలో మిథాలీ రాజ్ రెండో ప్లేస్‌లో ఉండగా, హర్మన్ ప్రీత్ కౌర్ 9వ స్థానంలో ఉంది. ప్రపంచ కప్ చరిత్రలో న్యూజిలాండ్‌కు చెందిన డిఎ హాక్లీ అత్యధిక పరుగులు సాధించి అగ్రస్థానంలో ఉంది. మహిళల క్రికెట్ చరిత్రలో అత్యంత గౌరవనీయమైన పేర్లలో డెబ్బీ హాక్లీ ఒకరు. హాక్లీ 45 ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో పాల్గొని, 42.88 సగటు మరియు 57.16 స్ట్రైక్ రేట్‌తో 1501 పరుగులు చేసింది. ఆమె రెండు సెంచరీలు చేయగా, అత్యధిక స్కోరు అజేయంగా 100. ఆమె 1500 కంటే ఎక్కువ పరుగులు చేసిన మరియు 40 కంటే ఎక్కువ ప్రపంచ కప్ మ్యాచ్‌లలో కనిపించిన మొదటి మహిళగా నిలిచింది. రెండో స్థానంలో ఉన్న మిథాలీ రాజ్ వన్డే ప్రపంచ కప్‌లలో 38 మ్యాచ్‌ల్లో 47.17 సగటుతో 1321 పరుగులు చేసి, 67.67 స్ట్రైక్ రేట్ కలిగి ఉంది. 109 పరుగుల అత్యధిక స్కోరు మరియు బహుళ మ్యాచ్ విన్నింగ్ హాఫ్ సెంచరీలతో సహా రెండు సెంచరీలతో, ఆమె కీలక టోర్నమెంట్లలో భారత బ్యాటింగ్‌కు గుండెకాయగా నిలిచింది.

ముఖ్యంగా, 2005, 2017 లో భారతదేశాన్ని రెండు ఒఐడి ప్రపంచ కప్ ఫైనల్స్‌కు నడిపించిన ఏకైక భారత కెప్టెన్ (పురుష లేదా మహిళా) మిథాలీ. 2017 ప్రపంచ కప్‌లో, ఆమె 409 పరుగులు చేసి, భారతదేశపు టాప్ స్కోరర్‌గా, టోర్నమెంట్‌లో మొత్తం మీద రెండవ అత్యధిక పరుగులు సాధించిన క్రీడాకారిణిగా నిలిచింది. ఇక 9వ స్థానంలో ఉన్న హర్మన్‌ప్రీత్ కౌర్ వన్డే ప్రపంచ కప్‌లలో భారత్ తరపున అతిపెద్ద మ్యాచ్ విన్నర్లలో ఒకరు. ఆమె 26 మ్యాచ్‌లు ఆడి 22 ఇన్నింగ్స్‌లలో 51.52 సగటుతో 876 పరుగులు చేసింది. ఆమె స్ట్రైక్ రేట్ 94.39 ఆమె ఎంత త్వరగా స్కోర్ చేస్తుందో చూపిస్తుంది. ఆమె మూడు సెంచరీలు మహిళల క్రికెట్‌లో అత్యంత ప్రసిద్ధ నాక్‌లలో ఒకటి.

## ఫుట్‌బాల్ పిఎల్..
## మాంచెస్టర్ సిటీపై
# హాలండ్ డబుల్ పవర్



**న్యూఢిల్లీ:** ప్రీమియర్ లీగ్ 2025-26లో బోర్న్‌మోత్‌ను ఓడించి మాంచెస్టర్ సిటీపై హాలండ్ డబుల్ పవర్‌ను సాధించింది. ఈ మ్యాచ్‌లో ఎర్లింగ్ హాలండ్ రెండు గోల్స్‌తో కఠినమైన ముగింపులో మరో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. మాంచెస్టర్ సిటీ 3-1 తేడాతో బోర్న్‌మోత్‌ను ఓడించి ప్రీమియర్ లీగ్‌లో రెండవ స్థానానికి చేరుకుంది. ఎతిహాద్ స్టేడియంలో జరిగిన మొదటి అర్ధభాగంలో విరామ సమయానికి ఈ నార్వేజియన్ రెండుసార్లు గోల్ చేసి, పెప్ గార్డియోలా జట్టుపై 19 పాయింట్లతో ఆధిక్యంలో నిలిచింది. దీంతో ప్రీమియర్ లీగ్ స్కోరింగ్ చార్టులో 10 ఆటల్లో 13 గోల్స్‌తో అగ్రస్థానంలో ఉన్న హాలండ్, 17వ నిమిషంలో ప్రతిష్టంభనను ఛేదించింది. హాఫ్‌వే లైన్ దాటి బంతిని ముందుకు తీసుకెళ్లి, ఆపై గోల్‌పై బారెల్ చేసి జోర్డ్జే పెట్రోవిక్‌ను దాటుకుని గోల్ చేశాడు. 25వ నిమిషంలో బోర్న్‌మోత్ టైలర్ ఆడమ్స్ ద్వారా తిరిగి కొట్టాడు. సిటీ గోల్ కీపర్ జియాన్‌లుయిగి డొన్నరుమ్మ బంతిపై క్లీన్ పంచ్ కొట్టలేకపోవడంతో అది ఆడమ్స్ చేతిలో గోల్‌గా నిలిచింది. ఎనిమిది నిమిషాల తర్వాత హాలండ్ సిటీ గోల్‌తో ఆధిక్యంలోకి వచ్చింది. 60వ నిమిషంలో ఫిల్ ఫోడెన్ ఇచ్చిన పాస్‌ను అందుకున్న నికో ఓఖిరైల్లీ, బాక్స్ లోపలి నుంచి గోల్ కొట్టి సిటీ తరపున మూడో గోల్ చేశాడు.

## ఫిడే ప్రపంచ కప్..
# తొలి రౌండ్‌లో దివ్య ఓటమి



**న్యూఢిల్లీ:** ఫిడే ప్రపంచ కప్ 2025లో భారత్ గ్రాండ్ మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్ మొదటి రౌండ్‌లోనే ఓటమిపాలయింది. వైల్డ్‌కార్డ్ ఎంట్రీ పొందిన దివ్య గోవాలో జరిగిన ప్రపంచ కప్ నుండి మొదటి రౌండ్‌లో వరుసగా రెండో ఓటమితో నిష్క్రమించింది. తొలి గేమ్‌లో తెల్లటి పావులతో ఓడిపోయిన 19 ఏళ్ల దివ్య మహిళల ప్రపంచ కప్ ఛాంపియన్‌కు దాదాపు దూరమైనట్లే. ప్రపంచ కప్ ఛాంపియన్‌లో సజీవంగా ఉండాలంటే గ్రీకు గ్రాండ్ మాస్టర్ స్టామాటిస్ కౌర్కౌలోస్ ఆర్డిటిస్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో విజయం తప్పనిసరి. దేశ్‌ముఖ్ స్టామాటిస్‌ను అధిగమించడానికి తన శాయశక్తులా ప్రయత్నించినా కానీ చివరికి 73మూవ్‌ల మారథాన్ గేమ్‌లో ఓటమిని అంగీకరించాల్సి వచ్చింది, ఎండ్‌గేమ్‌లో ఆమె ప్రత్యర్థి అదనపు బంటు తేడాను తెచ్చిపెట్టింది.

మరోపక్క అనుభవజ్ఞులైన సూర్య శేఖర్ గంగూలీ, గ్రాండ్ మాస్టర్ రౌనక్ సాధ్వానీ, గ్రాండ్ మాస్టర్ కార్తీక్ వెంకట్రామన్ సునాయాస విజయాలు సాధించగా, ఎం ప్రాణేష్ డ్రాగా ఆడి రెండవ రౌండ్‌కు చేరుకున్నాడు. అలాగే ఐఎం అరోన్యక్ ఘోష్ పోలాండ్‌కు చెందిన గ్రాండ్ మాస్టర్ మాటియుజ్ బార్టెల్‌ను ఓడించి మొదటి రౌండ్‌లో టైబ్రేకర్‌ను సాధించాడు. 42 ఏళ్ల గంగూలీ తిరిగి ఆడుతున్నప్పుడు, తొలి ఆటలో ఓడిపోయిన తర్వాత అహ్మద్‌జాదా స్కోరును సమం చేయడానికి రిస్క్‌లు తీసుకోవాల్సి వచ్చింది. కేవలం 28 కదలికల తర్వాత ప్రత్యర్థిని ఓడించి రెండవ రౌండ్‌కు చేరిన మొదటి భారతీయుడు అయ్యాడు.

# చెన్నై ఓపెన్ విజేత జానిస్



**న్యూఢిల్లీ:** చెన్నై ఓపెన్ 2025 విజేతగా జానిస్ ట్జెన్ తొలి డబ్ల్యూటిఎ టైటిల్ గెలుచుకుంది. ఓపెన్ చెన్నైలో జానిస్ తన తొలి డబ్ల్యూటిఎ టూర్ సింగిల్స్ ట్రోఫీతో తన బ్రేక్ అవుట్ సీజన్‌ను ముగించింది. 2002లో పట్టాయా సిటీలో ఏంజెలిక్ విడ్జాజా విజయం తర్వాత ఈ స్థాయిలో మొదటి ఇండోనేషియా ఛాంపియన్‌గా నిలవడం ఇదే మొదటిసారి. సరిగ్గా రెండు గంటల్లో నాల్గవ సీడ్ జెన్ 6-4, 6-3 తేడాతో ఏడో సీడ్ ఆస్ట్రేలియన్ కింబర్లీ బిర్రెల్‌పై గెలిచింది. 3 గంటల 24 నిమిషాల పాటు సెమీఫైనల్‌లో బిర్రెల్ చైనీస్ తైపీకి చెందిన జోవన్నా గార్లాండ్‌ను అధిగమించి, నాలుగు మ్యాచ్ పాయింట్లను కాపాడుకుంది. థాయిలాండ్‌కు చెందిన లాన్లానా తరారుడీని రెండు గంటల 24 నిమిషాల్లో ఓడించిన జెన్, తన డబుల్స్ డ్యూటీని తన స్వదేశానికి చెందిన అల్డిలా సుట్జియాడితో కలిసి తెల్లవారుజామున 1 గంటలకు పూర్తి చేసింది. ఫైనల్ మొదటి సెట్‌లో, బిర్రెల్ యొక్క దారుణమైన బ్రేక్ పాయింట్ మార్పిడి -12 లో 1 మాత్రమే కావడం విశేషం. ఆమె వెంటనే సర్వ్‌ను వదులుకున్నా కానీ ట్జెన్ ప్రారంభ సర్వీస్ గేమ్‌లో ఆమెకు రెండు బ్రేక్ పాయింట్లు ఉండటంతో వెంటనే సమం చేసే అవకాశం లభించింది. అత్యంత కీలకమైన దశలో ఆమె ట్జెన్‌ను 0-40 నుండి 18 నిమిషాల పాటు సాగిన డ్యూస్‌లోకి లాగింది. ట్జెన్ నుండి డ్రాప్ షాట్‌ను బిర్రెల్ ఏకైక బ్రేక్ పాయింట్‌ను గోల్‌గా మార్చి 3-3తో సమం చేసింది. అయితే 65 నిమిషాల తొలి సెట్‌ను ముగించిన తర్వాత, ట్జెన్ రెండవ సెట్‌లో 4-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మ్యాచ్‌లో నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేసిన ట్జెన్ ఎనిమిదో గేమ్‌లో రెండు కీలకమైన మొదటి సర్వ్‌లను కనుగొని బ్రేక్ పాయింట్‌ను కాపాడుకుని 5-3తో విజయం సాధించింది.

# అఫ్ఘానిస్థాన్ విజయం.. జింబాబ్వేపై 3-0తో సిరీస్ కైవసం

**న్యూఢిల్లీ:** ఆఫ్గనిస్తాన్ జట్టు జింబాబ్వేను వారి సొంత గడ్డపై ఊడ్చేసింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0 తేడాతో కైవసం చేసుకుంది. జింబాబ్వేలో జరిగిన నామమాత్రపు మూడో మ్యాచ్‌లో 9 పరుగుల తేడాతో ఆఫ్గన్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 210 పరుగులు చేసింది. ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్ (92), ఇబ్రహీం జద్రాన్ (60) చెలరేగారు. ఆఖర్లో సెదిఖుల్లా అటల్ (35, నాటౌట్) సైతం మ ఎరుపు ఇన్నింగ్స్ ఆడాడు. జింబాబ్వే బౌలర్లలో ఈవాన్స్ 2, నగరవ ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో జింబాబ్వే సైతం అద్భుతంగా పోరాడింది. నిర్ణీత ఓవర్లు బ్యాటింగ్ చేసి 201 పరుగులకు ఆలౌట్ అయింది. సికందర్ రజా (51), బ్రియాన్ బెన్నెట్ (47), ర్యాన్ బర్ల్ (37), ముసేకివా (28) పోరాడారు. ఆఫ్గనిస్తాన్ బలర్లలో అహ్మద్ జాయ్ 3, ఫజల్ హక్ ఫరూఖీ, ఫరీద్ అహ్మద్ మాలిక్ తలో 2 వికెట్లు, ముజీబ్, నబీ చెరో వికెట్ తీశారు. కాగా ఈ సిరీస్‌కు ముందుకు ఇరు జట్లు మధ్య జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో జింబాబ్వే ఇన్నింగ్స్ 73 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.





## తులం బంగారం
# రూ.1.23 లక్షలు!
### అదేదారిలో వెండి ధరలూ తగ్గుముఖం



**ముంబయి, నవంబరు 3:** బంగారం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. డాలర్ విలువ బలపడటం, అంతర్జాతీయంగా భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు తగ్గడం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపుపై సానుకూల సంకేతాలు వంటి అంశాలు పసిడి ధరల పతనానికి కారణమయ్యాయి. తులం (10 గ్రాములు) 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1.25 లక్షలు దాటి రికార్డు సృష్టించగా, ప్రస్తుతం అది రూ.1.23 లక్షల వద్ద స్థిరపడింది. అక్టోబర్ నెలలో ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరిన తర్వాత ఈ తగ్గుదల నమోదైంది.

రష్యాఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గడం, ట్రంప్‌జిన్‌పింగ్ చర్చలు సానుకూలంగా సాగడం, దేశంలో పండుగల సీజన్ ముగియడం వంటి పరిణామాలు స్వల్పకాలంలో బంగారంపై ప్రతికూల ప్రభావం చూపాయని పీఎల్ క్యాపిటల్ డైరెక్టర్ సందీప్ రైచురా విశ్లేషించారు. గ్లోబల్ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర గరిష్ట స్థాయి నుంచి 4,000 డాలర్ల స్థాయికి పడిపోయిందని వెల్త్ ట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ సీఈఓ స్నేహ జైన్ తెలిపారు. డిసెంబర్ నాటికి ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా తగ్గాయి. రెండు వారాల పాటు ఒడిదుడుకులకు లోనైన వెండి, ఇప్పుడు స్థిరత్వం దిశగా పయనిస్తోంది. అక్టోబర్‌లో కేజీ వెండి ధర రూ.2 లక్షలు దాటగా, ప్రస్తుతం రూ. 1.66 లక్షలకు తగ్గింది. ఈ ధర మరింత తగ్గే అవకాశం ఉందని స్నేహ జైన్ అభిప్రాయపడ్డారు. అయితే, భవిష్యత్తులో ధరల తగ్గుదల అనేది స్థూల ఆర్థిక డేటాపై ఆధారపడి ఉంటుందని ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలు లోహాల మార్కెట్‌ను ప్రభావితం చేశాయని వెంచురా కమోడిటీస్ హెడ్ ఎన్ఎస్ రామస్వామి పేర్కొన్నారు. అందువల్ల, పసిడి ధరలలో ఊహించని మార్పులు జరిగే ఆస్కారం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా కీలక నిర్ణయం తీసుకుంది. బంగారం, వెండి బేస్ దిగుమతి ధరలను తగ్గించింది. బంగారం దిగుమతి ధరను 10 గ్రాములకు 42 డాలర్లు, వెండి దిగుమతి ధరను కేజీకి 107 డాలర్ల చొప్పున తగ్గించింది. అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా దేశీయ మార్కెట్లో ధరలను స్థిరంగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ఐటి రిటర్నులు జాప్యం అయితే
# జరిమానాతో ఛాన్స్





**న్యూఢిల్లీ, నవంబరు 3:** ఆదాయపన్ను రిటర్నుల (ఐటీఆర్) దాఖలు గడువు ముగిసింది. సాంకేతిక కారణాల వల్ల ప్రభుత్వం గడువును సెప్టెంబర్ 16 వరకు పొడిగించినప్పటికీ, చాలామంది ఆ సమయానికి రిటర్నులు సమర్పించలేకపోయారు. అయితే, అలాంటి వారికి ఆదాయపన్ను శాఖ మరో అవకాశం కల్పిస్తోంది. జరిమానాతో కూడిన బిలేటెడ్ రిటర్న్ దాఖలు చేయడానికి ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు గడువు ఉంది. ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేసేవారు తప్పనిసరిగా జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 234ఎఫ్ ప్రకారం, పన్ను చెల్లింపుదారుడి వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉంటే రూ.1,000, అంతకు మించితే రూ.5,000 జరిమానా విధిస్తారు. కేవలం జరిమానా మాత్రమే కాకుండా, చెల్లించాల్సిన పన్ను బకాయిలపై సెక్షన్ 234ఏ కింద నెలవారీగా 1 శాతం చొప్పున వడ్డీ కూడా కట్టాల్సి ఉంటుంది. గడువు ముగిసిన నాటి నుంచి రిటర్నులు దాఖలు చేసే తేదీ వరకు ఈ వడ్డీని లెక్కిస్తారని పన్ను నిపుణులు చెబుతున్నారు. జరిమానా, వడ్డీలే కాకుండా ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేయడం వల్ల మరికొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. గడువులోగా ఫైల్ చేస్తే పన్ను చెల్లింపుదారులు తమకు అనుకూలమైన పాత లేదా కొత్త పన్ను విధానాన్ని ఎంచుకోవచ్చు. కానీ గడువు దాటితే తప్పనిసరిగా కొత్త పన్ను విధానంలోనే రిటర్నులు సమర్పించాల్సి ఉంటుంది. వ్యాపార, మూలధన నష్టాలను తర్వాతి ఆర్థిక సంవత్సరాలకు బదిలీ (క్యారీ ఫార్వర్డ్) చేసుకునే అవకాశాన్ని కూడా కోల్పోతారు. ఇప్పటికే రిటర్నులు దాఖలు చేసి, అందులో ఏవైనా తప్పులు దొర్లినా లేదా కొన్ని ఆదాయ వివరాలను పొరపాటున పేర్కొనకపోయినా వాటిని సరిదిద్దుకునేందుకు రివైజ్డ్ రిటర్న్ దాఖలు చేయవచ్చు. వీటికి కూడా డిసెంబర్ 31 వరకే గడువు ఉంది. ఈ సవరణ రిటర్నులను ఎన్నిసార్లయినా దాఖలు చేసుకోవచ్చు మరియు దీనికి ఎలాంటి జరిమానా ఉండదు. ఈఫైలింగ్ పోర్టల్‌లో లాగిన్ అయి ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. ఒకవేళ డిసెంబర్ 31 గడువును కూడా అందుకోలేకపోతే అప్‌డేటెడ్ రిటర్న్ (ఐటీఆర్‌యూ) ఒక్కటే మార్గం. అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన 48 నెలల వరకు దీన్ని దాఖలు చేయవచ్చు. అయితే, దీనికి చెల్లించాల్సిన అదనపు పన్ను, జరిమానాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఏదేమైనా, ఆలస్యమైనప్పటికీ రిటర్నులు దాఖలు చేయడం తప్పనిసరి. ఎందుకంటే రుణాలు, వీసా ప్రాసెసింగ్ వంటి వాటికి ఐటీఆర్ పత్రాలు కీలకమైన రుజువుగా పనిచేస్తాయి. రిటర్నులు దాఖలు చేయని వారికి ఆదాయపన్ను శాఖ నుంచి నోటీసులు వచ్చే అవకాశం కూడా ఉంటుంది.

# మిల్లీనియల్స్‌లో కృత్రిమ మేథ భయాలు!

**న్యూఢిల్లీ, నవంబరు 3:** దేశవ్యాప్తంగా కార్యాలయాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) వాడకం పెరుగుతున్న నేపథ్యంలో, ఉద్యోగుల్లో కొత్త ఆందోళన మొదలైంది. రానున్న మూడు నుంచి ఐదేళ్లలో ఏఐ కారణంగా తమ ఉద్యోగాలు కోల్పోతామని దేశంలోని దాదాపు 50 శాతం మంది మిల్లీనియల్స్ భయపడుతున్నట్లు గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా సోమవారం ఒక నివేదిక విడుదలచేసింది. పని ప్రదేశాల్లో ఏఐ ప్రభావం, దానికి భారత ఉద్యోగులు ఎలా అలవాటు పడుతున్నారనే అంశంపై ఈనివేదిక సమగ్రంగా విశ్లేషించింది. ఆందోళనలు ఉన్నప్పటికీ, ఉత్పాదకతను, ఆవిష్కరణలను పెంచే సాధనంగా ఏఐను ఉపయోగించుకోవడానికి ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారని, వారిలో సానుకూల దృక్పథం పెరుగుతోందని కూడా ఈ నివేదిక పేర్కొంది. ప్రస్తుతం దేశంలోని 54 శాతం ఉద్యోగులు పనిచేస్తున్న సంస్థలు ఏఐను పైలట్ లేదా మధ్యంతర దశలో అమలు చేస్తున్నాయని నివేదిక తెలిపింది. ఇది సాంకేతికత ఆధారిత సమర్థవంతమైన పని వాతావరణం వైపు సాగుతున్న ప్రగతిని సూచిస్తోంది. అయితే, ప్రతి పది మంది ఉద్యోగులలో నలుగురు (40శాతం) తమ ఉద్యోగాలను ఏఐ భర్తీ చేయగలదని భావిస్తున్నారు. ఈ భయం కేవలం యువతకే పరిమితం కాలేదని, అనుభవంతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ఉద్యోగులలోనూ కనిపిస్తోందని నివేదిక స్పష్టం చేసింది. మరో ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఏఐ వల్ల ఉద్యోగం పోతుందని భయపడుతున్న వారిలో 40 శాతం మంది తమ ప్రస్తుత కంపెనీని విడిచి వెళ్లాలని ఆలోచిస్తున్నట్లు తేలింది. ఇది హెచ్‌ఆర్ విభాగాలకు, కంపెనీల ఉన్నత యాజమాన్యాలకు ఒక తీవ్రమైన సమస్యగా మారుతోంది. ఈ నివేదికపై గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా సీఈఓ బల్బీర్ సింగ్ మాట్లాడుతూ, "సంస్థలు ఏఐ అములులో ముందుకు సాగుతున్నప్పుడు, మానవ సామర్థ్యాలను దెబ్బతీయకుండా, వాటిని మరింత మెరుగుపరిచే వ్యూహాలను నాయకులు రచించాలి. సంస్థాగత ప్రతిఘటన,ఉద్యోగుల సంసిద్ధత ప్రస్తుతం ఎదురవుతున్న ప్రధాన అడ్డంకులని వివరించారు.



ఆసక్తికరంగా ఏఐను ఇంకా ఏమాత్రం అవలంబించని కంపెనీలలో పనిచేస్తున్న 57 శాతం మంది ఉద్యోగులు అభద్రతాభావంతో ఉన్నట్లు నివేదిక గుర్తించింది. అదే సమయంలో ఏఐ వినియోగంలో ఆధునిక దశలో ఉన్న కంపెనీలలో కేవలం 8 శాతం మంది మాత్రమే అభద్రతతో ఉన్నట్లు తేలింది. "సంస్థలు తమ కార్యకలాపాల్లో ఏఐ కోసం వాస్తవ వినియోగాలను గుర్తించి, ఆ కార్యక్రమాలలో ఉద్యోగులను భాగస్వాములను చేయాలి. వారి నైపుణ్యాలను పెంచే కార్యక్రమాలపై పెట్టుబడి పెట్టాలి. అప్పుడే ఈ మార్పును తట్టుకుని నిలబడగలరుని బల్బీర్ సింగ్ సూచించారు.



## టాటాట్రస్ట్ సభ్యునిగా మెహ్లీమిస్త్రీకి ఉద్వాసన
### న్యాయపోరాటానికి దిగిన మిస్త్రీ

**ముంబయి, నవంబరు 3:** టాటా గ్రూప్ దాతృత్వ సంస్థ టాటా ట్రస్ట్స్‌లో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. దివంగత పారిశ్రామిక వేత్త రతన్ టాటా అత్యంత సన్నిహితుల్లో ఒకరైన మెహ్లీ మిస్త్రీకి టాటా ట్రస్ట్స్ నుంచి తొలగించిన విషయం తెలిసిందే. టాటా గ్రూప్‌నకు చెందిన మూడు కీలక దాతృత్వ ట్రస్ట్‌లకు జీవితకాల ట్రస్టీగా మెహ్లీ మిస్త్రీని పునర్నియమించేందుకు చేసిన ప్రతిపాదనకు ఆమోదం లభించలేదు. టాటా ట్రస్ట్స్ చైర్మన్ నియోల్ టాటా, మరో ఇద్దరు ట్రస్టీలు మిస్త్రీ పునర్నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో మిస్త్రీ న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు. ముంబై ఛారిటీ కమిషనర్ వద్ద కేవియట్ దాఖలు చేసినట్లు తెలిసింది. రతన్ టాటా అత్యంత సన్నిహితుల్లో ఒకరైన మెహ్లీ మిస్త్రీ 2022లో టాటా ట్రస్ట్స్‌కు ట్రస్టీగా నియమితులయ్యారు. అయితే, ఆయన మూడేండ్ల పదవీకాలం గతనెల 28తో ముగిసింది. దీంతో ట్రస్టీగా మెహ్లీ మిస్త్రీ మూడేండ్ల పదవీకాలం ముగుస్తుండటంతో ఆయన పునర్నియామకం చేపట్టారు. ఇందుకోసం అనుమతిని కోరుతూ ఇతర ట్రస్టీలకు టాటా ట్రస్ట్స్ సీఈఓ ఇటీవలే ఒక సర్క్యులర్ పంపారు. అయితే, ఈ ప్రతిపాదనను ట్రస్టీలు నోయల్ టాటా, టీవీఎస్ మోటర్ కంపెనీ చైర్మన్ ఎమిరేట్స్ వేణు శ్రీనివాసన్, రక్షణ శాఖ మాజీ కార్యదర్శి విజయ్ సింగ్‌లు వ్యతిరేకించారు.ఇదేసమయంలో సిటిబ్యాంక్ ఇండియా మాజీ సీఈవో ప్రమిత్‌ఝవేరి,ముంబైకి చెందిన న్యాయవాది డారియస్ ఖంబాట, పుణెకు చెందిన ఫిలంత్రోఫిస్ట్ జహంగీర్ హెచ్‌సీ జహంగీర్‌లు మిస్త్రీకి మద్దతు పలికారు.అయినప్పటికీ మిస్త్రీపునర్నియామకానికి ఆమోదం లభించలేదు.

# వరుస నష్టాలకు బ్రేక్
### బ్యాంకులు, రియాల్టీల మద్దతుతో సెన్సెక్స్, నిఫ్టీ ర్యాలీ

**ముంబయి, నవంబరు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు రెండ్రోజుల వరుస నష్టాలకు సోమవారం బ్రేకులు వేశాయి. తీవ్ర ఒడుదొడుకుల మధ్య సాగిన ట్రేడింగ్‌లో చివరికి స్వల్ప లాభాలతో గట్టెక్కాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు, రియాల్టీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో నష్టాలనుంచి సూచీలు కోలుకున్నాయి. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈసెన్సెక్స్ 39.78 పాయింట్లు లాభపడి 83,978.49 వద్ద స్థిరపడింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 41.25 పాయింట్ల లాభంతో 25,763.35 వద్ద ముగిసింది. ట్రేడింగ్ ప్రారంభంలో నష్టాల్లోకి జారుకున్న సెన్సెక్స్, ఆ తర్వాత కోలుకుని ఒక దశలో 84,127 గరిష్ఠ స్థాయిని కూడా తాకింది. నిఫ్టీ రోజంతా 25,700 నుంచి 25,800 పాయింట్ల శ్రేణిలో కదలాడింది. 25,66025,700 స్థాయి వద్ద బలమైన మద్దతు లభించడంతో నష్టాల నుంచి బయటపడింది. కీలక అంతర్జాతీయ గణాంకాలు వెలువడనున్న నేపథ్యంలో మార్కెట్ సానుకూలంగానే ఉందని వారు విశ్లేషించారు. సెన్సెక్స్ స్టాక్స్‌లో మారుతీ సుజుకీ 3 శాతానికి పైగా నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. టైటాన్ కంపెనీ, బీఈఎల్, టీసీఎస్, ఐటీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా స్టీల్ వంటి షేర్లు కూడా నష్టపోయాయి. మరోవైపు, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టాటా మోటార్స్, హెచ్‌సీఎల్ టెక్ ప్రధాన లాభాల్లో కొనసాగాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.77 %, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.72 చొప్పున లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 1.92 % పెరిగి ర్యాలీకి నాయకత్వం వహించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా 5 % మేర లాభపడగా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా లాభాల్లో ముగిశాయి. మెటల్, రియాల్టీ సూచీలు కూడా 2% వరకు పెరిగాయి. దేశీయంగా కొత్త సానుకూల అంశాలు ఏవీ లేకపోవడంతో అధిక స్థాయిల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారని, అయినప్పటికీ కొన్ని రంగాలలో కొనుగోళ్ల మద్దతుతో మార్కెట్లు గ్రీన్‌లో ముగిశాయని నిపుణులు అభిప్రాయపడ్డారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps